అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

శుక్రవారం 10-01-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 11 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50


## యూజీసీ ముసాయిదా నిబంధనలు ఉపసంహరించాలి

### సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్




న్యూఢిల్లీ : ఇటీవల విడుదల చేసిసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2025 ముసాయిదాను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యంగా వైస్ ఛాన్సలర్ల నియామకం కోసం సవవరించిన నిబంధన రాష్ట్రాల ...7లో



# 7 గంటలు..50 ప్రశ్నలు

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ విచారణ

### తిరిగి పిలుస్తామన్న ఏసీబీ అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ప్రధాన నిందితుడైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు గురువారం సుదీర్ఘంగా విచారించారు. దాదాపు ఏడు గంటల పాటు సాగిన విచారణలో పలు ప్రశ్నలను ఏసీబీ దర్యాప్తు బృందం కేటీఆర్‌పై సంధించింది. ఏసీబీ ఇచ్చిన నోటీసు మేరకు ఉదయం పది గంటల తర్వాత కేటీఆర్ విచారణ కోసం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. తన వెంట కోర్టు ఇచ్చిన అనుమతి మేరకు న్యాయవాదిని కూడా తీసుకొచ్చారు. కాగా, ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఒక గదిలో, ఆయన తరపు న్యాయవాదిని పక్క గదిలో ఉంచి విచారణ సాగించారు. ఆ గది నుంచి న్యాయవాదికి కేటీఆర్ కనిపించేలా ఏర్పాట్లు చేశారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ విషయంలో విదేశీ కంపెనీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకున్నారు? అందుకు అనుసరించి న విధానాలు ఏమిటి? ఇందుకోసం రూ.55 కోట్లు సదరు కంపెనీకి బదిలీ చేయటానికి హెచ్ఎండీఏ మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారా? ఆదేశాలు మౌఖికమా లేక లిఖితపూర్వకమా? తదితర ప్రశ్నలతో కేటీఆర్ విచారణను ఏసీబీ అధికారులు ప్రారంభించినట్టు సమాచారం. విచారణ బృందానికి ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి నాయకత్వం వహించగా.. విచారణాధికారి డీఎస్పీ మాజిద్ ఖాన్‌తో పాటు మరో ఐదుగురు అధికారులు కేటీఆర్‌ను ...7లో

### రేవంత్ రాసిచ్చిన ప్రశ్నల్నే అడిగారు

రాజకీయ లబ్ధి కోసమే నాపై కేసు

ఒక్క పైసా అవినీతికి పాల్పడలేదు : విచారణానంతరం కేటీఆర్ వ్యాఖ్య

వివరాలు 7లో

### ఆర్బీఐ అనుమతి ఎందుకు తీసుకోలేదు?

అర్వింద్ కుమార్‌కు ఈడీ సూటి ప్రశ్న

16న కేటీఆర్‌ను విచారించటానికి రంగం సిద్ధం

7లో..

### అత్యవసర విచారణకు సుప్రీం నో

కేటీఆర్ కేసు 15న చేపడతామని తేల్చి చెప్పిన ధర్మాసనం

5లో..

## భూభారతికి గవర్నర్ ఆమోదం

వీలైనంత త్వరగా చట్టాన్ని పట్టాలెక్కిస్తాం

ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలే సర్కార్ లక్ష్యం

ఉద్యోగులు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "భూ భారతి" చట్టానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. దీంతో త్వరలో ఈ చట్టానికి సంబంధించిన గెజిట్ విడుదల కానుంది. గవర్నర్ ఆమోదించిన చట్టం బిల్లు కాపీని గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం లో రెవెన్యూ ముఖ్యకార్యదర్శి ...7లో

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన 95 శాతం పూర్తి

ఫిర్యాదులకు ప్రత్యేక వెబ్‌సైట్ : మంత్రి పొంగులేటి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన 95 శాతం పూర్తయిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్ల గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోగల తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను ఆయన ప్రారంభిస్తూ...ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu. telangana. gov.inకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలను ఫిర్యాదుదారుని ...7లో



# గ్రీన్‌ఛానల్ ద్వారా జీతాలు

## పంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెలా అమలు

### దీనికోసం స్పష్టమైన విధానాన్ని అనుసరించాలి : సమీక్షలో సీఎం రేవంత్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పని చేస్తున్నారనీ, వీరికి ప్రతి నెలా రూ. 116 కోట్ల జీతాలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. వీరందరికీ జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీ రాజ్, ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. గ్రీన్ ఛానెల్‌లో వీరికి జీతాలు చెల్లించాలని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బిల్లులను త్వరగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయనీ, .. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలన్నారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదల అయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు రాబట్టుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు.

## నేడు కలెక్టర్ల కాన్ఫరెన్స్

రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లే ప్రధాన ఎజెండా

దిశానిర్దేశం చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. ఈనెల 26 నుంచి ప్రారంభించనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సర్క్యులర్ జారీ చేశారు. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ...6లో



## ముంచుకొస్తున్న ఆహార కొరత..?

వాతావరణ మార్పులతో పంట దిగుబడులపై ప్రభావం

10 శాతం మేర తగ్గనున్న వరి, గోధుమల దిగుబడి : ఐఎండీ చీఫ్ హెచ్చరిక

న్యూఢిల్లీ: వాతావరణ మార్పుల కారణంగా భారత్‌లో అనుహ్య పరిస్థితులు ఎదురవుతున్నాయి. వీటి ప్రభావంతో.. పంట (వరి, గోధుమ) దిగుబడులు 6-10 శాతం తగ్గిపోయే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది లక్షలాది మందికి ఆహార భద్రతపై ప్రభావం చూపనుందన్నారు. మరోవైపు తీర ప్రాంతాల్లో సముద్ర జలాలు వేడెక్కుతున్నాయని, దీంతో చేపలు తీరం నుంచి దూరంగా వెళ్లిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఫలితంగా చేపల వేటపైనా తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.

"వాతావరణ మార్పులు రైతులు, ఆహార భద్రతపై గణనీయమైన ప్రభావం చూపిస్తాయి" అని డీజీ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. అదే విధంగా భూతాప ప్రభావంతో హిమాలయాలతో పాటు దిగువన మైదానాల్లో నివసిస్తున్న కోట్లాది మంది నీటి కొరతతో ఇబ్బందిపడతారని భూశాస్త్ర ...5లో

# రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్

## మిగులు విద్యుత్ ఇతర రాష్ట్రాలకు పంపిణీ

పాలమూరును అన్నపూర్ణ జిల్లాగా మారుస్తాం : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

విద్యుత్ ఉప కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, అయినప్పటికీ మిగులు విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు పంపిణీ చేసి రాష్ట్ర రైతాంగానికి ప్రయోజనం చేకూరుస్తామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో గురువారం రూ.23.30 కోట్లతో రెండు విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, ఏడింటికి శంకుస్థాపన చేశారు. 50 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాలమూరు- రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మారుస్తామని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్పిడి, స్తంభాలు మార్చడానికి ఇప్పటికీ రూ.45 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. జనవరి 26 నుంచి అర్హులైన ప్రతి రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.12వేలు రైతు భరోసా ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కూడా అదే రోజు ప్రారంభిస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఇంకా కాని వారుంటే అందరికీ చేస్తామని హామీ ఇచ్చారు.

ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు చెప్పారు. ఉచిత విద్యుత్‌ను అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకూ ఇస్తామని చెప్పారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఐదేండ్లలో లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివరికి జిల్లాలో భారీ రుణ మేళా, జాబ్‌మేళా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మెగారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనరెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ ఆఫీసు వద్ద కాంట్రాక్టర్ ఆత్మహత్యాయత్నం

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కాంట్రాక్టర్ల ధర్నా

ఒక్కసారిగా ఒంటిపై పెట్రోల్ పోసుకున్న వైనం

సమస్య పరిష్కారానికి కృషి చేస్తానంటూ కమిషనర్ హామీ

7లో..



## ఛత్తీస్‌గఢ్‌లో ఆగని ఎన్‌కౌంటర్లు

### ముగ్గురు మావోయిస్టులు హతం

సుక్మా : ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలకు నక్సలైట్లకు మధ్య గురువారం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్టు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు ...7లో




స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేస్తామంటూ అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ అన్నదాతల్ని పట్టించుకోవటంలేదు. పైగా కనీసమద్దతు ధర (ఎంఎస్పీ)తో న్యాయమైన హక్కులను కల్పించాలని అన్న దాతలు కోరుతుంటే..వారిపై రబ్బరు బుల్లెట్లు, జలఫిరంగులతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది. వ్యవసాయ మార్కెట్లను ప్రయివేటు పరం చేసేలా చర్యలు తీసుకోవటమే కాదు. ఇపుడు పీఎం-కిసాన్‌కు రైతు ఐడీ లింకు పెట్టింది. దరఖాస్తులోనే మెలిక పెట్టి..కౌలుదార్ల నోట్లో కేంద్రం మట్టి కొట్టడానికి సిద్ధమైపోయిందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి.

# పీఎం-కిసాన్‌కు రైతు ఐడీ లింకు

## నూతన దరఖాస్తుదారులకు కొత్త మెలిక

- భూమి ఉన్నవారికే అన్ని ప్రయోజనాలు
- తప్పనిసరి చేసిన కేంద్రం
- కౌలుదార్ల నోట్లో కేంద్రమూ మట్టి
- ఇప్పటికే పది రాష్ట్రాల్లో అమలు





న్యూఢిల్లీ : ఇకపై ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్)కు కొత్తగా దరఖాస్తు చేసుకోబోయే రైతులకు కేంద్రం కొత్త షరతును తీసుకొచ్చింది. ఈ స్కీం కింద ప్రయోజనాలు అందుకోవాలంటే కొత్త దరఖాస్తుదారులు తమ పేరు నమోదుకు ఒక ఐడీ(రైతు గుర్తింపు)ను తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దీనిని తప్పనిసరి చేసింది. ఎందుకంటే, పీఎం-కిసాన్ కోసం ప్రతినెలా దాదాపు రెండు లక్షల కొత్త దరఖాస్తులు వస్తున్నాయని గణాంకాలు చెప్తున్నాయి. దరఖాస్తు చేసుకున్న రైతుకు భూమి ఉన్నదనీ, దీంతో పీఎం-కిసాన్ నమోదు ప్రక్రియ చాలా సరళీకృతమవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే, ఇది కేంద్ర పథకం కింద ప్రయోజనాలను పొందటం సులభతరం చేస్తుందని చెప్పాయి. ఈ ప్రక్రియ ...6లో

# కామారెడ్డి జిల్లాలో నకిలీ వైద్యుడి అరెస్ట్

- కామారెడ్డి ఐఎంఏ వైద్యుల ఫిర్యాదు మేరకు టీజీఎంసీ విచారణ
- పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కామారెడ్డి పట్టణంలో గత కొన్ని నెలలుగా ముఖ్యల రవీందర్ అనే నకిలీ వైద్యుడు న్యూ స్టార్ హాస్పిటల్‌లో జనరల్ ఫిజీషియన్ అని చెప్పుకుని ఎల్.రవీందర్ రెడ్డి పేరుతో నకిలీ సర్టిఫికెట్ సృష్టించి డాక్టరుగా విధులు నిర్వహిస్తున్నాడు. అతను రాసే (ప్రిస్క్రిప్షన్)పై అనుమానం వచ్చిన కామారెడ్డి ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్, డాక్టర్ గిరెడ్డి రవీందర్ రెడ్డిలు తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. మెడికల్ కౌన్సిల్‌లో పేరు సరిపోలింది కానీ అసలు ఎల్. రవీందర్ రెడ్డి ఎండి పీడియాట్రిక్స్ చదివినట్టుగా ఉండడంతో ఫోటో కూడా సరిపోలినట్టు లేకపోవడంతో నకిలీ వైద్యుడిగా నిర్ధారించారు. సదరు నకిలీ వైద్యునిపై కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రార్ లాలయ్య ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు ముఖ్యల రవీందర్‌ను వెతికి పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. నిందితుడు రవీందర్‌ను నకిలీ వైద్యుడిగా నిర్ధారణ చేయడం, వెతికి పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించిన డాక్టర్ అరవింద్ గౌడ్, ఇతర వైద్యులను తెలంగాణ వైద్య మండలి చైర్మెన్ డాక్టర్ కె.మహేష్ కుమార్ ప్రశంసించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ లేకుండా అల్లోపతి వైద్యం చేసే అర్హత ఎవరికి లేదని, ఆర్‌ఎంపీ, పీఎంపీ అని బోర్డులు పెట్టుకునే వారు అసలు వైద్యులు కారని టీజీఎంసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఏ డాక్టర్ పైన కాని అనుమానం వస్తే నకిలీ వైద్యుడా? లేక నిజమైన వైద్యులా అని https://regonlinetsmc.in/doctorsearch ద్వారా నిర్ధారణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

# ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి పాటుపడాలి

- టీఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో టీఎస్టీయూ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే విద్యారంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందు కోసం ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డీఏ, పీఆర్సీ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్లా, చందూరి రాజిరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు అరకల కృష్ణాగౌడ్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అల్లె పద్మేశ్వర్, సురేందర్, అప్పార్ అహ్మద్, ఘజాల మునావర్, జక్కుల్, అహ్మద్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, సతీశ్, ఫరీద్, హమీద్, కిషోర్, రవి, చంద్రశేఖర్, రేష్మాలతోపాటు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, ఆప్ రాష్ట్ర కన్వీనర్ డి సుధాకర్ పాల్గొన్నారు.

# ఉద్యోగుల వయోపరిమితి పెంపు సరికాదు

- డీఎస్సీ-2024 ఉపాధ్యాయ సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును పెంచే ఆలోచన సరైంది కాదని డీఎస్సీ-2024 ఉపాధ్యాయ సంఘం తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు రావుల రామ్మోహన్‌రెడ్డి, ఇర్ఫాన్, కోటేశ్, చంద్రశేఖర్‌రెడ్డి, రాము, శ్రీను, స్వప్న, కావ్య, శ్వేత గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ విరమణ వయస్సు పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోవద్దని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ వయస్సును పెంచితే సుమారు 40 వేల ఉద్యోగాలను నిరుద్యోగులు కోల్పోతారని వివరించారు. ఉద్యోగ విరమణ వయస్సును పెంచితే ఉద్యోగులు నష్టపోతారని, కాని ఉద్యోగ విరమణ వయస్సును పెంచితే నిరుద్యోగులు అంతకంటే ఎక్కువ నష్టపోతారని పేర్కొన్నారు.

# ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

- ఉత్తర్వులు జారీ

సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డాక్టర్ యోగితా రాణాను విద్యాశాఖ కార్యదర్శిగా, మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శిగా కె. సురేంద్ర మోహన్‌ను రవాణాశాఖ కమిషనర్‌గా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పరిపాలనా విధానంలో భాగంగానే ఈ బదిలీలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సినిమా టికెట్ ధరలను తగ్గించాలి

- రాష్ట్ర ప్రభుత్వం మాట మార్చడం వెనక మతలబు ఏంటి? : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా బాలీవుడ్ స్టార్ రిలీజ్ అయ్యే గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనీ,పెంచిన సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కోట రమేష్,ఆనగంటి వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా టిక్కెట్ల ధరలను పెంచేది లేదంటూ అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. అదే సినీ పరిశ్రమ వారితో భేటీ తర్వాత సీఎం మాట తప్పి గేమ్ చేంజర్ సినిమాకు అనుమతి ఇవ్వడం వెనక ఉన్న మతలబేంటని వారు ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం మాట మార్చారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూటకో నిర్ణయం తీసుకోవడం సరికాదని హితవు పలికారు. సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. సినిమా టిక్కెట్ల ధరలు పెంచాలని, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. టిక్కెట్ల ధరలు పెంచడంతో ప్రేక్షకులపై భారం పడుతుందని, వినోదాన్ని పేదలకు దూరం చేయడమేనని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం

టెండర్ నోటిఫికేషన్ నెం. 10/24-25

... www.tgeprocurement.gov.in ...

DIPR R.O.No.8892-PP/CL/ADVT/1/2024-25, Dt:09.01.2025

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం-దుండిగల్: మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా

బహిరంగ ప్రకటన

లెటర్ నెం. ఇ1/కౌన్సిల్/2024-25, తేది.08.01.2025

దుండిగల్ పురపాలక సంఘం ... 16-01-2025 ... 7995824448 ...

సం/- కమీషనర్
పురపాలక సంఘం దుండిగల్

DIPR R.O.No.8924-PP/CL/ADVT/1/2024-25, Dt:09.01.2025

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/804/2024 03-01-2025

Dhanalakshmi Bank
Versus
Mr.Yarram Rajashekar Reddy and Another

To
(CD 1) Mr. Yarram Rajashekar Reddy, S/o Y.Rami Reddy, Occ: Business, Plot No.356, 4th Floor, Street No 8, Kakatiya Hills, Madhapur, Hyderabad, Telangana-500081
Also At:
Flat No.201, Block-A, Aspire Apartments, Inorbit Mall, Madhapur, Hyderabad, Telangana-500081
(CD 2) Yarram Harika, W/o Mr.Y.Rajashekar Reddy, Occ: Business, Plot No.356, 4th Floor, Street No.8, Kakatiya Hills, Machapur, Hyderabad, Telangana-500038
Also At:
Flat No.201, Block-A, Aspire Apartments, Inorbit Mall, Madhapur, Hyderabad, Telangana-500081

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/177/2024 an amount of Rs 6071598.75 (Rupees Sixty Lakhs Seventy One Thousands Five Hundred Ninety Eight And Paise Seventy Five Only) along with pendentelite and future interest @ 10.40 % Simple Interest Yearly w.e.f. 11/03/2024 till realization and costs of Rs 120510 (Rupees One Lakh Twenty Thousands Five Hundred Ten Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 14-02-2025 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 03-01-2025

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)

NOTICE

NOTICE OF WILL ENQUIRY UNDER SECTION 41 (2) OF THE INDIAN REGISTRATION ACT 1908

WILL CASE NO. 1 of 2025

Notice is hereby given to all whom so ever it may concern that K Sai Kumar S/o K. Madhusudhan & K. Suresh S/o K. Madhusudhan, both are Residing at H. No. 3-3-32, Azad Road, Bhongir Town and Mandal, Yadadri Bhongir District, Telangana, has on Dt:07-01-2025 presented before me a Will alleged to have been executed on 23-08-2023 by Late K Pushpa W/o K Madhusudhan R/o Bhongir bequeathing her Properties Executed in favour of K Sai Kumar & K Suresh for registration of the will under section 41 (2) of the Indian Registration Act 1908. The enquiry will be held by the under signed on 07-01-2025

All those interested are hereby requested to appear before the Enquiry Officer on the above Date with their witnesses and other evidences if any in support of their contentions if any along with ID Proofs, if witnesses on behalf of any one to be summoned application together with required fee should be credited with the Enquiry Officer within Fifteen Days before the Date fixed for Enquiry.

SCHEDULE OF THE PROPERTIES

1). All that the joint undivided share in the House premises No. 1-30-68, on Plot No. 29, forming part of survey Nos. 56, 59, 60, 61 and 65, within the layout plan of BHEL (R&D), employees Co-Operative Housing Society Limited, admeasuring an extent of 200 Sq Yards or Equivalent to 167.20 Sq Meters., Situated at CHINNA THOKATTA VILLAGE, BOWENPALLY, SECUNDERABAD CONTONMENT bounded on:- BOUNDARIES AS FOLLOWS: NORTH : Plot No. 30, SOUTH : Plot No. 28, EAST : Neighbour's Plot, WEST : 30' Wide Road.

2). All that the Open Plots details are mentioned below are follows:

| Plot Nos | Sy.Nos | Sq.Yards Or Sq.meters | Doct Nos. |
|---|---|---|---|
| 18 | 87/Part | 200 or 167.2 | 7500/2006 at SRO Kukatpally |
| 19 | 87/Part | 200 or 167.2 | 7499/2006 at SRO Kukatpally |
| 30 | 87/Part | 200 or 167.2 | 7501/2006 at SRO Kukatpally |
| | Total | 600 or 501.6 | |

Thus the Total admeasuring an extent of 600 Sq Yards or Equivalent to 501.6 Sq Meters., Situated at L.B NAGAR, OLD BOWENPALLY VILLAGE, BALANAGAR MANDAL, UNDER KUKATPALLY MUNICIPALITY RANGA REDDY DISTRICT, In Ward No. 8 and Block No. 6, and bounded on:-
BOUNDARIES AS FOLLOWS:- (Plot No. 18), NORTH : Plot No. 17, SOUTH : Plot No. 19, EAST : 20' Wide Road, WEST : Plot No. 31.
BOUNDARIES AS FOLLOWS:- (Plot No. 19), NORTH : Plot No. 18, SOUTH : Plot No. 20, EAST : 20' Wide Road, WEST : Plot No. 30.
BOUNDARIES AS FOLLOWS:- (Plot No. 30), NORTH : Plot No. 31, SOUTH : Plot No. 29, EAST : Plot No. 19, WEST : 25' Wide Road.

3). All that the Open Plot No. 38 (in Ward No. 4 and Block No. 7), in survey Nos. 218/5, 222/5 and 296/10, admeasuring an extent of 300 Sq Yards or Equivalent to 250.8 Sq Meters., Situated at SAI ENCLAVE, NACHARAM VILLAGE, UPPAL MANDAL, RANGA REDDY DISTRICT. bounded on:-
BOUNDARIES AS FOLLOWS: NORTH : Plot No. 45, SOUTH : 30' Wide Road, EAST : 30' Wide Road, WEST : Plot No. 39.

4) All that the Open Plot No. 172, in survey Nos. 13 and 14, Under Ward No. 3 and Block No. 7, admeasuring an extent of 200 Sq Yards or Equivalent to 167.23 Sq Meters., Situated at MANSOORABAD VILLAGE, SAROORNAGAR REVENUE MANDAL, UNDER L.B NAGAR MUNICIPALITY, RANGA REDDY DISTRICT. bounded on:-
BOUNDARIES AS FOLLOWS: NORTH : Plot No. 173, SOUTH : Plot No. 171, EAST : 30' Wide Road, WEST : Plot No. 183.

5) All that the Open Plot No. 158, in survey Nos. 13 and 14, Under Ward No. 3 and Block No. 7, admeasuring an extent of 200 Sq Yards or Equivalent to 167.23 Sq Meters., Situated at MANSOORABAD VILLAGE, SAROORNAGAR REVENUE MANDAL, UNDER L.B NAGAR MUNICIPALITY, RANGA REDDY DISTRICT. bounded on:-
BOUNDARIES AS FOLLOWS: NORTH : Plot No. 159, SOUTH : Plot No. 157, EAST : 30' Wide Road, WEST : Plot No. 169.

Sd/-
SUB REGISTRAR

NETTLINX
Your Power to Communicate

NETTLINX LIMITED, # 5-9-22, Flat No. 303, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State, India. Tel : +91-40-23232200 Fax : +91-40-23231610. E-mail : secretarial@nettlinx.org | URL : www.nettlinx.com
CIN: L67120TG1994PLC016930

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడే రెగ్యులేషన్ 29 ... 31.12.2024తో ముగిసిన త్రైమాసికం ... 17 జనవరి, 2025 ... www.Nettlinx.com ... www.msei.in ...

For NETTLINX LIMITED
సం/-
సాయిరామ్ గంగోపాధ్
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-01-2025

భౌతిక స్వాధీనత ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ... సెక్షన్ 13(12) ...

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి వివరణ/భౌతిక స్వాధీనత తేదీ | డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | ... 500019/ 665005601376. | ... తేది: 6 జనవరి, 2025. | ఏప్రిల్ 24, 2024 రూ. 2,04,06,855.00/- | శంషాబాద్ & హైదరాబాద్ |

తేది: జనవరి 10, 2025
ప్రదేశం: శంషాబాద్ & హైదరాబాద్

సంతకం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లబ్ధప్రాయోగిక స్వాధీనత ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

| క్ర. సం. | రుణగ్రహీత/ హామీదారుని పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి యొక్క వివరణ/ లబ్ధప్రాయోగిక స్వాధీనత తేదీ | డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | ... 037005500612. | ... 387.20 ... 323.76 ... తేది: 6 జనవరి, 2025. | October 09,2024 Rs. 71,33,936.00/- | పశ్చిమగోదావరి & హైదరాబాద్ |

తేది: జనవరి 10, 2025
ప్రదేశం: హైదరాబాద్

సంతకం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నా సాలై, సైదాపేట్, చెన్నై-600015 ... www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

... HHFL ... సెక్షన్ 13(2) ...

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు /LAN /LAN మొత్తం | ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయిపడిన మొత్తం |
|---|---|---|---|
| 1) | ... LAN : AP-GAJ-GAJL-A000000036&CO/CPC/CPOF/A000004049 ... | 05/12/2024 | 31/12/2024 & రూ.36,04,287/- |

తేది: 10-01-2025, ప్రదేశం: హైదరాబాద్.

సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Home First Finance Company India Limited
homefirst We'll take you home
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు ... 03.01.2025 ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) ... సెక్షన్ 13(2) ...

| క్ర. సం. | ఖాతా, రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు | స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ నాటికి పూర్తి బకాయి | 
|---|---|---|---|
| 1. | శ్రీరామ్ నరేష్, శ్రీరాముల శివ, ఆంధాలు శ్రీరామ్ | ... | Rs. 9,67,594 |
| 2. | ఆది రాజి రెడ్డి | ... | Rs. 13,34,490 |
| 3 | గర్గం సంతోష్ కుమార్, గర్గం సుమలత, గర్గం యాదగిరి, గర్గం లక్ష్మి | ... | Rs.10,80,425 |
| 4. | సోమని దిన్నా, సోమని దీప్తయ్య | ... | Rs. 18,34,764 |
| 5 | ... | ... | Rs. 10,97,788 |
| 6 | ... | ... | Rs. 14,19,213 |
| 7 | ... | ... | Rs. 19,71,206 |
| 8 | ... | ... | Rs. 23,91,128 |
| 9 | ... | ... | Rs.14,05,140 |
| 10. | ... | ... | Rs.31,69,264 |
| 11 | ... | ... | Rs. 22,22,356 |
| 12 | ... | ... | Rs. 12,32,799 |
| 13 | ... | ... | Rs. 3,38,430 |
| 14 | ... | ... | Rs. 32,18,387 |
| 15 | ... | ... | Rs. 11,75,881 |
| 16 | ... | ... | Rs. 36,57,566 |
| 17 | ... | ... | Rs.17,46,861 |
| 18 | ... | ... | Rs. 6,94,019 |
| 19 | ... | ... | Rs. 20,97,645 |
| 20 | ... | ... | Rs. 13,47,453 |
| 21 | ... | ... | Rs. 21,05,683 |

... హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ ...

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-01-2025

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

# ఏరియా కమిటీ నుంచి ప్రజా ఉద్యమ కెరటంగా...

1995లో పటాన్‌చెరు ఏరియా కమిటీ

1997లో తొలి మెదక్ జిల్లా మహాసభలు

ట్రేడ్‌యూనియన్, విద్యార్థి ఉద్యమ విస్తరణతో పునాది

ఉద్దండ నాయకుల్ని ఓడించిన ఎర్రజెండా

అసెంబ్లీ పోరులోనూ గౌరవప్రద ఓట్లు పొందిన వైనం

ఎర్రజెండా నీడన చారిత్రాత్మక వేతన ఒప్పందాలు

లక్షలాది కార్మిక కుటుంబాలకు అండాదండ

రైతులు, గ్రామీణ పేదల కష్టనష్టాల్లోనూ..

ప్రజా ఉద్యమ క్షేత్రంగా కేవల్ కిషన్ భవన్

ప్రజలకు ఏ కష్టమొచ్చినా మేమున్నాం : చుక్క రాములు




**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

"కార్మిక వర్గం సర్వశక్తులతో బహుముఖ విప్లవకర పోరాటం సాగించకపోతే పెట్టుబడిదారీ వర్గాన్ని ఓడించానికి అవసరమైన సన్నాహాలు చేయజాలవు" అన్న లెనిన్ స్ఫూర్తితో చిన్న ఏరియా కమిటీగా పురుడుపోసుకున్న సీపీఐ(ఎం) బలమైన ప్రజా ఉద్యమ కెరటంగా విస్తరించి ప్రజా పునాదిని పెంచుకుంది. హైదరాబాద్ జిల్లా కమిటీలో అంతర్భాగంగా ఉన్న పటాన్‌చెరు ప్రాంత ఉద్యమం 1995లో ఏరియా కమిటీగా ఏర్పడింది. అనేక ఆటంకాలు, అవరోధాలెదురైనా తట్టుకుని ట్రేడ్‌యూనియన్, విద్యార్థి ఉద్యమంపై కేంద్రీకరించడం ద్వారా ప్రజా క్షేత్రంగా బలమైన రాజకీయ పార్టీగా విస్తరించింది. పారిశ్రామిక వాడల్లో జరిగిన ఎన్నికల్లో ఉద్దండులైన నాయకుల్ని సైతం ఓడించిన ఎర్రజెండా.. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రజల ఆదరణతో గౌరవప్రదమైన ఓట్లు పొందింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీని విస్తరించి ప్రజా పునాదిని పెంచుకుంటూనే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు ఆతిథ్యమిస్తుంది.

భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడిన తర్వాత పాత మెదక్ జిల్లాలో సీపీఐతోనే ఎక్కువ మంది నాయకులు వెళ్లారు. ఇద్దరు ముగ్గురు మాత్రమే సీపీఐ(ఎం)తో నడిచారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా కమిటీ పరిధిలో ఎంవీ భాస్కర్‌రావు నాయకత్వంలో బీహెచ్ఈఎల్, రామచంద్రాపురం ప్రాంతాల్లో బీహెచ్ఈఎల్, ఏపీ స్కూటర్ ఫ్యాక్టరీ కేంద్రంగా ఉద్యమాలు నడిపారు. 1984లో ఓంకార్ విచ్ఛిన్నం తర్వాత విక్రంకుమార్ కూడా విచ్ఛిన్నం వెనకాలే వెళ్లారు. ఉన్న కొద్ది మంది నాయకులతోనే 1985 నుంచి 1995 వరకు హైదరాబాద్ జిల్లాలో కొనసాగారు. ట్రేడ్‌యూనియన్ రంగంలో విస్తరించేందుకు కేంద్రీకరించి పనిచేసిన నాయకత్వం పార్టీని విస్తరిస్తూ వచ్చారు. తొలిసారిగా 1995లో పటాన్‌చెరు తాలూకా కమిటీ పేరిట పార్టీ స్వతంత్ర్య కమిటీ ఏర్పడింది. ట్రేడ్‌యూనియన్‌లో పార్టీ నిర్మాణాన్ని విస్తరిస్తూ ఎదిగిన ఆ పార్టీ 1997లో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) తొలి జిల్లా మహాసభలు జరుపుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అప్పటి 46 మండలాల్లోనూ పార్టీని విస్తరింప చేస్తూ శాఖల్ని ఏర్పాటు చేసుకుంది. గ్రామ, పట్టణ, మండల, జిల్లా కమిటీలతో పాటు ఆయా రంగాల్లో పార్టీ శ్రేణుల్ని తయారు చేసుకుంటూ వచ్చింది. ఎర్రజెండా అంటే సీపీఐ(ఎం).. సీపీఐ(ఎం) అంటే ఎర్రజెండా.. అన్నట్టుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, వృత్తిదారులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు ఇలా సకల జనుల కష్టసుఖాలను తెలుసుకుంటూ సమస్య ఏదైనా స్పందించే స్థాయికి వచ్చింది. స్పందించడమే కాదు.. బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఫలితాలను కూడా సాధించి పెట్టిందనడంలో అతిశయోక్తిలేదు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా కేవల్ కిషన్ భవన్‌కు వెళ్లాలన్న బలమైన అభిప్రాయం సామాన్యుల్లోనే కాదు మధ్య తరగతి ప్రజల్లోనూ వినపడుతుంది.

### ట్రేడ్‌యూనియన్, విద్యార్థి ఉద్యమంపై కేంద్రీకరణ

సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా కమిటీలో భాగంగా పటాన్‌చెరు ప్రాంతంలో ట్రేడ్ యూనియన్ కార్యక్రమాలు జరిగేవి. ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం తొలిసారి 1995లో చిన్నపాటి కమిటీగా ఏర్పడిన పటాన్‌చెరు ఏరియా పార్టీ కమిటీని నేరుగా హైదరాబాద్ నుంచి రాష్ట్ర కేంద్ర నాయకత్వం గైడ్ చేస్తూ వచ్చింది. ముఖ్యంగా ట్రేడ్ యూనియన్స్, విద్యార్థి ఉద్యమంపై కేంద్రీకరించి పని చేశారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వందలాది కంపెనీలేర్పడ్డాయి. ప్రభుత్వ రంగంలోని బీహెచ్ఈఎల్, ఆర్డీనెన్స్ వంటి ప్రభుత్వ రంగంతో పాటే ప్రయివేట్ రంగంలో వందల సంఖ్యలో పరిశ్రమలు విస్తరించాయి. పెట్టుబడిదారులు కార్మికుల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్న పరిస్థితుల్ని అధ్యయనం చేసిన సీపీఐ(ఎం) పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్‌యూనియన్ల ఏర్పాటుకు పూనుకుంది. కార్మికుల్ని సమీకరించడం, చైతన్య పర్చడం, హక్కులు, జీతభత్యాల కోసం పోరాడటం నేర్పింది. వందలాది కంపెనీల్లో సీపీఐ(ఎం) పోరాడి చేసిన చారిత్రాత్మక వేతన ఒప్పందాల ఫలితంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది కార్మిక కుటుంబాలు ఎర్రజెండాను ప్రాణంగా భావిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. మరో పక్క విద్యార్థి రంగంలోనూ కేంద్రీకరించి పనిచేసింది. 'చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు' అన్న నినాదంతో విద్యార్థుల్లో రాజకీయ చైతన్యం నింపి వర్గ పోరాటాల వైపు నడపడంతో సీపీఐ(ఎం) నాయకత్వం సఫలీకృతమైంది. ఫలితంగా ఆ పార్టీని నడిపిస్తున్న కీలకమైన నాయకత్వమంతా కూడా విద్యార్థి ఉద్యమం నుంచి వాళ్లే కావడం విశేషం. "మెతుకు సీమ పోరుబాట" పేర ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా సుదీర్ఘ పాదయాత్ర చేసిన సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే సింగూరు జలాలు ఈ ప్రాంతానికి దక్కాయి.

కాంట్రాక్టు లేబర్ సమస్యలపై మూడు సార్లు సమ్మెలు జరిగితే అప్పట్లో లక్ష మంది కార్మికులు పాల్గొనడం అదో గొప్ప పోరాటంగా చెప్పాలి.

### ఉద్దండుల్ని ఓడించిన సీపీఐ(ఎం) నేతలు

ట్రేడ్ యూనియన్‌లో బలమైన శక్తిగా ఎదిగిన సీపీఐ(ఎం) పరిశ్రమల్లో జరిగే అనేక ఎన్నికల్లోనూ విజయబావుట ఎగరేస్తూ వస్తోంది. ముఖ్యమైన అనేక కంపెనీల్లో 30 ఏండ్ల నుంచి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్న చుక్క రాములు అనేక కంపెనీల్లో కార్మికుల పక్షపాతిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తూ వస్తున్నారు. కార్మిక నాయకునిగా పేరుగాంచిన అనాటి నాయిని నర్సింహరెడ్డితో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లాంటి ఉద్దండ అధికార పార్టీ నాయకులు సైతం ఎర్రజెండా ముద్దు బిడ్డల చేతిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పటికీ అదే ఒరవడితో అనేక పరిశ్రమల్లో ఎర్రజెండా ఎగురుతూనే ఉంది. పారిశ్రామిక ప్రాంతాల్లోనే కాకుండా ప్రజా పునాదిని పెంచుకున్న సీపీఐ(ఎం) సాధారణ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. తొలిసారిగా 1999లో పటాన్‌చెరు నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా చుక్క రాములు పోటీ చేసి 14000 ఓట్లు పొందడం రాష్ట్రంలో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ తర్వాత 2004 ఎన్నికల్లోనూ అక్కడి నుంచే పోటీ చేసి మంచి ఓట్లు పొందారు. 2009లో మహాకూటమిలో భాగంగా పోటీ చేసిన సీపీఐ(ఎం) ఆ తర్వాత సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, నారాయణ ఖేడ్‌లోనూ పోటీ చేసి జనం ఆదరణ పొందింది.

### ప్రజా పునాది విస్తరణ

ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా ప్రజా పునాదిని పెంచుకుంటూ వచ్చిన సీపీఐ(ఎం) కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత మూడు జిల్లాల్లోనూ వేర్వేరు కమిటీలుగా పనిచేస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా పార్టీ ఐదు నియోజకవర్గాల్లోనూ అనేక ప్రాంతాల్లో పార్టీని విస్తరింపజేసింది. పార్టీ నాయకత్వం, క్యాడర్, పూర్తి కాలం కార్యకర్తలతో బలమైన పార్టీగా ఎదుగుతోంది. నిమ్జ్ భూ నిర్వాసితుల పక్షాన సుదీర్ఘంగా పోరాడింది. న్యాయ పోరాటం చేసి బాధిత రైతులకు మెరుగైన పరిహారం ఇప్పించడంలో సీపీఐ(ఎం) పాత్ర ఆ ప్రాంత ప్రజలు మరవలేనిది.

అదే విధంగా సామాజికంగా జరుగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా దళితులపై జరిగిన దాడులపై స్పందించి బాధితుల పక్షాన పోరాడింది. భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పీడితుల వైపు నిలబడింది. గ్రామీణ, పట్టణ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం కోట్లాడి కేసుల పాలైంది. అనేక ప్రాంతాల్లో పేదలకు స్థలాలు, ఇండ్లు ఇప్పించడంతో ఇప్పటికీ ఆ పేదలు ఎర్రజెండా పుణ్యమే అంటూ తలుచుకుంటున్నారు.

### ప్రజలకు ఏ సమస్య వచ్చినా మా జెండా ఉంటది

సరళీకృత ఆర్థిక విధానాలు-మతోన్మాదాన్ని తిప్పికొట్టేందుకు 'రాజకీయ-నిర్మాణ' దక్షత కలిగిన ప్రగతిశీల వామపక్ష పార్టీగా సీపీఐ(ఎం) ప్రజలకే సమస్య వచ్చినా మా జెండా అండగా ఉంటుంది. కార్మికులు, కర్షకులు, రైతులు, పీడిత ప్రజల పక్షాన మేం పోరాడుతున్నాం. పోరాడి ప్రజలకు అనేక హక్కులు సాధించగలిగాం. సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. పార్టీ రాష్ట్ర మహాసభలు చేసే నిర్దేశాన్ని అందుకుని మరింత విస్తరించేందుకు పార్టీ కృషి చేస్తోంది. మహాసభల్ని జయప్రదంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలి.

-చుక్క రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

---

# ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను 40 కి.మీ.కు మార్చాలి

- భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేం
- ఆర్డీఓ కార్యాలయం ముందు భూ నిర్వాసితుల ధర్నా
- రైతుసంఘం, సీపీఐ(ఎం) మద్దతు

**నవతెలంగాణ-చౌటుప్పల్**

ఓఆర్ఆర్ నుంచి ట్రిబుల్ ఆర్ వరకు అలైన్‌మెంట్‌ను 40 కిలోమీటర్లకు మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమిని ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితుల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రహదారిపై పెద్దఎత్తున రాస్తారోకో చేశారు. రైతు సంఘం, సీపీఐ(ఎం) నాయకులు మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను 40 కిలోమీటర్ల పైబడి మార్చాలని డిమాండ్ చేశారు. ఓఆర్ఆర్ నుంచి 28 కిలోమీటర్ల వరకు చేయడం వల్ల ప్రభుత్వానికి వచ్చే లాభం ఏమిటని ప్రశ్నించారు. భూములు కోల్పోతున్న రైతులకు భూములు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతూ సిద్ధంగా లేదని తెలిపారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులు 80 శాతం భూమి ఇచ్చేందుకు అంగీకారం తెలపాలని, కానీ 20శాతం మంది రైతులు కూడా అంగీకారం తెలపలేదన్నారు. రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ముందుకు వెళ్తే నిర్వాసితులు తిరగబడ్తారని హెచ్చరించారు. ప్రాణ ఇవ్వడానికైనా సిద్ధమేకానీ భూములు మాత్రం వదలబోమని రైతులు మొర పెట్టుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు రాగీరు కృష్ణయ్య గుజ్జ సింగిల్‌విండో చైర్మెన్ దోడ యాదిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, భూనిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగంగౌడ్, దబ్బటి రాములుగౌడ్, ఉష్కాగుల రమేశ్‌గౌడ్, సందగల్ల మల్లేశ్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, జాల వెంకటేశ్‌యాదవ్, శ్రీశైలం, మైసయ్య, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, ఏనుగు ప్రతాప్‌రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగవల్లి దశరథగౌడ్, సుర్కంటి రాంరెడ్డి, వల్లూరి బోగయ్య, మంద జనార్ధన్‌రెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు.

---

# రేపటినుంచి స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు శనివారం నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. శనివారం నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. శనివారం నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులుంటాయి.


ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి.

---

## మేధో వైకల్యం ఉంటే

# మాతృత్వం పొందకూడదా?

### బాంబే హైకోర్టు ప్రశ్న



**ముంబయి :** 21 వారాల గర్భిణిగా ఉన్న యువతికి మేధో వైకల్యం ఉన్నదని తేలితే ఆమెకు మాతృత్వం పొందే హక్కు లేదని ఎలా చెబుతారని బాంబే హైకోర్టు ప్రశ్నించింది. ఆ యువతికి మేధో వైకల్యం ఉన్నప్పటికీ మతిస్థిమితం లేని వ్యక్తి కాదని హైకోర్టు నియమించిన మెడికల్ బోర్డ్ నిర్ధారించింది. దీనిపై జస్టిస్ ఆర్వీ ఘుగే, జస్టిస్ రాజేష్ పాటిల్‌తో కూడిన డివిజన్ బెంచ్ స్పందిస్తూ 27 సంవత్సరాల యువతికి మేధో వైకల్యం ఉన్నదని, అయితే ఆమె ఇంటెలిజెన్స్ కోషెంట్ (తెలివితేటలను తెలిపే సాధనం...ఐక్యూ) 75గా ఉన్నదని, పైగా ఆమె గర్భాశయంలో అసాధారణతలు లేదా క్రియాత్మక మార్పులు ఏవీ లేవని తెలిపింది. 'ఎవరూ అత్యంత మేధావులు, తెలివితేటలు కలిగిన వారు కారు. మనమంతా మానవులం. ప్రతి వారిలోనూ భిన్నమైన తెలివితేటలు ఉంటాయి' అని కోర్టు వ్యాఖ్యానించింది. తెలివితేటలు సగటు స్థాయి కంటే తక్కువగా ఉన్నంత మాత్రాన ఆమెకు తల్లి అయ్యే హక్కు లేదని చెప్పడం సరికాదని స్పష్టం చేసింది. సగటు కంటే తక్కువ స్థాయిలో తెలివితేటలు కలిగిన వారికి తల్లిదండ్రులయ్యే హక్కు లేదని అంటే అది చట్ట విరుద్ధమేనని చెప్పింది. మహిళ మానసిక స్థితి సరిగా లేదని, ఆమె అవివాహితురాలని, కాబట్టి గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ మహిళ తండ్రి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే గర్భవిచ్ఛిత్తికి అంగీకరించడానికి ఆ మహిళ నిరాకరించింది. గర్భాన్ని కొనసాగించాలని కోరుకుంది. దీనిపై జనవరి 3న స్పందించిన న్యాయస్థానం మహిళ గర్భంలోని పిండాన్ని పరీక్షించి, నివేదిక అందజేయాలని జేజే ఆస్పత్రి మెడికల్ బోర్డును ఆదేశించింది. మహిళ తన గర్భాన్ని కొనసాగించవచ్చునని, అదే సమయంలో గర్భవిచ్ఛిత్తి కూడా సాధ్యమేనని మెడికల్ బోర్డు నివేదించింది. మహిళ ఓ పురుషుడితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించిందని, అయితే వారిద్దరూ మేజర్లే అయినందున అది నేరం కాదని కోర్టు అభిప్రాయపడింది. మహిళతో సంబంధాన్ని కొనసాగించిన వ్యక్తిని సంప్రదించి వివాహం చేసుకునేలా ఒప్పించడానికి ప్రయత్నించాలని తల్లిదండ్రులకు సూచించింది. బిడ్డ ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని న్యాయస్థానం తెలిపింది.

---

## సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

# ప్రభుత్వోద్యోగులు కారు

### జస్టిస్ చంద్రచూడ్‌పై ఫిర్యాదును తోసిపుచ్చిన లోక్‌పాల్



**న్యూఢిల్లీ :** హైకోర్టులు, సబార్డినేట్ కోర్టుల జడ్జీలు తమ పరిధిలోకే వస్తారని, అయితే సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వోద్యోగులు కానందున వారికి మినహాయింపు ఉన్నదని లోక్‌పాల్ రూలింగ్ ఇచ్చింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు వ్యతిరేకంగా దాఖలైన ఫిర్యాదును తోసిపుచ్చుతూ లోక్‌పాల్ ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

జస్టిస్ చంద్రచూడ్ ఒక రాజకీయవేత్తకు, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిం చడం కోసం అవినీతికి పాల్పడ్డారని, తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ గత అక్టోబర్ 18న లోక్‌పాల్‌కు 382 పేజీల ఫిర్యాదు అందింది. అయితే దీనిని లోక్‌పాల్ తోసిపుచ్చింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తన పరిధిలోకి రారని తెలిపింది. సుప్రీంకోర్టు పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడినది కాదని, అది రాజ్యాంగంలోని 124వ అధికరణ కింద ఏర్పడిందని, కాబట్టి దాని న్యాయమూర్తులు ప్రభుత్వోద్యోగుల నిర్వచనం కిందికి రారని లోక్‌పాల్ రూలింగ్ ఇచ్చింది. పైగా సుప్రీంకోర్టుకు పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం లేదని, అంతేకాక దానిని నియంత్రించడం లేదని జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ అధ్యక్షత వహిస్తున్న లోక్‌పాల్ తెలియజేసింది. సుప్రీంకోర్టు వ్యయాన్ని కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి భరిస్తారని, అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై ఆధారపడదని తెలిపింది. అయితే తన పరిధిలోని హైకోర్టులు, ఇతర న్యాయస్థానాల జడ్జిలకు ఈ రూలింగ్ వర్తించదని లోక్‌పాల్ స్పష్టం చేసింది.

అవి పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడినవి కాబట్టి తన పరిధిలో ఉంటాయని తెలిపింది. ఫిర్యాదు దారుడు చట్టం అనుమతించిన పద్ధతుల్లో ఇతర పరిష్కార మార్గాలు అన్వేషించు కోవచ్చునని, ఫిర్యాదులోని ఆరోపణలపై తాము స్పందించబోమని లోక్‌పాల్ తెలియజేసింది.

---

# దేశసేవకు ఇదేనా గుర్తింపు ?

బీఎస్ఎఫ్‌లో పాతికేండ్ల సర్వీస్

వీఆర్ఎస్ తీసుకొని 16 నెలలు గడిచినా అందని పెన్షన్

పీడీఎఫ్ ఫైలు డ్యామేజ్ అయిందంటూ కుంటిసాకులు




**న్యూఢిల్లీ :** ఆయన పేరు హవల్దార్ గౌతమ్ బచ్చర్. సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో పాతిక సంవత్సరాల 17 రోజుల పాటు పనిచేశారు. 2023 జూలై 31న స్వచ్ఛంద పదవీవిరమణ పొందారు. వీఆర్ఎస్ తీసుకున్న వారికి సాధారణంగా ఒకటి రెండు నెలల సమయంలోనే పెన్షన్ రావడం మొదలవుతుంది. అయితే ఈ మాజీ హవల్దార్‌కు నేటికీ పెన్షన్ చేతికి అందలేదు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం శూన్యం. బీఎస్ఎఫ్‌కు చెందిన 31వ బెటాలియన్ ఆయన పెన్షన్ కేసును సంబంధిత విభాగానికి పంపింది. అక్కడి నుండి మరో కార్యాలయానికి వెళ్లింది. వారు ఆ ఫైలును వెనక్కి తిప్పిపంపారు. అందుకు వారు చూపిన కారణం వింటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) పీడీఎఫ్ రూపంలో పంపిన ఫైలు డ్యామేజీ అయిందని, అందువల్ల ప్రక్రియను ముందుకు తీసికెళ్లడం సాధ్యపడడం లేదని వారు తెలియజేశారు. ఈపీఎఫ్ఓకు చెందిన 'భవిష్య పోర్టల్'లో మాజీ హవల్దార్ పీడీఎఫ్ ఫైలు కన్పించడం లేదు. ఫలితంగా ఆ మాజీ సైనికుడు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. బీఎస్ఎఫ్, తపాలా శాఖ, ప్రధానమంత్రి...ఇలా అన్ని విభాగాలకు, పాలకులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నా మాజీ హవల్దార్ గౌతమ్‌కు నేటికీ ఊరట లభించలేదు. సమస్య పరిష్కారం కోసం బీఎస్ఎఫ్ 31వ బెటాలియన్ కమాండెంట్ 'భవిష్య పోర్టల్' సాంకేతిక బృందాన్ని సంప్రదించారు. అయినా ఒరిగిందేమీ లేదు.

తనకు పెన్షన్ జారీ చేయడంలో జరుగుతున్న జాప్యానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గౌతమ్ కోరుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 30న ఆయన ప్రధాని మోడీకి ఓ లేఖ రాస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. పెన్షన్ అనేది అలవెన్సు కాదని, అది ప్రాథమిక హక్కు అని ఆయన ఆ లేఖలో తెలియజేశారు. దేశం కోసం రక్షణ, పౌర సేవలు అందించిన ఓ సైనికుడికి లభించిన గౌరవం ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'పెన్షన్ చేతికి అందకపోవడంతో అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాను. దేశానికి సేవ చేసినా ఎన్నో ఇబ్బందులు పడుతున్నాను. పెన్షన్ మంజూరులో ఎందుకీ జాప్యం? దీనిపై న్యాయ విచారణ జరిపించాలి' అని గౌతమ్ డిమాండ్ చేశారు.

ఈ-పోర్టల్‌లో ఫైలు కన్పించకపోతే అది తన తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏ సమస్యనైనా తక్షణమే పరిష్కరించవచ్చునని, పీడీఎఫ్‌ను తయారు చేసి మరోసారి అప్‌లోడ్ చేస్తే సమస్య వెంటనే తొలగిపోతుందని అంటూ 'ఈ పని ఎవరు చేస్తారు? ఎవరు బాధ్యత వహిస్తారు? పీడీఎఫ్ ఫైలు తయారు చేయడానికి ఎంత సమయం పడుతుంది? భవిష్య పోర్టల్‌లో దిద్దుబాట్లు ఎవరు చేస్తారు? పాత పీడీఎఫ్‌ను తొలగించి కొత్తది తయారు చేస్తే సరిపోతుంది. కావాల్సిన సమాచారాన్ని బీఎస్ఎఫ్ ఇచ్చింది' అని అన్నారు.గత కొద్ది రోజుల వ్యవధిలో బీఎస్ఎఫ్‌లో ఇలా జరగడం ఇది రెండో సారి. హవల్దార్ రాకేష్ కార్ బీఎస్ఎఫ్‌లో 24 సంవత్సరాల 8 నెలలు పనిచేసి ఆరోగ్య కారణాలతో వీఆర్ఎస్ తీసుకున్నారు. అయితే పెన్షన్ పొందడంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. వీఆర్ఎస్ తీసుకున్న 90 రోజుల్లోగా పెన్షన్‌కు సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి చేయాల్సి ఉండగా ఆ నిబంధన అమలు కావడం లేదు.

---

# వారణాసిలో తెరుచుకున్న శివాలయం

- దశాబ్దాల క్రితం మూతపడిన సిద్ధేశ్వర్ మహదేవ్ ఆలయం



**వారణాసి :** వారణాసిలోని ఓ శివాలయాన్ని సోమవారం తెరిచారు. ఇందులో విశేషమేముందని అంటారా? అది అనేక దశాబ్దాలకు పైగా మూతబడే ఉంది. పైగా ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో ఉంది. అలాంటి సిద్ధేశ్వర్ మహదేవ్ ఆలయాన్ని పోలీసులు, అధికారుల సాయంతో తిరిగి తెరిచారు. ఆ ఆలయ యాజమాన్యం తనదేనని, మతపరమైన ప్రార్థనలకు వీలుగా దానిని తెరిచేందుకు అనుమతించాలని సనాతన్ రక్షక్ దళ్ అనే సంస్థ గత నెలలో అధికారులను కోరింది. ఆ అభ్యర్థనకు అనుగుణంగా ఆలయాన్ని తిరిగి తెరిచారు. దేవాలయానికి వేసిన తాళాలను గ్యాస్ కట్టర్‌తో తొలగించారు. లోపల దెబ్బతిన్న మూడు శివలింగాలు కన్పించాయి. పెద్ద ఎత్తున శిథిలాలు, మట్టి కూడా ఉంది. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని త్వరలోనే పునరుద్ధరించబోతున్నారు. ఈ దేవాలయానికి వందేండ్లకు పైగా తాళం వేసే ఉన్నదని కాశీ డీసీపీ గౌరవ్ బన్స్వాల్ తెలిపారు. లోపల ఉన్న కళాఖండాలను కాపాడేందుకు వీలుగా శిథిలాలను జాగ్రత్తగా తొలగిస్తున్నామని ఆయన చెప్పారు. కాగా దేవాలయాన్ని తెరిచే సమయంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రజల నుంచి ఎలాంటి ప్రతిఘటనా ఎదురు కాలేదనీ, వారంతా సహకరించారని జిల్లా మేజిస్ట్రేట్ అలోక్ వర్మ తెలిపారు.

సంపాదకీయం

# ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్ష!

అమెరికా లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణ కోసం పనామా కాలువను తిరిగి తమకు అప్పగించాలని, డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్, కెనడాలు తమకు కావాలని, మెక్సికో గల్ఫ్ పేరును అమెరికాగా మారుస్తానని తద్వారా ఆ ప్రాంతంపై తమ ఆధిపత్యం, ప్రపంచ నాయకత్వం మరింతగా ప్రతిబింబిస్తుందని డోనాల్డ్ ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు విలేకర్ల సమావేశంలో చెప్పిన ఈ మాటలు సామ్రాజ్యవాద కాంక్ష వెల్లడితప్ప మరొకటి కాదు. అమెరికాకు తగులుతున్న ఎదురుదెబ్బల పూర్వరంగంలో ప్రమాద ఘంటికలను గుర్తు చేసింది. స్వీయ రక్షణ సాకుతో ప్రపంచమంతటా 80దేశాల్లో 800కు పైగా చిన్నా పెద్ద మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా ఆ ముసుగులో ఆధిపత్యం చెలాయించటానికి పూనుకున్న పూర్వరంగంలో ఈ మాటలు ఆశ్చర్యం కలిగించటం లేదు. అంతరంగాన్ని బయటపెట్టాయి. అయితే అది ఆచరణ సాధ్యమా అంటే కాదని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికీ ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వరంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్రస్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు.

> ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బాటరీల తయారీకి అవసరమైన ముడిసరుకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్నుపడింది.

కెనడా రక్షణకు తాము బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నామని, అక్కడి నుంచి వచ్చే దిగుమతులు తమను దెబ్బతీస్తున్నందున తమ దేశంలో ఒక రాష్ట్రంగా ఉండాలన్న



ట్రంప్ ప్రతిపాదనను కెనడా ప్రధాని ట్రూడూ తిరస్కరించాడు. అందుకు ఏమాత్రం అవకాశం లేదన్నాడు. డెన్మార్క్ కూడా అదే చెప్పింది, తమ భవిష్యత్‌ను గ్రీన్‌లాండర్స్ మాత్రమే నిర్ణయించు కుంటారన్నది. ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బాటరీల తయారీకి అవసరమైన ముడిసరుకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్నుపడింది. ట్రంప్ ద్వారా తమ వాంఛను వెల్లడించాయి పైకి మాత్రం చైనా, రష్యా నౌకల రాకపోకలను తెలుసుకొనేందుకు అది తమకు మిలటరీ రీత్యా ఎంతో అవసరం అని ట్రంప్ చెప్పాడు. గ్రీన్ లాండ్ కోసం అవసరమైతే మిలిటరీ, ఆర్థిక బలాన్ని వినియోగిస్తామన్నాడు. అమెరికాలో విలీనం కావాలని గ్రీన్‌లాండర్స్ ఓటింగ్ నిర్వహించాలని కూడా చెప్పాడు. అక్కడ పెద్ద అమెరికా అంతరిక్ష కేంద్రం కూడా ఇప్పటికే ఉంది. ట్రంప్ ప్రకటనకు ముందు అతగాడి కుమారుడు ఒక ప్రయివేట్ జెట్‌లో వ్యక్తిగతం పేరుతో గ్రీన్‌లాండ్ పర్యటన జరిపాడు.

పనామా కాలువ హంకాంగ్‌కు చెందిన సికె హచిసన్ కంపెనీ ఆధీనంలో ఉంది, రెండు వైపులా ఉన్న రేవులను నిర్వహిస్తున్నది. అమెరికా నౌకలకు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నదని, అది చైనా కంపెనీ అని ట్రంప్ ఆరోపించాడు. దీన్ని పనామా అధ్యక్షుడు జోస్ రావుల్ ములినో ఖండిస్తూ చైనా జోక్యం ఏమాత్రం లేదని స్పష్టం చేశాడు. పసిఫిక్-అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ 1910దశకంలో ఈ కాలువను అమెరికా నిర్మించింది. 2000 సంవత్సరం జనవరి ఒకటి నుంచి పనామా ఆధీనంలోకి వచ్చింది. దాన్ని తమ మిలిటరీ కోసం నిర్మించినందున తమకు తిరిగి కావాలని గతంలో కూడా ట్రంప్ అన్నాడు. తిరిగి తీసుకొనే సమయం వచ్చిందన్నాడు. తానేం మాట్లాడినా అమెరికన్లు గుడ్డిగా నమ్ముతారనే భ్రమలో ఉన్న కారణంగానే 2021లో అమెరికా అధికార కేంద్రం కాపిటోల్ భవనంపై జరిగిన దాడిలో హిజబుల్లా తీవ్రవాదులు పాల్గొన్నట్లు ఆరోపించాడు. వైట్‌హౌస్‌లో ఇంకా అడుగు పెట్టక ముందే ఇలా మాట్లాడుతున్నాడంటే జనవరి 20 తరువాత ఏమంటాడో తెలియదు. నియంత హిట్లర్ ప్రపంచానికి ఎలా ముప్పు తెచ్చాడో డోనాల్డ్ ట్రంప్ తీరుతెన్నులను చూస్తే అదేపని చేసేట్లు అనిపిస్తోంది. యావత్ భూమండలాన్ని చాపమాదిరి చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన ఆ నాజీ చివరకు దిక్కులేని చావు చచ్చాడు. ఈ పిచ్చివాడిని ఏం చేయాలో కాలమే నిర్ణయిస్తుంది.

# నాస్తికత్వం - మేధావుల లక్షణమంటున్న పరిశోధనలు



డాక్టర్ దేవరాజు మహారాజు

నిజానికి అబద్ధానికీ తేడా తెలుసుకోలేని వారు, సరైనదేదో సరికానిదేదో తెలుసుకోలేరు. వాళ్ల స్వతహాగా ఆలోచించే శక్తిని కోల్పోయారన్నమాట! దేశంలో ప్రజల్ని ఆ విధంగా తయారు చేసి, తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగించవచ్చని ప్రస్తుత ఆరెస్సెస్- బీజేపీ ప్రభుత్వం అనుకుంటోంది. పరిశీలనకు, విశ్లేషణకు అతికొద్దిమంది మాత్రమే పూనుకుంటారు. జనబాహుళ్యం వాడుకలో ఉన్న అబద్ధాలను నమ్మి దేవుళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఒక విషయం గమనించండి. దేవుళ్ల చిత్రపటాలు, ప్రతిమలు, శిల్పాలు దుకాణంలో ఉన్నంత వరకు వాటికి శక్తులేవీ ఉండవు. కానీ, వాటిని దేవాలయాల్లో, ఇండ్లలో ప్రతిష్ఠించుకోగానే వాటికి ఏవో శక్తులున్నట్టు భావిస్తుంటారు. దేవతా విగ్రహాల చిత్రపటాల శక్తులు ఎప్పుడైనా, ఎక్కడైనా నిరూపించబడ్డాయా?

"మనుషుల్ని చంపి, మతాన్ని రక్షించడంకంటే - మతాన్ని చంపి మనుషుల్ని రక్షించడమే మేలు" అని అన్నాడు బుద్ధుడు. ఆమాటను ఇప్పటి జనం గుర్తుంచుకోవడం లేదు. "హంనే ఘర్ కి సలామతీ కెలియే... ఖుదా కొ ఘర్ సే నికాల్ రఖా హై" అన్నాడొక ఆధునిక ఉరుదూ కవి. (ఇంటి క్షేమం కోసం మేం, దేవుణ్ణి ఇంట్లోంచి బయటికి పంపించాం! అని అర్థం)

ఎవరో ఒక శిల్పి చెక్కిన శిల్పానికి శక్తి ఉంటుందా? ఎవరో ఒక చిత్రకారుడు గీసిన చిత్రానికి శక్తి ఉంటుందా? అని ప్రజలు ప్రశ్నించకుండా ఇవి ఇప్పటివి కావు. అనాది కాలంవి లేక అతి ప్రాచీనమైనవి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ - అని మూఢ విశ్వాసం సడలిపోకుండా చేస్తుం టారు. రాగల తరాలవారు కూడా ఆ విశ్వాసాన్ని కొనసాగిస్తూ ఉండాలని, అదే మన సనాతన సంప్రదాయం, ఆచారం - అని చెపుతూ ఉంటారు. పైగా పాటించకపోతే కీడు కలుగుతుందని భయపెడతారు. అధిక సంఖ్యాకులు ఈ విషయం లోతుగా ఆలోచించారు. 'ఏదో పెద్దలు చెప్పింది పాటిస్తే సరిపోతుంది కదా' - అని అనుకుంటారు. 'ఎందుకు మన మెదడు పాడుచేసుకోవడం'? అని అనుకుంటారు. కానీ, అలా అనుకోవడం వల్లనే వారు తమ మెదళ్ల పాడు చేసుకుంటున్నా రన్న సత్యాన్ని గ్రహించలేకపోతున్నారు. ఎవడి మెదడు వాడు ఉపయోగించుకోకుండా, మరొకరి మెదడు చెప్పినట్టు చేయడం తెలివిగల పనా? ఆ మరొకడి మెదడు బూజు పట్టి ఉంటే- అదే బూజును నువ్వు కొనసాగిస్తున్నట్లే కదా?

అందుకే చూడండి! పూజలు, ఆచారాలు, సంప్రదాయాలు, ప్రార్థనా స్థలాల సందర్శనాలు.... అన్నీ 'ఫార్మా లిటీ'గా మారిపోయాయి. ఎవరికీ దేని మీదా భక్తీ శ్రద్ధా ఉండటం లేదు. అవి ఉన్నట్టు ప్రదర్శించుకునే వారు కొంద రుంటారు. వారైనా ఎందుకుంటారంటే వారి జీవితం ఆ పూజల మీద ఆధారపడి ఉంటుంది - గనక! షాపింగ్ మాల్ వెళ్లామా? కావల్సింది కొనుక్కున్నామా? తిరిగి వచ్చా మా? అన్నట్లు ఈ రోజుల్లో జనం గుడికి వెళ్లామా? గంట కొట్టామా? దక్షిణ సమర్పించుకున్నామా? శఠగోపం పెట్టించుకున్నామా? తీర్థ ప్రసాదాలు తీసుకున్నామా ? వెనక్కి తిరిగొచ్చామా?- అన్నట్లు ఉంటున్నారు. తప్పిస్తే, అలా ఎందుకు చేస్తున్నామని మనసుపెట్టి ఆలోచించడం లేదు. తాతల నుండి వస్తున్న ఆచారం కదా అని సర్దిచెప్పుకుంటూ ఉంటారు. తాతలనాటి జీవనవిధానానికీ, మారిన పరిస్థి తుల్లో ఇప్పటి జీవన విధానానికి అసలు పోలికే లేదన్నది మాత్రం ఆలోచించరు. దీన్నే గొర్రెదాటు పోకడ - అంటారు.

ఈ విశ్వానికి ఏ సృష్టికర్త లేదు. అది 13.77 బిలియన్ (పదమూడు వందల డెబ్బయి ఏడు కోట్ల) సంవ త్సరాల క్రితం ఒక మహా విస్ఫోటనంతో దానికి అదే ఆవిర్భవించింది! ఈ విశ్వ ఆవిర్భావ సిద్ధాంతాన్ని ప్రపంచ శాస్త్ర వేత్తలంతా రుజువులతో బలపరిచారు. ఈ వాస్తవాన్ని విశ్వసించకుండా కల్పించుకున్న అతీతశక్తులకు దాసో హమ నడం అవసరమా? నిజాన్ని అర్థం చేసుకుని, దాన్ని స్వీకరించే స్థాయి మనుషులకు ఎప్పుడొస్తుందీ? భౌతికంగా పుట్టి, భౌతికంగా జీవించి, భౌతికంగానే తనువు చాలించే మనిషికి కల్పించుకున్న మతలు, కృత్రిమంగా ఏర్పరుచు కున్న కులాలు ఇంకా అవసరమా! వాటికి అతీతంగా ఎదిగి సత్యాన్ని గుర్తించి మనుగడ సాగించనవసరం లేదా?

మేధస్సుకు-నాస్తికత్వానికీ మధ్య గల సంబంధం మీద కొందరు పరిశోధకులు దృష్టి సారించారు. విలువైన ఫలితాల్ని వెల్లడించారు. మేధావుల్లో ఎక్కువమంది నాస్తికులు కావడానికి అవకాశాలున్నాయని యునైటెడ్ కింగ్ డమ్ లో జరిగిన పరిశోధనలు చెపుతున్నాయి. మేధావుల్లో ప్రశ్నించే మనస్తత్వం ఉండడం వల్ల నాస్తికత్వ - వ్యక్తిత్వం ఏర్పడుతుందని అంటున్నారు. బ్రిటన్‌లోని అల్‌స్టర్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రిచర్డ్ లిన్ (UNIVERSITY OF ULSTER : RICHARD LYNN(1930 - 2023) U.K) అతని పరిశోధకుల బృందం ఈ అంశంపై పరిశోధనలు చేసింది. ఫలితాలను వారు 'ఇంటిలిజెన్స్' అనే ఇంటర్నేషనల్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించారు. మనిషి మెదడుకూ నాస్తికత్వానికిగల సున్నితమైన బంధాన్ని పరిశోధకులు ఒడిసి పట్టుకున్నారు. ఈ పరిశోధకులు చెప్పింది ఏమిటంటే - మామూలు మనుషులతో పోలిస్తే మేధావుల్లో, ఆలోచనాపరుల్లో, పరిశోధకుల్లో 'ఐక్యూ' ఎక్కువగా ఉంటుంది. ఐక్యూ - ఎక్కువగా ఉన్న వారు ప్రశ్నలు ఎక్కువగా సంధిస్తారు.

ప్రశ్నించగలవారు విశ్వాసాలకు దూరంగా ఉంటారు. పైగా, అంధవిశ్వాసాల్ని తీవ్రంగా నిరసిస్తారు. రాయల్ సొసయిటీ నిర్వహించిన సర్వే ఫలితాలను ఆధారం చేసుకుని, ప్రొఫెసర్ రిచర్డ్ లిన్ పరిశోధకుల బృందం ఈ విశ్లేషణలు చేసింది. ప్రొఫెసర్ లిన్ తనకుతాను సైంటిఫిక్ రేసిస్ట్‌గా ప్రకటించుకున్నాడు. ఈ సర్వేలో 68.5 శాతం మంది ప్రజలు తాము అస్తికులమని చెప్పుకున్నారు. కానీ,





అందులో దేవుణ్ణి గట్టిగా నమ్ముతున్న వారు కేవలం 3.3 శాతమే! ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న బాలబాలికలందరూ ఆస్తికులే. కానీ, వారు యవ్వన దశలోకి వచ్చాక - అంటే తెలివి తేటలు కాస్త పెరిగాక దైవ భావనపై సందేహం వెలిబుచ్చుతూ ఉంటారు. ప్రగతి పథాన నడుస్తున్న 137 ప్రపంచ దేశాల్లో మత విశ్వాసం సన్నగిల్లుతున్నట్టువారు వారి అధ్యయనంలో తేల్చారు. ఆ దేశాల్లోని సగటు మనుషుల్లో మేధోస్థాయి పెరగడమే ఇందుకు కారణమని, ప్రొఫెసర్ రిచర్డ్‌లిన్ ప్రకటించాడు. ఈయన మరొక విషయం కూడా స్పష్టం చేశాడు. సంస్కృతి, సంప్రదాయమనే- అంధ విశ్వాసాల్లో మునిగిపోయి, బయటి ప్రపంచాన్ని చూడలేక, నూతిలో కప్పల్లా జీవించే వారు కొందరుంటారనీ, వారిలో ప్రశ్నలుండవని కాదుగానీ, వారు వాటిని లోపలే అణిచిపెట్టుకుని, తమను తాము మోసం చేసుకుంటూ - ప్రశాంతంగా బతుకుతున్నామని ఆత్మద్రోహం చేసుకుంటూ ఉంటారనీ.. అంటాడు.

అయితే ప్రొ॥లిన్ బృందం చేసిన పరిశోధనలను గోర్డాన్ లించ్ అనే మరో ప్రొఫెసర్ విమర్శించాడు. ఈయన లండన్ బర్క్‌బెక్ కళాశాలకు చెందిన వాడు. ఆయన చెప్పేది ఏమంటే - ఇలాంటి పరిశోధనలకు సామాజిక, ఆర్థిక, చారిత్రక ప్రభావాలనెన్నింటినో పరిగణించాల్సి ఉంటుందనీ - ఆ పని ఈ ప్రొ॥లిన్ పరిశోధక బందం సరిగా చేయలేదని ఆరోపించాడు. ఈయన అంటున్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. ఆ దిశలో కూడా పరిశోధనలు జరగాల్సి ఉంది.

ఏదిఏమైనా, ఎవరి నేపథ్యం ఎలాంటిదైనా .. దైవ విశ్వాసానికీ, ప్రశ్నించేతత్వానికీ సంబంధం ఉందన్న ప్రొ॥ రిచర్డ్ లిన్ బృందం పరిశోధనల్ని కొట్టి పారెయ్యలేం - ఎందుకంటే, వారు సాధించిన ఫలితాల్లో నిజం ఉంది. వారు చెప్పిన విషయాలు మనం నిత్యజీవితంలో - మనచుట్టూ ఉన్నవారిలో కూడా చూస్తున్నాం. బాల్యం, యవ్వనం, మధ్య వయసు, వద్ధాప్యం- దశలలో అభిప్రాయాలు ఆలోచనా విధానం మారుతూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఆలోచన పెరిగి, వివేకవంతులవుతున్న కొద్దీ ప్రతి విషయాన్ని ప్రశ్నించి నిగ్గుతేల్చుకునే లక్షణం పెరుగుతూ వస్తున్న విషయం, మన పరిశీలనలో మనకు కనిపిస్తున్నదే!

ఇంతదాకా సాధించిన విజయాలన్నీ మనిషి తన స్వశక్తితో సాధించుకున్నవేనన్నది ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ ఉండాలి. అంధవిశ్వాసాల్ని అంతం చేసుకుంటూ, మనిషి తనను తాను స్థిరపరుచుకునే అవసరం ఇప్పుడు అత్యవసరంగా ఉంది. మనిషే మనిషి విలువను ఎప్పుడూ దిగజార్చుకోగూడదు. ఉబికివస్తున్న ప్రశ్నల గొంతుల్ని తొక్కిపెట్టకూడదు. సమాజంలో జీవితాలు దుర్భరమైపోతుంటే, జనం గొంతెత్త లేని నిస్సహాయతలో మిగిలి పోగూడదు. శక్తిని కూడగట్టుకుని-మనిషి ఎప్పుడూ దేనికీ బలహీనుడు కాడు - అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా ఉంది. -

మానవ జీవితాలన్నీ నదులైతే,
మానవవాదం - ఒక మహా సముద్రం!

సముద్రంలో ప్రవేశించడానికి ముందు నది భయంతో వణికిపోతుంది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసు కుంటుంది. తను దాటి వచ్చిన పర్వతాలూ, మైదానాలు, అడవులూ, గ్రామాలు కనిపిస్తాయి. ముందుకు చూస్తే అనం తమైన సముద్రం కండ్ల ముందుంటుంది. ఇంకొంచెం ముందుకుపోతే, ఇక అంతే- సముద్రంలో భాగమై పోవడమే. తప్పదు-వెనక్కి వెళ్లే అవకాశం కూడా ఉండదు. నదులు తమను తాము త్యాగం చేసుకోవాల్సిందే! కుల, మతాల, ప్రాంతీయ, జాతుల అస్తిత్వాన్ని కోల్పోవాల్సిందే! ఒక్కసారి మానవత్వపు సముద్రంలో కలిసిపోగానే భయం ఎగిరిపోతుంది సంకోచాలన్నీ ఇగిరిపోతాయి. ఆచార వ్యవహారాలన్నీ కరిగిపోతాయ్- సమానత్వం ఒక వైజ్ఞానిక భావన! ఏ నది ఏ దిశ నుండి వచ్చి కలుస్తే మాత్రం ఏమిటీ? హ్యూమన్ డిఎన్‌ఎ-అంతా ఒక్కటైనప్పుడూ? కంటికి కనిపించని డిఎన్ఏ-ఒక మహా సముద్రం. మానవ జాతి నదులన్నీ మానవత్వపు సంద్రంలో కలవక తప్పదు -

సముద్రమంటే సత్యం ! సముద్రమంటే జ్ఞానం!!
మానవ జీవితాలన్నీ నదులైతే,
మానవవాదం ఒక మహా సముద్రం -

ఇలా సింబాలిక్‌గా కాకుండా, నేరుగా సూటిగా చెప్పాడు ఉరుదూ కవి జఫర్ ఆజాద్

"జబ్ తక్ కరేగా యాద్ ఉస్ నాఖుదా కొ
ఆఖిర్ కబ్ తక్ దేఖేగా ఏ తస్ వీరే
ఇంతెజార్ మె ఎ జిందగీ బర్‌బాద్ మత్‌కర్
తోడ్ దే సభీ ఉస్కే ఇష్క్‌కి జంజీరే-'
(ఇంకా ఎంతకాలం దైవ విశ్వాసపు జ్ఞాపకాల్లో బతుకు నాశనం చేసుకుంటావూ
అతనితో ఉన్న అన్ని బంధనాల్ని తెంపేసుకో)

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.

> ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న బాలబాలికలందరూ ఆస్తికులే. కానీ, వారు యవ్వన దశలోకి వచ్చాక - అంటే తెలివి తేటలు కాస్త పెరిగాక దైవ భావనపై సందేహం వెలిబుచ్చుతూ ఉంటారు. ప్రగతి పథాన నడుస్తున్న 137 ప్రపంచ దేశాల్లో మత విశ్వాసం సన్నగిల్లుతున్నట్టువారు వారి అధ్యయనంలో తేల్చారు. ఆ దేశాల్లోని సగటు మనుషుల్లో మేధోస్థాయి పెరగడమే ఇందుకు కారణమని, ప్రొఫెసర్ రిచర్డ్‌లిన్ ప్రకటించాడు. ఈయన మరొక విషయం కూడా స్పష్టం చేశాడు. సంస్కృతి, సంప్రదాయమనే- అంధ విశ్వాసాల్లో మునిగిపోయి, బయటి ప్రపంచాన్ని చూడలేక, నూతిలో కప్పల్లా జీవించే వారు కొందరుంటారనీ, వారిలో ప్రశ్నలుండ వని కాదుగానీ, వారు వాటిని లోపలే అణిచిపెట్టు కుని, తమను తాము మోసం చేసుకుంటూ - ప్రశాంతంగా బతుకుతున్నామని ఆత్మద్రోహం చేసుకుంటూ ఉంటారనీ.. అంటాడు.

మెయిల్ @ నవతెలంగాణ

నిండు ప్రయాణికులతో ఆకాశంలో ఎగురుతున్న విమానాన్ని సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన బాధ్యత విమాన పైలెట్‌దే అయినా దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత గ్రౌండ్ కంట్రోల్ ఇంజినీర్లదే.అలాగే కిక్కిరిసిన ప్రయాణికులతో గమ్యాన్ని చేరుకుంటున్న ట్రెయిన్‌ని సురక్షితంగా స్టేషన్‌కి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్‌దే అయినా సరైన పట్టాల మార్గాన్ని నిర్దేశించాల్సిన బాధ్యత స్టేషన్ మాస్టర్‌పైనే ఉంటుంది. ఈ రెండు సందర్భాల్లోనూ మార్గదర్శనం చేయాల్సిన అధికారులు ఏమైనా పొరపాట్లు చేసినా, లేదా అలసత్వం వహించినా, జరిగే పరిణామాల, ఫలితాలు అతి దారుణంగా వుంటాయి.చరిత్రలోనే ఇది తిరుగులేని సత్యం. ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే ప్రభుత్వంలో పాలకులు, అధికారుల బాధ్యత సమన్వయం అలాగే సహకారంతో కూడుకున్నది. సర్కార్‌ను నడిపేవారు సరిగ్గా లేకపోతే అధికారులు కూడా బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో రాజకీయంగా చూస్తే చాలా ఆసక్తికరమైన పరిణామాలు

## అధికారమా..ఆలోచించు!

చోటుచేసుకున్నాయి. పదేండ్లుగా పాలన సాగించిన వారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారి ప్రభుత్వంలోనే పనిచేసిన ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు ఆ అవినీతి మరకలంటించుకున్నారు. ఒక్కోసారి పాలకుల అహంకార ధోరణికి కూడా అధికారులు విషమ పరిస్థితులను ఎదుర్కొనే వరకు తీసుకెళ్తారు అటువంటి పరిస్థితుల్లో అధికారుల కర్తవ్యమేమిటి? ఈ ప్రశ్నకు ప్రజల ఐఏఎస్‌గా పేరుపొందిన ఎస్.ఆర్.శంకరన్ జీవితంలో జరిగిన ఒక సంఘటన సమాధానమిస్తుంది. కర్తవ్యాన్ని భోదిస్తుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శంకరన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న రోజుల్లో దళితులు,పేదవర్గాల ఉన్నతికి నిరంతరం శ్రమించాడు. ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్యం, వెట్టిచాకిరీ బలంగా ఉండేది. ఈ వ్యవస్థపై ఉక్కుపాదం మోపాడు శంకరన్. అప్పటికే అమలు పరచబడ్డ The Bonded Labour System (Abolition) Act-1976 గురించి పీడిత వర్గాల ప్రజల అవగాహన కల్పించాడు. వెట్టిచాకిరీ చేయవద్దని పిలుపునిచ్చాడు. వారిని ఆ వైపు ముందుకు సాగేలా ధైర్యాన్నిచ్చాడు. సంఘంలోని ఉన్నత వర్గాలకు ఇది మింగుడు పడలేదు. ఫలితంగా వారంతా ఉమ్మడిగా ఈవిషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి దఅష్టికి తీసుకువెళ్లారు. రాజకీయ కోణంలో ఈ విషయాన్ని పరిశీలించిన అప్పటి ముఖ్యమంత్రి శంకరన్‌ను తీవ్రంగా మందలించాడు. దీంతో ఆయన విధానంతో విభేదించిన శంకరన్ చట్టం అమలు విషయంలో తాను రాజీపడేది లేదని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. అంతటితో ఆగక దీర్ఘకాలం సెలవు తీసుకున్నాడు. అదే సమయంలో ఆయన నీతి,నిజాయితీ, నిబద్ధతను గుర్తించిన త్రిపుర ముఖ్యమంత్రి శంకరన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సాదరంగా ఆహ్వానించాడు. అందుకు సమ్మతించిన శంకరన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విధుల్లో చేరి ఆరేండ్లపాటు తన బాధ్యతలని సక్రమంగా నిర్వహించాడు. త్రిపుర ప్రజల మన్ననలనందుకున్నాడు. ఇనిన దశాబ్దాల తర్వాత కూడా ఆ రాష్ట్రంలో శంకరన్ గురించి తలచుకుంటున్నారంటే ఆయన పేదలకు చేసిన సేవ. అందుకే ఆయన పేదల ఐఏఎస్‌గా పేరుగాంచారు.

ఇక చర్చిస్తున్న విషయానికొస్తే కొద్దిమంది ఉన్నతాధికారులు (అందరూ కాదు) ప్రభుత్వ నిర్వహణలో తమ పాత్ర ఔన్నత్యాన్ని, తమ విద్యార్హతల గొప్పదనాన్ని మరిచిపోయి వివిధ కారణాల వల్ల పాలకులకు సరైన మార్గదర్శనం చేయలేక అభాసు పాలవుతున్నారు.పైన చెప్పుకున్నట్టు తర్వాత సంభవించే పరిణామాలకు బాధ్యులవుతూ చట్టపరమైన సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. అంతేకాదు, పరిస్థితులు ప్రతికూలించనప్పుడు "పాలకుల ఒత్తిళ్ల ప్రభావం వల్ల సరైన మార్గదర్శనం చేయలేకపోయామని" సంజాయిషీ ఇచ్చుకొంటున్నారు. మరికొన్ని సందర్భాల్లోనైతే తమది ఏమాత్రం తప్పు లేదని, తప్పంతా ఏలినవారిదేనని వాదిస్తున్నారు. ఇది ఎంతమాత్రం సమర్థనీయంకాదు. ఎందుకంటే ఒత్తిళ్లను కూడా తట్టుకొని, తప్పులు లేకుండా, సమర్థవంతంగా పనిచేస్తేనే కదా ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఒకవేళ పాలకులు మొండిగా మౌఖిక అదేశాలిస్తే వాటిని పాటించాల్సిన అవసరం లేదు. లేదంటే లిఖిత పూర్వక అదేశాలను కోరవచ్చు. అప్పుడు ఫలితాలకు ప్రధాన బాధ్యత అదేశాలిచ్చిన పాలకులదే. ఈ విధానం దేశానికి కూడా ఎంతో ప్రయోజనకరం.అందుకే శంకరన్‌లాంటి ఐఏఎస్‌ల్లా ముక్కుసూటిగా నడవాలి. ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలి.

- బసవరాజు నరేందర్‌రావు, 9908516549

# 'యూజీసీ' ప్రతిపాదనలు - విద్య కాషాయీకరణకు అడుగులు!

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విశ్వవిద్యాలయాలు, కళాశాలలో ఉపాధ్యాయులు అకాడమిక్ సిబ్బంది నియామకాలు, ప్రమోషన్స్ కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ పేరుతో యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు-2025 పేరుతో జనవరి 6న ఒక డ్రాఫ్ట్‌ను విడుదల చేసింది. దీనిపై ఫిబ్రవరి 5నాటికి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుని నూతన మారదర్శకాలను తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ ముసాయిదాలోని యూజీసీ ప్రతిపాదనల్ని పరిశీలిస్తే రాజ్యాంగ విలువల్ని బలహీనపరిచే విధంగా ఉన్నాయి. భారతదేశ ఉన్నత విద్యారంగంలో ఇవి ప్రమాదకర సంకేతాలుగా కనిపిస్తున్నాయి. అంతేకాదు, ఫెడరలిజం, బహుళత్వం, విద్యా సమగ్రతలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. విద్యను మరింత కేంద్రీకరణ, కార్పొరేటీకరణ చేసే దిశగా బీజేపీ సర్కార్ విధానాల్ని స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలు వీసీల నియామకంపై గవర్నర్లతో విభేదాలున్నాయి. ఇప్పుడు సవరించిన నిబంధనలతో వీసీల ఎంపిక ఛాన్సలర్‌గా ఉన్న రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాల్ని అందిస్తున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తి ఖూనీ అవడానికి, తమ భావజాల వ్యక్తులను నియమించుకోవడానికి దోహదం చేసే అవకాశాలున్నాయి. ఫెడరలిజం ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించడమే కాదు, విద్యలో రాష్ట్రాల హక్కులను, స్వయం ప్రతిపత్తిని అణిచేసే విధంగా ఉన్నాయి.పూర్తిగా కేంద్రం చెప్పుచేతల్లో ఉండి నిర్ణయాధికారం చేసే ప్రతిపాదనలు సిద్ధం కాబోతున్నాయి!

భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య యూజీసీ నిబంధనల ద్వారా కేంద్రం రాష్ట్రాల హక్కులను లాక్కొంటుంది. నూతన జాతీయ విద్యావిధానం-2020ని అమలు చేయడం ద్వారా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న రాష్ట్రాల్లోనూ ఇది బలవంతంగా అమలు చేసే కుట్రక్కూడా తెరలేపుతుంది. ఇప్పటికే తమిళనాడు, కర్నాటక, కేరళ లాంటి రాష్ట్రాలు ఎన్ఈపిని అమలు చేయకుండా రాష్ట్ర విద్యావిధానంతో ముందుకు సాగుతున్నాయి. ఈ నిబంధనల పేరుతో విద్యా సంస్థలను, నియామకాలను గ్రేడింగ్‌చేసే విధానాన్ని ముందుకు తీసుకొస్తుంది. ఎన్ఈపీకి లింక్‌చేసి రాష్ట్రాలను వారి ప్రాంతీయ



టి.నాగరాజు
9490098292

ప్రాధాన్యతలు, భాషాహక్కులు, విద్యాతత్వాలకు విరుద్ధమైన విధానాలను అచరించేలా యూజీసీ బలవంతం చేస్తుంది. ఇది సమాఖ్య సూత్రాలను తిలోదకాలిచ్చే విధానాలకు పూనుకుంటుంది. ఎస్ఈపి అమలులో భాగంగా కేంద్రం తీసుకున్న నాలుగేండ్ల డిగ్రీ కార్యక్రమం అమలు చేయడానికి తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాలు నిరాకరిస్తున్నాయి. ఎందుకంటే ఈ విధానం ద్వారా అందరికీ సరిపోయే సమాన విద్యను అందించేందుకు సాధ్యం కాదు. మనదేశంలో విభిన్న సామాజిక, రాజకీయ, భాషా, సాంస్కృతిక సందర్భాలు ఒక్కటిగా లేవు. అందుకే ఇది విద్యను బలవంతంగా కేంద్రీకరించి, వారు తీసుకొస్తున్న విధానాలను రాష్ట్రాలపై రుద్దడమనేది ఈ నిబంధనల్లో ఉంది. ఇది ఉన్నత విద్యనుండి పేదలను దూరంచేసే కుట్ర తప్ప వేరేకాదు. అంతేకాదు, విద్యా కేంద్రీకరణ వల్ల కేంద్రం పెత్తనం పెరిగి అసమానతలకు దారితీసే అవకాశమూ లేకపోలేదు.

### ముసాయిదాలో స్పష్టతలేని అంశాలు

మరోపక్క విద్యను మరింత కార్పొరేటీకరణ చేసేందుకు పరిశ్రమల నుండి నిపుణులను, ప్రభుత్వరంగ అనుభవజ్ఞులను వైస్ ఛాన్సలర్స్‌గా తీసుకురావాలనే ప్రతిపాదన ఉన్నతవిద్యలో ప్రమాదకరమైన కార్పోరేటీకరణను సూచిస్తుంది. ఈ నిబంధన విద్యారంగంలో కార్పోరేట్ సంస్కృతిని పరిచయం చేసి అకాడమిక్ అర్హత పరిశోధన అంశాల ప్రచురణ, భోదన అనుభవం లాంటి అంశాలకు ఎలాంటి క్రెడిట్ ఇవ్వదు. పరిశోధనల నుండి ప్రభుత్వం తన భాధ్యతలను ఉపసంహరించుకుని "ఏంజెల్ లేదా వెంచర్ ఫండ్స్" పేరుతో వివిధ ప్రయివేటు, కార్పోరేట్ వ్యక్తులకు విద్యలోకి మార్గం సుగమం చేస్తుంది. ఇది మొత్తం విద్యా వ్యవస్థను





మార్కెట్‌మయం చేస్తుంది. అసలు "ఏంజెల్ లేదా వెంచర్ ఫండ్స్" అంటే ఏమిటి అనేది కూడా ఈ ముసాయిదాలో స్పష్టత లేదు. ఉపాధ్యాయులను రిక్రూట్ చేసే క్రమంలో రిజర్వేషన్ల గురించి కూడా ఈ ముసాయిదాలో కనీస ప్రస్తావన లేదు. ఈ నిర్ణయాలతో "ఆధునీకరణ" ముసుగులో యూజీసీ విద్యాసంస్థల పగ్గాలను టెక్నో క్రాట్లు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ చేయడానికి ఈ ప్రతిపాదనలు పూనుకుంటాయి.ఈ నిబంధనల్లో "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్" (ఐకెఎస్)ను ప్రమోట్ చేయాలనే పేరుతో విద్యలో సంఘ్‌పరివార్, సంస్కృతి ఆధిపత్యాన్ని అమలుచేసే కుట్ర దీనిలో దాగి ఉంది.

### పెరగనున్న అసమానతలు

ఈ నిబంధనల్లో విద్యాసంస్థలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల నియామకాల్లో రిజర్వేషన్స్ గురించి ప్రస్తావన లేదు. నేడు విద్యారంగంలో పెరుగుతున్న ప్రయివేటీకరణ మూలంగా అట్టడుగు వర్గాలకు విద్య అందుబాటులో ఉండటం లేదు. వారికి విద్యనందించేందుకు సంస్కరణలుండాలి కానీ వారిని మరింత దూరం చేసే విధంగా ఈ నిబంధనలున్నాయి. ఐఐటి వంటి సంస్థల్లో పెరుగుతున్న ఆత్మహత్యలు, కుల ఆధారిత వివక్ష, ఆర్థికంగా బలహీన వర్గాలు, వైకల్యాలున్న విద్యార్థులను చేర్చుకునే నిబంధనలున్నప్పటికీ అమలు కావడం లేదు. నియామకాలు, ప్రవేశాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులను వ్యవస్థాగతంగా మినహాయిస్తూ ఈ ఖాళీలను భర్తీ చేయకుండా వదిలేస్తున్నారు. యూజీసీ ప్రతిపాదించిన నిబంధనల్లో ఈ అంశానికి సంబంధించి ప్రమోషన్ల విషయంలో క్లాజ్ 38లో భోదన, పరిశోధనపై ప్రత్యక్ష సంబంధం లేని కార్యకలాపాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. పదోన్నతుల్లో రిజర్వేషన్లు లేకుండా విస్మరిస్తూ విద్యారంగంలో సవరణ అధిపత్యాన్ని కొనసాగిస్తుంది. ఇప్పటికే అడ్మిషన్లు, నియామకాలు, విద్యార్థుల సంక్షేమంలో కులవివక్ష లేకుండా జవాబుదారీతనం ఉండేలా ప్రతిపాదనలు చేయడంలో యూజీసీ విఫలమైంది. విద్యాసంస్థల్లో రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యలాంటి ఘటనలు జరగకుండా, చర్యలు తీసుకోకుండా, సమస్యలు పరిష్కరించడానికి బదులుగా పరిశోధన ప్రాధాన్యతలను నిర్లక్ష్యం చేస్తున్నది. పైగా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులను, ఉద్యోగాలకు సాంకేతిక వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగుపరచాలనే పేరుతో కార్పోరేట్ ప్రపంచానికి సిద్ధం చేయడానికి "కార్పొరేట్ ఫినిషింగ్ స్కూల్" నమూనాను రూపొందిస్తున్నది. ఇది మరింత అసమానతలను పెంచి ఇలాగే కొనసాగేలా చేస్తుంది. ఇది పనిభారం పెంచడానికి, ఉద్యోగాలను తగ్గించే ఒక ప్రమాదకరమైన వ్యూహానికీ తోడ్పడుతుంది.

### విద్య రాష్ట్ర జాబితాలోనే ఉండాలి

కేంద్రం ఇప్పటికే జాతీయ నూతన విద్యావిధానం -2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నది. విద్య కేంద్రీకరణ, కార్పోరేటికరణ, వ్యాపారీకరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తున్నది. ఈ విద్యావిధానానికి సంబంధించి రూపకల్పన విషయంలో నియంత్రణ అవసరం. అలాగే రాష్ట్రాల జాబితాలోనే విద్య ఉండటమనేది ప్రాధాన్యతగా ముందుకు రావాల్సిన అంశం. కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు, కేరళ రాష్ట్రాలు విద్యపై చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం. ఇదే సందర్భంలో ఈ రాష్ట్రాలపై గవర్నర్లతో విద్యావ్యవస్థపై ఎంతదాడి జరుగుతుందో చూస్తున్నాము. వాస్తవానికి రాష్ట్రాలు తమ ప్రత్యేక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థికాంశాలకు అనుగుణంగా విద్యావిధానాలు రూపొందించుకోవాలనే ప్రాముఖ్యతను రాష్ట్రాలు నొక్కిచెబుతున్నాయి. యూజీసీ ముసాయిదా పేరుతో తీసుకుంటున్న ఈ చర్యలు పరిపాలనపరమైన సమస్య కాదు, ఇది భారత రాజ్యాంగ నిర్మాణంపై దాడిగా చూడాలి. ఇప్పటికే రాష్ట్రాలు విద్యలో తమ హక్కులు తిరిగిపొందేందుకు, విద్యలో స్వయం నిర్ణయాధికారం, విద్యా స్వతంత్రతను కోరుకుంటు న్నాయి. భారతదేశంలో విశ్వవిద్యాలయాలు సైద్ధాంతిక నియంత్రణ, కార్పోరేట్ శక్తులకు లాభదాయక సాధనాలుగా, హిందూత్వ ప్రచార సాధనాలుగా మారకుండా ఉద్యమించాలి. ఉన్నత విద్యను కాపాడుకునేందుకు విద్యావేత్తలు, విద్యార్థులు యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరమైతే ఉన్నది.


> ఇప్పటికే అడ్మిషన్లు, నియామకాలు, విద్యార్థుల సంక్షేమంలో కులవివక్ష లేకుండా జవాబుదారీతనం ఉండేలా ప్రతిపాదనలు చేయడంలో యూజీసీ విఫలమైంది. విద్యాసంస్థల్లో రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యలాంటి ఘటనలు జరగకుండా, చర్యలు తీసుకోకుండా, సమస్యలు పరిష్కరించడానికి బదులుగా పరిశోధన ప్రాధాన్యతలను నిర్లక్ష్యం చేస్తున్నది. పైగా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులను, ఉద్యోగాలకు సాంకేతిక వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగుపరచాలనే పేరుతో కార్పోరేట్ ప్రపంచానికి సిద్ధం చేయడానికి "కార్పొరేట్ ఫినిషింగ్ స్కూల్" నమూనాను రూపొందిస్తున్నది. ఇది మరింత అసమానతలను పెంచి ఇలాగే కొనసాగేలా చేస్తుంది. ఇది పనిభారం పెంచడానికి, ఉద్యోగాలను తగ్గించే ఒక ప్రమాదకరమైన వ్యూహానికీ తోడ్పడుతుంది.

# బాలికా ఆత్మరక్షణ విద్యకు బాలారిష్టాలు

## అమలుకు నోచని రాణి లక్ష్మిబాయ్ ఆత్మరక్షా ప్రశిక్షణ్

- అమలుకాని సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం
- 2025 ఫిబ్రవరితో ముగుస్తున్న శిక్షణా కాలం

### ఆరంభానికి ముందే అవాంతరాలు



5748 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

**నవతెలంగాణ - రామగుండం**

కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ సమగ్రశిక్ష పథకం కింద ప్రవేశపెట్టిన 'రాణి లక్ష్మిబాయ్ ఆత్మరక్షా ప్రశిక్షణ్'కు ఆరంభంలోనే అవాంతరాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేలా ఆత్మరక్షణ విద్య పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనికి సంబంధించిన సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ డీఈవోలకు ప్రొసీడింగ్స్ పంపించింది. విద్యాశాఖ నుంచి స్కూల్ జనరల్ ఫండ్ నిధులు బదిలీ అయ్యి ప్రధానోపాధ్యాయుల ద్వారా చెక్కుల రూపంలో కరాటే శిక్షకులకు చెల్లించేలా నిబంధనలు రూపొందించారు. ఈ కరాటే శిక్షణ ఫిబ్రవరి వరకే పూర్తవ్వాల్సి ఉన్నా ఇంతవరకు ప్రారంభించనేలేదు.

2024-25 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. సెప్టెంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మూడు నెలల్లో వారానికి 3 సెషన్ల వారీగా శిక్షణ ఇవ్వాలి. ఇప్పటికే ఈ ఆత్మరక్ష విద్యా శిక్షణ ప్రారంభమై చివరి దశకు చేరుకోవాల్సి ఉన్నా పెద్దపల్లి జిల్లా రామగుండం ఉమ్మడి మండలంలో ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ప్రధానోపాధ్యాయులను దీనిపై వివరణ అడిగితే డీఈవో నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే మొదలు పెట్టాలని చెబుతున్నారు.

**ఆగస్టులోనే ఆదేశాలు..**

రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి గత ఆగస్టులోనే జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రొసీడింగ్స్ అందించారు. అయినా శిక్షణ ప్రారంభించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పు పడుతున్నారు. పెద్దపల్లి జిలాల్లో ఒక్కో పాఠశాలకు రూ.15 వేల చొప్పున 199 పాఠశాలలకు రూ.17.85 లక్షల నిధులు సమగ్ర శిక్ష నుంచి కేటాయింపు జరగాలి. ఈ క్రమంలో ప్రావీణ్యులైన శిక్షకులను ఎంపిక చేసుకొని విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇవ్వాల్సి ఉంది. గత విద్యా సంవత్సరంలో శిక్షణ ఇచ్చిన వారి వివరాలనే ఈసారి జిల్లా విద్యా అధికారి అనుమతి కోసం పంపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేచి చూస్తున్నట్టు తెలుస్తోంది. శిక్షణకు తక్కువ సమయం మిగిలి ఉండటంతో కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారో లేదోననే సందేహం విద్యార్థినుల్లో నెలకొంది.

**కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం..**

రాణి లక్ష్మిబాయ్ ఆత్మరక్షా ప్రశిక్షణ్‌పై ఆదేశాలు ఆలస్యంగా వచ్చాయి. నిధుల మంజూరు కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. గతంలో అర్హులైన శిక్షకులు లేక కరాటే తరగతులు సరిగా నిర్వహించలేదు. అర్హత కలిగిన సరైన శిక్షకులను ఎంపిక చేసుకోవాలని అన్ని పాఠశాలలకూ చెప్పాం.

- మాధవి, జిల్లా విద్యాశాఖ అధికారి

**శిక్షకుల వివరాలు పంపించాం..**

జిల్లా విద్యాశాఖ నుంచి స్ప్రెడ్ షీట్లు అందాయి. కరాటే శిక్షకుల వివరాలు విద్యాశాఖ అధికారికి పంపించాం. అనుమతులు వచ్చిన వెంటనే శిక్షణా తరగతులు ప్రారంభిస్తాం.

- ఏకంబరం ఎంఈవో, అంతర్గాం

## 'తిలక్' సేవలు అమూల్యమైనవి

- నవతెలంగాణ విలేకరికి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు, యాజమాన్యం



**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా కోశాధికారి, శాయంపేట నవతెలంగాణ విలేకరి బాల్నె తిలక్ సేవలు అమూల్యమైనవని, ఆయన మృతి ఫెడరేషన్‌కు, నవతెలంగాణ కుటుంబానికి తీరని లోటని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, నవతెలంగాణ మొఫషియల్ ఇన్‌చార్జి గుత్తా వేణుమాధవ్‌రావు, ఫెడరేషన్ హన్మకొండ, వరంగల్ అధ్యక్షులు టీవీ రాజు, పోడేటి అశోక్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా శాయంపేటలో బాల్నె తిలక్ సంస్మరణ దినం సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. 20 ఏండ్లుగా నవతెలంగాణలో జర్నలిస్టుగా అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేసిన తిలక్ అకాల మరణం తీవ్రంగా కలచివేసిందన్నారు. నవతెలంగాణ అభివృద్ధిలో ఆయన కీలకపాత్ర పోషించారని, ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తిలక్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. తిలక్ కుటుంబానికి నవతెలంగాణ పత్రిక ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

**తిలక్ కుటుంబానికి ఆర్థిక సాయం**

తిలక్ కుటుంబానికి నవతెలంగాణ పత్రిక సిబ్బంది సేకరించిన ఆర్థిక సాయాన్ని మేనేజర్ బి. దేవేందర్‌రావు, మొఫషియల్ ఇన్‌చార్జి గుత్తా వేణుమాధవ్‌రావు, స్టాఫ్ రిపోర్టర్ బొక్కా దయాసాగర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, హన్మకొండ జిల్లా కార్యదర్శి పొలిమెర గోపాల్, ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు జిల్లా విలేకరి పిట్టల మధు, జయశంకర్-భూపాలపల్లి జిల్లా విలేకరి ఎర్రం సతీష్, నర్సంపేట నియోజకవర్గ విలేకరి పోడేటి అశోక్, నవతెలంగాణ సిబ్బంది జె.మహేష్, జి.శ్రీనివాస్, ప్రశాంత్, పాషా, కె. ప్రభాకర్, ఎస్ రంగారావు, జి రాజిరెడ్డితోపాటు తదితర విలేకర్లు పాల్గొన్నారు.

## వృత్తిదారులను ఆదుకునేందుకు కృషి

- బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్
- ఎస్వీకెలో 'రజక వృత్తి ఆధునీకరణ-ఉపాధి కల్పన'పై సదస్సు



**నవతెలంగాణ - ముషీరాబాద్**

తెలంగాణలో వృత్తిదారులందరినీ ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ అధ్యక్షతన 'రజక వృత్తి ఆధునీకరణ, ఉపాధి కల్పన' అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల వృత్తుల ఆధునీకరణ-ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వృత్తులను అభివృద్ధి పరిచి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేయబోతుందని చెప్పారు. చేతివృత్తుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో అభిమానంతో ఉన్నారని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి మాట్లాడుతూ.. రజకుల ఆత్మగౌరవం, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రజక వృత్తులపై జరుగుతున్న కుల వివక్ష, అవమానాలను అరికట్టడానికి తగిన రక్షణ చట్టాలు అవసరమని చెప్పారు. వృత్తుల ఆధునీకరణ, ఉపాధి కల్పనకు తగిన ప్రణాళికలు, బీసీ కమిషన్ ద్వారా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.రజక ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య తీర్మానం ప్రవేశపెడుతూ.. రజక వృత్తిదారులకు రుణాలు అందించాలని, ఉపాధి కల్పనకు మేకనైజ్ లాండ్రీలు ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్ పాత బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి.రమణ, ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.బాలకృష్ణ, సి.మల్లేష్, మరియాల గోపాల్, జ్యోతి ఉపేందర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్.సుభద్ర చిట్యాల మంజుల, పాయిరాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో ఏదైనా సాధించగలం

- స్పిక్ మాకే వ్యవస్థాపకులు డాక్టర్ కిరణ్ సేథ్
- శ్వాస అభ్యాసాన్ని ప్రతి విద్యార్థి వద్దకు ఓ ఉద్యమంలా తీసుకెళ్లాలి
- 'గీతం' విద్యార్థులకు ఉద్బోధన



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ఏకాగ్రతతో సాధన చేస్తే ఎటువంటి లక్ష్యాలనైనా సులువుగా సాధించవచ్చని, మనకు వారసత్వంగా సంక్రమించిన ఉచ్వాస, నిశ్వాస పద్ధతులను రోజువారీ, అంతరాయం లేకుండా ఆచరించాలని స్పిక్ మాకే వ్యవస్థాపకులు, ఐఐటీ ఢిల్లీ పూర్వ ఆచార్యులు డాక్టర్ కిరణ్ సేథ్ గీతం విద్యార్థులకు ఉద్బోధించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'వారసత్వ ప్రతిధ్వనులు'పై గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని గీతం యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆధునిక అభ్యాస, పరిశోధనా పద్ధతులను ఏకీకృతం చేస్తూ పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన జ్ఞాన సంపదను అర్థం చేసుకోవడం, విలువైనదిగా భావించడం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాశ్చాత్య పరిశోధనా పద్ధతుల పట్ల సమతుల్య దృక్పథం ప్రాముఖ్యతను వివరిస్తూ, మన దేశం ప్రపంచానికి అందించే లోతైన వారసత్వాన్ని గుర్తిస్తూనే, పశ్చిమ దేశాల్లోని ఉత్తమమైన వాటిని నేర్చుకోవాలని సూచించారు. మన వారసత్వం ఔచిత్యాన్ని గురించి ఆలోచించడానికి విద్యార్థులు సమయాన్ని కేటాయించాలని, సాంస్కృతిక మూలాల నుంచి విడిపోవడానికి దారితీసే ఆచారాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న ఈ ప్రపంచంలో, డాక్టర్ సేథ్ ఏకాగ్రత, బుద్ధిని పెంపొందించడానికి ఆచరణాత్మక శ్వాస వ్యాయామాలను (ఉచ్వాస, నిశ్వాసాలు) సాధన చేయించారు. కళల ద్వారా లోతుగా ప్రభావితమైన ఐన్ స్టీన్, స్వామి వివేకానంద, రామానుజం వంటి విజయవంతమైన వ్యక్తుల ఉదాహరణలను ఉటంకిస్తూ, డాక్టర్ సేథ్ శాస్త్రీయ సంగీతం, అభిజ్ఞా వికాసం మధ్య సమాంతరాలను కూడా చూపించారు. ఈ శ్వాస అభ్యాసాన్ని దేశంలోని ప్రతి విద్యార్థి వద్దకు ఓ ఉద్యమంలా తీసుకెళ్లాలని సూచించారు. తొలుత గీతం యూనివర్సిటీ (హైదరాబాద్) అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీఆర్ శాస్త్రి తదితరులు డాక్టర్ కిరణ్ సేథ్‌ను స్వాగతించి సత్కరించారు.

**ఆకట్టుకున్న తోలుబొమ్మలాట**

స్పిక్ మాకే సౌజన్యంతో గురువారం నిర్వహించిన 'లెదర్ పప్పెట్రీ థియేటర్' (తోలు బొమ్మలాట) గీతం విద్యార్థులను విశేషంగా ఆకర్షించి, వారిలో నూతనోత్తేజాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లాలోని నిమ్మలకుంటకు చెందిన సింధే హనుమంతరావు నేతృత్వంలోని కళాకారుల బృందం ఈ సంప్రదాయ ప్రదర్శనను గణేశుని ప్రార్థనతో ఆరంభించి, రామాయణంలోని సుందరకాండను ప్రదర్శించింది. ఈ ఆకర్షణీయమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

- చెరువుల ఆక్రమణలు పరిశీలన
- ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం



**నవతెలంగాణ-శంషాబాద్**

చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లవానికుంట, ధర్మోజికుంటలో ఇటీవల అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు ఇటీవల ఆ చెరువులను సందర్శించారు. అయినప్పటికీ అక్రమ నిర్మాణాలు ఆగకపోవడంతో మళ్లీ మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన హైడ్రా కమిషనర్ గురువారం ఆక్రమణలు జరిగిన ఆ రెండు చెరువులను స్వయంగా పరిశీలించారు. చెరువులో నిర్మిస్తున్న అక్రమ ప్రహరీ గోడలు, ఇతర నిర్మాణాలను గురించి స్థానిక అధికారులను అడిగి వివరాలు సేకరించారు. 111 జీవో పరిధిలోని చెరువులు కుంటల్లో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పరిశీలించిన వారిలో ఆయనతోపాటు ఇరిగేషన్ అధికారి మౌనిక, ఆర్ఐ కృష్ణ, తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి నేపథ్యంలో 14న ప్రజావాణి ఉండదు : దివ్య

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 14(మంగళవారం)న ప్రజావాణి కార్యక్రమం ఉండదని ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ దివ్య ప్రకటించారు. గురువారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 17న శుక్రవారం యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం అర్జీదారులెవ్వరు కూడా మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌కు రావొద్దని సూచించారు. శుక్రవారం తమ అర్జీలతో హాజరుకావొచ్చునని తెలిపారు.

## ముంచుకొస్తున్న ఆహార కొరత..?

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల ప్రభావంపై మృత్యుంజయ్, రవిచంద్రన్‌లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక అంశాలు వెల్లడించారు.

**ముందస్తు అంచనాలు కష్టమే..**

"మనుషుల మాదిరిగానే చేపలు కూడా చల్లని నీటికి ప్రాధాన్యం ఇస్తాయి. సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ అవి తీరం నుంచి దూరంగా వెళ్లిపోతాయి. ఈ పరిణామం చేపల వేటపై, దానిపై ఆధారపడిన వారిపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది" అని రవిచంద్రన్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల్లో అస్థిరత కారణంగా వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. తక్కువ విస్తీర్ణంలో, స్వల్ప వ్యవధిలోనే అనేక వాతావరణ సంఘటనలు ఏర్పడుతున్నాయన్నారు. భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గుతుందన్న ఆయన.. భారత్, చైనా దేశాల్లో కోట్లాది మందికి ఇది ఆందోళనకర అంశమన్నారు.140కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్‌లో వరి, గోధుమలు ప్రధాన ఆహారం. సగానికిపైగా పౌరులకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఈ ఆహార ధాన్యాలు చౌక ధరలో లభిస్తుంటే..మిగతా సగం జనాభా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళారీ వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోకపోవటంతో..ధరలు ఎగిసిపడుతున్నాయి.. దేశంలో 2023-24లో గోధుమ ఉత్పత్తి 113.9 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది ప్రపంచ ఉత్పత్తిలో 14శాతం. వరి ఉత్పత్తి 137 మిలియన్ టన్నులు. అయితే, నేషనల్ ఇన్నోవేషన్స్ ఇన్ క్లైమేట్ రెసిలియంట్ అగ్రికల్చర్ ప్రకారం, 2100 నాటికి గోధుమ దిగుబడిలో 6-25శాతం తగ్గుదల కనిపించే అవకాశముంది. వరి దిగుబడి 2050 నాటికి 7శాతం, 2080నాటికి 10శాతం తగ్గుతుందని అంచనా వేసింది.

## మైక్రోసాఫ్ట్‌లోకోతలు..!

- కొత్త ఏడాదిలో టెకీల్లో ఆందోళన




**న్యూఢిల్లీ :** గ్లోబల్ దిగ్గజ టెక్నాలజీ కంపెనీ మైక్రోసాఫ్ట్ కొత్త ఏడాదిలో తమ ఉద్యోగులను తీవ్ర కలవరానికి గురి చేస్తోంది. ఆ సంస్థలో ఉద్యోగులను తొలగించనున్నట్లు వెల్లడించింది. కరోనా తర్వాత వేగంగా పుంజుకున్న ఐటీ రంగంలో తమ ఉద్యోగాలకు ఢోకా లేదని భావించిన వారికి ఇది ఆందోళనకర అంశమే. ఈ కొత్త ఏడాది 2025లో ఉద్యోగాల కోతల కసరత్తును ప్రారంభించినట్టు రిపోర్టులు వస్తోన్నాయి. ఇటీవలి వరకు ఆర్థిక మాంద్యం, ఖర్చుల నియంత్రణ, ఏఐ సాకులతో సిబ్బందికి ఎసరు పెట్టిన టెక్నాలజీ కంపెనీలు.. తాజాగా ప్రతిభ లేని వారిని ఇంటికి పంపిస్తున్నామని కొత్త పాటను అందుకున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా ఇదే తరహా ప్రకటన చేసింది. తమ కంపెనీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిలో కొంత మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు మైక్రోసాఫ్ట్ వర్గాలు వెల్లడించాయని అంతర్జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో టెక్, ఐటి రంగంలోని ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళన మొదలయ్యింది.మైక్రోసాఫ్ట్‌లో మెరుగైన పనితీరు కనబరిచిన ఉద్యోగులను ప్రోత్సహిస్తామని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, వృత్తి జీవితంలో ఎదిగేందుకు తోడుంటామని.. కానీ పని చేయని వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నట్టు ఆ వర్గాలు పేర్కొన్నాయి. మెరుగైన పనితీరు చూపించే వారి సంఖ్యను పెంచుకునే ప్రయత్నంలో భాగంగా కొంత మందిపై వేటు వేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపాయి. కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు 1 శాతం మందిని తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ సంస్థ 2023లోనూ దాదాపు 10,000 మంది ఉద్యోగులను రోడ్డున పడేసింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 5 శాతంగా ఉంది. గత సంవత్సరం 2024లోనూ గేమింగ్ విభాగం నుంచి సుమారు 2000 మందికి ఉద్వాసన పలికింది.ఆర్థిక ఒత్తిళ్లు, మాంద్యం భయాలు, సరికొత్త టెక్నాలజీ అమలు వ్యూహాల నేపథ్యంలో ఈ 2025లోనూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల్లో లేఆఫ్స్ ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో పని చేస్తున్నామని గతంలో పలువురు టెకీలు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన తెలియజేశారు. మందగమనం, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఇతర టెక్ కంపెనీల్లోనూ తొలగింపులు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ దక్షిణభాగానికి కన్సెల్టెంట్ టెండర్లకు ఆహ్వానం

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సమగ్ర ప్రాజక్టు నివేదిక(డీపీఆర్) తయారీకి కన్సల్టెంటు నియామకం కోసం రోడ్లు భవనాల శాఖ టెండర్లు ఆహ్వానించింది. డీపీఆర్ తయారీ కోసం గత నవంబర్ 25న గ్లోబల్ టెండర్లు పిలిచినా కన్సల్టెంటు సంస్థలు ముందుకు రాలేదు. దీంతో తాజాగా గురువారం రీటెండర్ పిలిచినట్టు అధికారులు తెలిపారు. వచ్చే ఫిబ్రవరి తొమ్మిదో తేదీ వరకు టెండర్లకు గడువిచ్చారు. నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు ఇప్పటికే జాతీయ రహదారుల అథారిటి(ఎన్‌హెచ్ఏఐ) టెండర్లు ఆహ్వానించిన విషయం విదితమే. దక్షిణ భాగం పనులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టాలని ముందు భావించినప్పటికీ, ఇటీవల ఆ పనులు కూడా ఎన్‌హెచ్ఏఐ ద్వారానే చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో డీపీఆర్ తయారుచేసి కేంద్రానికి సమర్పించాల్సి ఉంది. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి గతంలో రూపొందించిన అలైన్‌మెంటులో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు, విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానించారు. దక్షిణ భాగం చౌటుప్పల్, షాద్‌నగర్ మీదుగా సంగారెడ్డివరకు సుమారు 182.23 కిలోమీటర్లు ఉంటుంది. కన్సల్టెంట్ దక్షిణభాగం అలైన్‌మెంటును ప్రతిపాదిస్తారు. ఇందులో సాంకేతిక, ఆర్థిక సలహాదారులు సైతం ఉంటారు.కన్సల్టెంట్ నియామకం తర్వాత అటవీభూములెన్ని, చెరువులు,కుంటలు, ఎంత ఎత్తులో రోడ్డు నిర్మాణం చేయాలి, రైతుల నుంచి భూసేకరణ ఎంత చేయాలి తదితర అంశాలను డీపీఆర్‌లో పొందుపరుస్తారు. ఈ అంశాలను నివేదికరూపంలో సర్కారుకు అందజేస్తారు.

## ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వండి

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ లేఖ రాశారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఒకవైపు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి ఆరోగ్య సేవలు విస్తరించినట్టు ప్రకటించారుగానీ బిల్లులు విడుదల చేయడం లేదని విమర్శించారు. ఏడాది పాలనలో వెయ్యి కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నట్టు ఉందని ఆరోపించారు. గత బీఆర్ఎస్‌తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంవల్ల రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయని వాపోయారు. అవి చెల్లించకపోవడం వల్ల కాలేజీలు మూతపడే పరిస్థితి నెలకొందనీ, రీయింబర్స్‌మెంట్ రానిదే సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తేల్చిచెబుతుండటంతో విద్యార్థులు నలిగిపోతున్నారని వాపోయారు. సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని టోకెన్లు జారీ చేసి నెలలు గడిచినా చెల్లింపులు చేయకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం సిగ్గు చేటని తెలిపారు. అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్‌టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి? అని ప్రశ్నించారు. 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా? అని నిలదీశారు. పేదలకు విద్య, వైద్యం అందించే విషయంలో చేతులెత్తేయడం దారుణమని విమర్శించారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## వైద్య విద్యార్థికి భీంహ్యాండ్ ఫౌండేషన్, టీజీవో చేయూత



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కాకతీయ మెడికల్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థి ప్రవీణ్‌కుమార్‌కు భీం హ్యాండ్ ఫౌండేషన్, టీజీవో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు చేయూత అందించారు. గురువారం హైదరాబాద్‌లోని టీజీవో భవన్‌లో ఆ సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్యామ్ చేతుల మీదుగా చెక్కు రూపంలో రూ.45 వేలను ఆ విద్యార్థికి అందజేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కాలేజీ ఫీజులను చెల్లించలేకపోతున్నామనీ, సహాయం చేయాలని ఆ విద్యార్థి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన బీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు సహాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో కేంద్ర కమిటీ సభ్యులు టి లక్ష్మణ్‌గౌడ్, ఉద్యోగులు డి కిషన్ ప్రసాద్, కె నాగేందర్, జె సుజాత, పరమేశ్వరరెడ్డి, షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర విచారణకు సుప్రీం నో

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో గురువారం కేటీఆర్ న్యాయవాది చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ కేసు విచారణను ఈనెల 15న చేపడతామని తేల్చి చెప్పింది. ఈ నెల 7వ తేదీ(మంగళవారం) తెలంగాణ హైకోర్టు తనపై దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేటీఆర్ అదే రోజు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. కేటీఆర్ తరపు న్యాయవాది మోహిత్ రావు సుప్రీంకోర్టులో మొత్తం 430 పేజీలతో కూడిన పిటిషన్ దాఖలు చేశారు. తమ క్వాష్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో ఊరట దక్కలేదని, అందువల్లే రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 ప్రకారం ఈ పిటిషన్‌ను దాఖలు చేస్తున్నట్టు అందులో పేర్కొన్నారు. తన పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయమని కోరితే అందుకు న్యాయస్థానం అంగీకరించలేదని తెలిపారు. అందువల్ల హైకోర్టు తీర్పును రద్దు చేసేలా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. కాగా ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బుధవారం కేటీఆర్ తరపు న్యాయవాది మోహిత్ రావు రిజిస్టార్ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని ప్రొసీడింగ్స్ ప్రకారం రిజిస్ట్రార్ సీజేఐకు నివేదించగా.. ఈ అభ్యర్థన ఆధారంగా సీజేఐ ఈ కేసు విచారణను ఈ నెల 15వ తేదీకి కేటాయిస్తూ జాబితాలో లిస్ట్ చేశారు. అయితే... గురువారం ఈ విషయాన్ని మరోసారి కేటీఆర్ తరపు సీనియర్ న్యాయవాది రాజీవ్ షిడ్ ఖర్, న్యాయవాది మోహిత్ రావు సీజేఐ బెంచ్ ముందు మెన్షన్ చేశారు. నేడు(శుక్రవారం, 10వ తేదీ) విచారించాలని కోరారు. అయితే దీనిపై స్పందించిన సీజేఐ... అత్యవసర విచారణకు నిరాకరించారు. ఇప్పటికే కేసు విచారణను 15వ తేదీకి కేటాయించినట్టు స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో తెలంగాణ తరపు స్టాండింగ్ కౌన్సిల్ సైతం పిటిషనర్ విజ్ఞప్తిపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన సీజేఐ... 15వ తేదీనే విచారణ చేపడతామని ఇరువర్గాలకు స్పష్టం చేశారు. కాగా... శుక్రవారం న్యాయమూర్తుల కీలక సమావేశం ఉందని కేటీఆర్ తరపు అడ్వొకేట్ మీడియాకు తెలిపారు. ఈ సమావేశం కారణంగా శుక్రవారం సుప్రీంకోర్టులోని టాప్ 5 కోర్టుల విచారణ జాబితాలో తక్కువ కేసులు ఉన్నట్లు చెప్పారు. మధ్యాహ్నం తర్వాత ఈ బెంచ్‌లు కూర్చునే అవకాశం లేదన్నారు. అందువల్ల 10వ తేదీన తమ పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని సుప్రీంకోర్టు వెల్లడించిందని మోహిత్ రావు వివరించారు.

# భద్రాచలంలో వైభవంగా ముగిసిన తెప్పోత్సవం

- సీతా లక్ష్మణ సమేతుడై హంస వాహనంపై విహారం
- మిరుమిట్లు గొల్పిన గోదారి.. వేలాదిగా సందర్శకుల వీక్షణ
- నేటి తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనం



**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / భద్రాచలం రూరల్**

ముక్కోటి ఉత్సవాల్లో గోదారి అలలపై రామయ్య అలరించాడు. సీతా లక్ష్మణ సమేతంగా హంస వాహనంపై విహరించాడు. అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి భద్రాచలంలో వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. మిరుమిట్లు గొలిపే కాంతుల్లో శ్రీరాముడు జలవిహారం గావించాడు. ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో నదిలో ఐదుసార్లు తెప్పోత్సవం నిర్వహించగా.. విద్యుత్ దీపాల అలంకరణతో కన్నుల పండువగా దర్శనమిచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలతో భద్రాద్రి భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. సకల రాజలాంఛనాల నడుమ ప్రధాన ఆలయంలోని లక్ష్మణ సమేత సీతారాములను అర్చకులు పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. వైకుంఠ ఏకాదశికి ముందు రోజు సాయంత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామికి పవిత్ర గోదావరిలో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితీ. భక్త రామదాసు చేయించిన ఏడువారాల నగలతో సీతారాములను అలంకరించారు. తెప్పోత్సవం సందర్భంగా ఉత్సవం జరుగుతున్నంతసేపు సందర్శకుల దర్శనాలను నిలిపివేశారు. కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా బాణాసంచా కాల్చారు. ఆకాశంలో తారా జువ్వలు అంబరాన్ని అంటేవిధంగా చూపరులకు కనువిందు చేశాయి. ఈ వేడుకను కనులారా తిలకించేందుకు వేలాదిగా సందర్శకులు తరలివచ్చారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నేతృత్వంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌తో కలిసి భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ భద్రతా చర్యలు చేపట్టారు. మొత్తం 1200 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు ఉత్తర ద్వారంలో స్వామివారు దర్శనమిస్తారు. దాదాపు గంటపాటు సందర్శకుల సందర్శనార్థం స్వామివారిని ఉత్తర ద్వారంలో ఉంచుతారు.

**హంస వాహనాధీశుడై..**

రాములోరితో గోదావరికి విడదీయ లేని బంధం ఉంది. రామావతార పరమార్థాలైన దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ కార్యాలకు నాంది పలికింది గోదావరి తీరమేనని పండితుల భావన. వనవాసంలో ఎక్కువ సమయం భద్రాచలం సమీపంలోని పర్ణశాల గోదావరి తీరంలోనే శ్రీరాముడు గడిపారని చెబుతుంటారు. గోదావరి పుణ్యనదిలో నిర్వహించే తెప్పోత్సవం ఎంతో విశేషమైనది. పాలు, నీళ్లను వేరుచేసే స్వభావమున్న హంసపై విహరించటం అంటే చెడును వదిలి మంచిని స్వీకరించాలనే తత్వాన్ని ఇది ఉపదేశిస్తుంది.

## సీఎం విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 13 నుంచి 23 వరకు సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతించింది. అయితే, జులై 6 లోగా పాస్‌పోర్టును రిటర్న్ చేయాలని ఆదేశించింది. ఓటుకు నోటు కేసులో సీఎం తన పాస్‌పోర్టును ఏసీబీ కోర్టుకు అప్పగించిన విషయం విదితమే. తాజాగా తాను విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతించాలనీ, పాస్‌పోర్టు ఇవ్వాలని ఏసీబీ కోర్టును సీఎం అభ్యర్థించారు. ఆస్ట్రేలియా, దావోస్, సింగపూర్, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నట్టు తెలిపారు. అందుకోసం ఆరు నెలల పాటు పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. దీనికి ఏసీబీ కోర్టు సమ్మతించింది. అయితే, జులై ఆరో తేదీ లోపు పాస్‌పోర్టును మళ్లీ అప్పగించాలని స్పష్టం చేసింది.

## సీఎం ఆస్ట్రేలియా పర్యటన రద్దు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దయింది. ఈ మేరకు సీఎంవో కార్యాలయంలో గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 14 నుంచి 23 వరకు సీఎం పర్యటన వివరాలు ఇలా....

**ఈనెల 14న ఢిల్లీకి...**

- 15, 16 తేదీల్లో ఢిల్లీలో పర్యటన
- 15న ఢిల్లీలో జరిగే ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరు
- ఈనెల 17న ఢిల్లీ నుంచి సింగపూర్ ప్రయాణం
- 17, 18 తేదీల్లో సింగపూర్‌లో పర్యటన
- 19న సింగపూర్ నుంచి దావోస్ కు ప్రయాణం
- 23 వరకు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొంటారు.

## నేడు కలెక్టర్ల కాన్ఫరెన్స్

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశం ప్రారంభం కానుంది. రైతుభరోసా విధివిధానాలు ఇప్పటికే ఖరారు కాగా, రేషన్ కార్డులకు సంబంధించిన విధివిధానాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఎలాంటి వ్యవసాయ భూములు లేని కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఈ సమావేశంలోనే ఖరారు చేసే అవకాశముంది. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇప్పటికే 95 శాతం పూర్తయ్యింది. ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పెట్టుకున్న వితంతువులు, ఇండ్లులేని నిపుపేదలు, అనాథలకు మొదటి విడతలో ఇండ్ల మంజూరుపై సీఎం దిశానిర్దేశం చేసే అవకాశముంది. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికార్లు, డీఆర్‌డీవోలు, డీఎస్‌డీవోలు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు.

## పీఎం-కిసాన్‌కు రైతు ఐడీ లింకు

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 1 నుంచి పది రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చినట్టు వివరించాయి. ఇందులో ఏపీతో పాటు అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, యూపీ వంటి రాష్ట్రాలున్నాయి. పీఎం-కిసాన్ లబ్దిదారులు 11 కోట్ల మంది ఉంటే అందులో 9.25 కోట్ల మంది (అంటే దాదాపు 84 శాతం) ఈ పది రాష్ట్రాల నుంచే ఉండటం గమనార్హం. అయితే, కేంద్రం చర్యపై రైతు సంఘాల నాయకుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నది. భూమి ఉన్నవారికే అన్ని ప్రయోజనాలు చేకూరుస్తూ, కౌలుదార్ల నోట్లో కేంద్రం మట్టి కొడుతున్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఎం-కిసాన్ స్కీం కింద అర్హులైన రైతు కుటుంబాలకు ప్రతి నాలుగు నెలలకు మూడు వాయిదాల్లో రూ.2 వేల చొప్పున ఏడాదికి మొత్తం రూ.6 వేలు అందుతుంది. లోక్‌సభ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు 2019, ఫిబ్రవరి 24న ఈ పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది.



## పింఛన్ల పెంపు కోసం వచ్చే నెల 10న చలో ఢిల్లీ

- ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే కనీస పింఛన్‌ను రూ. 300 నుండి రూ.5000 లకు పెంచాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 10న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో సంబంధిత వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 2011నుండి పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా కేవలం రూ.300 మాత్రమే చెల్లిస్తుందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగాయని గుర్తు చేశారు. ఆ మేరకు పింఛన్లు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ధరల పెరుగుదల సూచికి పింఛన్లను అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పింఛన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయాలని కోరారు. రాజస్థాన్ మాదిరిగా పింఛన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, చంద్రమోహన్, సుల్తాన్, రమేష్ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి 26 వరకు... హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్

- మూడ్రోజుల వేడుకకు వేదికగా హైటెక్ సిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్' ఈనెల 24 నుంచి 26 వరకు హైటక్ సిటీలోని సత్వ నాలెడ్జి సెంటర్, టీ హబ్‌లో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు విజయకుమార్, కిన్నెర మూర్తి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలో భాష, సంస్కృతి, సాహిత్యం నుంచి మొదలుకుని వాతావరణ మార్పుల వరకు 20కి పైగా వివిధ అంశాలకు సంబంధించి సెమినార్లు, వర్క్‌షాపులు, ఎగ్జిబిషన్లు, తదితర కార్యక్రమాలుంటాయని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభించనున్న ఫెస్టివల్‌లో లిథువేనియా, సింధీ భాషలపై ప్రత్యేక చర్చాగోష్టులు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ వేడుకలకు వివిధ రంగాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ ముఖ్యులు హాజరవుతారని తెలిపారు. రాజ్‌దీప్ సర్దేశాయ్, అరుణారాయ్, హర్షమందిర్, షబనా ఆజ్మీ, సినీ నటులు సిద్దార్థ తదితరులు ప్రత్యేక ఈవెంట్లలో పాల్గొంటారని వెల్లడించారు. నగర వాసులతో పాటు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమితాదేశాయి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ రహిత సమాజమే మా లక్ష్యం

## రాజకీయాల్లో విలువలు పాటించేది కమ్యూనిస్టులే

- నాయకుల మరణం కుటుంబానికే కాదు వామపక్షాలకూ తీరనిలోటు
- అమరుల ఆశయ సాధనకు కృషి చేయడమే వారికిచ్చే నివాళి : అమరుల సంతాపసభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దోపిడీ రహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజకీయాలు వ్యాపారమయంగా మారాయని అన్నారు. డబ్బు, ప్రలోభాలు, అధికార దాహం వంటివే కనిపిస్తున్నాయని చెప్పారు. రాజకీయాల్లో విలువలు పాటించేది కమ్యూనిస్టులేనని వివరించారు. అయితే విలువలు పాటించే కమ్యూనిస్టు నాయకుల మరణం ఆ కుటుంబానికే కాకుండా కమ్యూనిస్టు పార్టీలకు, సమాజానికీ తీరనిలోటని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్, మఖ్దూంభవన్ ఆఫీసు మాజీ కార్యదర్శి డిఎస్ రామచంద్రరావు మరణించడం పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాలమల్లేష్, పోటు ప్రసాద్, రామచంద్రరావు సంతాప సభను సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు అమరుల చిత్రపటాలకు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

### కమ్యూనిస్టులు ఏకం కావాలి... సమస్యలపై పోరాడాలి : జూలకంటి

కమ్యూనిస్టులు ఏకం కావాలనీ, ప్రజా సమస్యలపై బలమైన ఉద్యమాలను నిర్మించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారీ సామ్రాజ్యవాద దేశాల్లో కూడా వామపక్ష పార్టీల నాయకులు గెలుస్తున్నారని చెప్పారు. పెట్టుబడిదారీ విధానం రోజురోజుకూ పతనమ వుతున్నదనీ, సోషలిస్టు విధానం బలపడుతు న్నదని వివరించారు. సమసమాజం రావాలనీ, అసమానతలు లేని సమాజం కావాలని ఆకాంక్షించారు. దోపిడీ లేని సమాజం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సంపద అందరికీ చేరాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదంపై కమ్యూనిస్టులు కలిసి పనిచేయాలన్నారు. రాజకీయాలు వ్యాపారంగా మారాయని చెప్పారు. రాజకీయ పార్టీలు ఒక కుటుంబ లిమిటెడ్ కంపెనీల్లాగా మారాయనీ, ధనబలంతో అధికారంలోనికి వస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కూడా బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు సిద్ధం కావాలని చెప్పారు. ఉన్నత ఆశయం కోసం పనిచేసిన అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.

### కమ్యూనిస్టుల జీవితాలు త్యాగాలమయం : కూనంనేని



కమ్యూనిస్టు నాయకులుగా పనిచేసిన వారి జీవితాలు త్యాగాలమయ మని అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. బాలమల్లేష్, పోటు ప్రసాద్, రామచంద్రరావు ఎన్ని ఇబ్బందు లున్నా, బూర్జువా పార్టీల నాయకులు ప్రలోభాలకు గురిచేసినా వాటికి లోనుకా కుండా అంకితభావంతో పనిచేశార ని చెప్పారు. అనేక రాజకీయ అవకాశాలు వచ్చినా కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారని వివరించారు. వ్యక్తిగత జీవితాన్ని వదిలేసి ప్రజల కోసం పనిచేశారని అన్నారు. విద్యార్థి, యువజన సంఘాలతో పాటు బీకేఎంయూ, బీసీ హక్కుల సాధన సమితి నాయకునిగా బాలమల్లేష్ పనిచేశారని వివరించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ సమితి సభ్యులుగా ఎదిగారని చెప్పారు. పోటు ప్రసాద్ ఖమ్మంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించా రని అన్నారు. రామచంద్రరావు పార్టీ కార్యాల యంలో ఎంతో సౌమ్యుడిగా వ్యవహరించేవా రని గుర్తు చేశారు. కార్యాల యానికి వచ్చే వారిని ఆప్యాయంగా పలకరించే వారని చెప్పారు. వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.

### కమ్యూనిస్టుల పునరేకీకరణ కావాలి : చాడ వెంకటరెడ్డి

కమ్యూనిస్టుల పునరేకీకరణ కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి చెప్పారు. కమ్యూనిస్టులే దేశానికి భవిష్యత్తు అని అన్నారు. అన్ని ప్రాంతాలకూ కమ్యూనిస్టు పార్టీని విస్తరింపచేమే అమరులైన నాయకులకు ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ప్రస్తుత రాజకీయాల్లో విలువలు పడిపోయాయనీ, అంకితభావం లేదనీ, సేవా భావం అసలే లేదనీ, డబ్బే పాలిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న బాలమల్లేష్, పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. మతోన్మాద బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా చెప్పారు. బాలమల్లేష్ వదిలిపెట్టిన పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సతీమణి వందన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహ, విఎస్ బోస్, ఈటి నర్సింహ, భాగం హేమంత్ రావు, బాలమల్లేష్ కుమారుడు నిశాంత్, పోటు ప్రసాద్ కుమారుడు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను కాపాడుకోవాలి : కోదండరామ్

పార్టీలో ఈరోజు చేరితే తెల్లారేసరికి పదవులు కావాలనీ, డబ్బు సంపాదించాలన్న కోరిక రాజకీయ నాయకుల్లో పెరిగిందని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఏ పని ఎంత లాభం వస్తుందని బేరీజు వేసుకుంటున్నారని చెప్పారు. డబ్బు చుట్టూ తిరిగే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో డబ్బులే ప్రధానం కాదనీ, ప్రజలే ప్రధానమని ఆలోచించే కమ్యూనిస్టులు సమజానికి ఎంతో అవసరమని అన్నారు. అలాంటి కమ్యూనిస్టు లను కాపాడుకోవాలని చెప్పారు. సాటి మనిషి పట్ల ప్రేమతో, నిబద్ధతతో, ప్రజల సమస్యల పరిష్కారానికి తిరగడమే కమ్యూనిస్టు కార్యకర్తల లక్షణమని వివరిం చారు. ఆ లక్షణాలు కలిగిన వ్యక్తులు ప్రస్తు తం చనిపోతుండడం బాధాకరమ న్నారు. ఇలాంటి కార్యకర్తలను కాపాడుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు. కార్యకర్తలు కూడా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహార అలవాట్ల పై ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసం ముందన్నారు. బీపీ, షుగర్ లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఉమ్మడిగా ప్రయత్నించాలని సూచించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన తర్వాతే ఆహారపు అలవాట్లలో మార్పులొచ్చాయని అన్నారు. అంతకు ముందు జొన్నలు, రాగులతో ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బం9దులు తలెత్తలేదని గుర్తు చేశారు.

## యూజీసీ మార్గదర్శకాలు రద్దు చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్.మూర్తి
- రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

నవతెలంగాణ-ఓయూ/విలేకరులు




**E.** The Acquirers do not have any plans to alienate any significant assets of the Target Company whether by way of sale, lease, encumbrance or otherwise for a period of two (2) years except in the ordinary course of business. The Target Company's future policy for disposal of its assets, if any, within two (2) years from the completion of Offer will be decided by its Board of Directors, subject to the applicable provisions of the law and subject to the approval of the shareholders through Special Resolution passed by way of postal ballot in terms of Regulation 25(2) of the Regulations.

**F.** As per Regulation 38 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements), 2015 ("**SEBI (LODR) Regulations, 2015**") read with Rule 19A of the Securities Contract (Regulation) Rules, 1957, as amended ("**SCRR**"), the Target Company is required to maintain at least 25% public shareholding, on continuous basis for listing. As a result of the acquisition of Equity Shares in this Open Offer and the Underlying Transaction, the public shareholding in the Target Company will not fall below the minimum level required as per Rule 19A of the SCRR read with SEBI (LODR) Regulations, 2015, as amended.

## II. BACKGROUND TO THE OFFER:

1) The Acquirers have entered into a Share Purchase Agreement ("**SPA**") on January 03, 2025, with the existing Promoter/Promoter Group Sellers ("**Sellers**") to acquire 14,86,210 Equity Shares held by them having face value of ₹10 each representing 13.03% of the Equity Share Capital of the Target Company at a price of ₹4.50 each, aggregating to a sum of ₹66,87,945 payable in cash.

2) Pursuant to SPA, the Acquirers are making this Open Offer in terms of Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations, 2011 to acquire up to 34,00,000 equity shares of face value of ₹10 each, representing 29.82% of the Equity Share Capital of the Target Company at a price of ₹4.50 per equity share ("**Offer Price**"), payable in cash, subject to the terms and conditions set out in the PA, this DPS and the LoF that will be sent to the Public Shareholders of the Target Company.

3) The Offer Price is payable in cash, in accordance with Regulation 9(1) of SEBI (SAST) Regulations, 2011.

4) At present, the Acquirers do not have any plans to make major changes to the existing line of business of the Target Company except for the ordinary course of business. The Acquirers may expand operations of the Target Company into new areas with the prior approval of the Shareholders. The Acquirers may reorganize the present Capital structure of the Company and also further strengthen the Board.

5) The Object of the takeover is substantial acquisition of Shares/Voting Rights and taking control over the Management of the Target Company.

## III. SHAREHOLDING AND ACQUISITION DETAILS:

The current and proposed Equity Shareholding of the Acquirers in the Target Company and the details of their acquisitions are as follows:

| Particulars | Shareholding as on PA date | | Shares agreed to be acquired through SPA | | Shares acquired between PA date and the DPS date | | Shares proposed to be acquired in the Offer (assuming full acceptance) | | Post Offer shareholding as on 10th working day after closing of Tendering Period | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | No of Shares | % | No of Shares | % | No of Shares | % | No of Shares | % | No of Shares | % |
| Acquirer 1 | 8,78,871 | 7.71 | 6,34,400 | 5.56 | Nil | N.A. | 34,00,000 | 29.82 | 76,69,481 | 67.26 |
| Acquirer 2 | 5,24,400 | 4.60 | 3,15,400 | 2.77 | Nil | N.A. | | | | |
| Acquirer 3 | 11,80,000 | 10.35 | 3,80,310 | 3.34 | Nil | N.A. | | | | |
| Acquirer 4 | 2,00,000 | 1.75 | 1,56,100 | 1.37 | Nil | N.A. | | | | |
| **TOTAL** | **27,83,271** | **24.41** | **14,86,210** | **13.03** | **Nil** | **N.A.** | **34,00,000** | **29.82** | **76,69,481** | **67.26** |

## IV. OFFER PRICE:

1) The Equity Shares of the Target Company are presently listed on BSE Limited, Mumbai ("**BSE**") having a scrip code as 521036. The Equity Shares of the Target Company are infrequently traded on BSE within the meaning of explanation provided in Regulation 2(j) of the SEBI (SAST) Regulations, 2011. The ISIN of the Target Company is INE695C01015.

2) The annualized trading turnover of the Equity Shares of the Target Company during Twelve (12) calendar months preceding the month of PA (January 2024 to December 2024) on the Stock Exchange on which the equity shares of the Target Company are listed is given below:

| Name of the Stock Exchange | Total Number of shares traded during the preceding twelve calendar months prior to the month of PA | Total No. of Equity Shares listed | Annualized trading turnover (as % of total number of listed shares |
|---|---|---|---|
| BSE Limited | 26,412 | 1,14,03,110 | 0.23% |

(*Source: www.bseindia.com*)

3) Based on the above, the equity shares of the Target Company are infrequently traded on BSE during twelve (12) calendar months preceding the calendar month in which PA is made within the meaning of explanation provided in Regulation 2(j) of the Regulations.

4) The Offer Price of ₹4.50 is justified in terms of Regulation 8(2) of the Regulations on the basis of the following:

| Sr. No. | Particulars | | Amount (In. ₹) |
|---|---|---|---|
| a) | Negotiated Price as per Share Purchase Agreement. | : | ₹4.50 |
| b) | The volume-weighted average price paid or payable per Equity Share for acquisition by the Acquirer, for 52 weeks immediately preceding the date of Public Announcement. | : | ₹4.40 |
| c) | The highest price paid or payable for any acquisition by the Acquirers, during 26 weeks immediately preceding the date of the Public Announcement. | : | ₹4.50 |
| d) | The volume-weighted average market price of Equity Shares of the Target Company for a period of sixty (60) trading days immediately preceding the date of PA as traded on BSE, being the Stock Exchange where the maximum volume of trading in the shares of the Target Company are recorded during such period and such shares being infrequently traded. | : | N.A. |
| e) | Where the shares are not frequently traded, the price determined by the Acquirers and the Manager taking into account valuation parameters including, book value, comparable trading multiples, and such other parameters as are customary for valuation of shares of such companies. | : | ₹3.73 |

5) The Fair Value per Equity Share of the Target Company is ₹3.73 per Equity Share as certified by Annamreddy Sravanthi, Registered Valuer (Registration No.: IBBI/RV/05/2019/12377 having office at Plot No. 35, Flat No. T3, Kalagara Residency, V. V. Nagar, Kukatpally, Hyderabad-500072, vide Valuation Report dated January 03, 2025, Contact No.: +91 9704338847 and Email ID: sravanthi.annamreddy@gmail.com.

6) In view of the parameters considered and presented in the table above and in the opinion of the Acquirers and Manager to the Offer, the Offer Price of ₹4.50 per Equity Share is justified in terms of Regulation 8 of the SEBI (SAST) Regulations, 2011.

7) There have been no corporate actions in the Target Company warranting adjustment of relevant price parameters.

8) As on date, there is no revision in the Offer Price or Offer Size. In case of any revision in the Offer Price or Offer Size, the Acquirers shall comply with Regulation 18 of the SEBI (SAST) Regulations, 2011 and all the provisions of the SEBI (SAST) Regulations, 2011 which are required to be fulfilled for the said revision in the Offer Price or Offer Size.

9) If the Acquirers acquire or agree to acquire any Equity Shares or Voting Rights in the Target Company during the offer period, whether by subscription or purchase, at a price higher than the Offer Price, the Offer Price shall stand revised to the highest price paid or payable for any such acquisition in terms of Regulation 8(8) of Regulations. Provided that no such acquisition shall be made after the third working day prior to the commencement of the tendering period and until the expiry of the tendering period. Further, in accordance with Regulations 18(4) and 18(5) of the Regulations, in case of an upward revision to the Offer Price or to the Offer Size, if any, on account of competing offers or otherwise, the Acquirers shall (i) make public announcement in the same newspapers in which this DPS has been published; and (ii) simultaneously notify to SEBI, BSE and the Target Company at its Registered Office. Such revision would be done in compliance with other formalities prescribed under the Regulations.

10) If the Acquirers acquire Equity Shares of the Target Company during the period of twenty-six weeks after the tendering period at a price higher than the Offer Price, the Acquirers shall pay the difference between the highest acquisition price and the Offer Price, to all shareholders whose shares have been accepted in the Offer within sixty days from the date of such acquisition. However, no such difference shall be paid in the event that such acquisition is made under another Open Offer under Regulations, or pursuant to SEBI (Delisting of Equity Shares) Regulations, 2021, as amended, or open market purchases made in the ordinary course on the Stock Exchange, not being negotiated acquisition of shares of the Target Company in any form.

11) If there is any revision in the offer price on account of future purchases/competing offers, or any other ground it will be done only up to the period prior to three (3) working days before the date of commencement of the Tendering Period and would be notified to the shareholders.

## V. FINANCIAL ARRANGEMENTS:

1) The total funds required for the implementation of the Offer (assuming full acceptance), i.e., for the acquisition of up to 34,00,000 fully paid-up Equity Shares having face value ₹10 each at a price of ₹4.50 per Equity Share is ₹1,53,00,000 ("**Maximum Consideration**").

2) In accordance with Regulation 17 of SEBI (SAST) Regulations, 2011, the Acquirers have opened a Cash Escrow Account under the name and style of "Source-Open Offer Escrow Account" ("**Escrow Account**") with Axis Bank Limited ("**Escrow Banker**") bearing account number 925020001087963 and deposited an amount of ₹50,00,000, in cash, being 32.68% of the Maximum Consideration payable. The Acquirers have authorized the Manager to the Offer to operate and realize the value of the Escrow Account in terms of the Regulations. The cash deposit in the Escrow Account has been confirmed vide the Certificate dated January 07, 2025 issued by the Escrow Bankerr.

3) The Acquirers have adequate financial resources and have made firm financial arrangements for implementation of the Open Offer, in terms of Regulation 25(1) of the SEBI (SAST) Regulations, 2011. The Open Offer obligation shall be met by the Acquirers through their own resources and no borrowings from any bank and/or financial institution are envisaged. CA Srinivas Reddy Mettu, (Membership No.: 254436), Partner, M/s KRYR & Associates., Chartered Accountants (FRN: 017232S) vide certificate dated January 03, 2025, having Office at Flat No. 302, MCR Complex, Ayyappa Housing Society, Madhapur, Hyderabad-500081, Telangana. Contact No. is +91 8790577058/+91 7095326936 and Email ID is srenucas@gmail.com has certified vide certificate dated January 03, 2025, that sufficient resources are available with the Acquirers for fulfilling the obligations under this 'Offer' in full.

4) Based on the above, the Manager to the Offer is satisfied, (i) about the adequacy of resources to meet the financial requirements of the Offer and the ability of the Acquirers to implement the Offer in accordance with the SEBI (SAST) Regulations, 2011; and (ii) that firm arrangements for payment through verifiable means are in place to fulfill the Offer obligations.

5) In case of upward revision of the Offer Price and/or the Offer Size, the Acquirers shall deposit additional appropriate amount into an Escrow Account to ensure compliance with Regulation 18(5) of the SEBI (SAST) Regulations, 2011, prior to effecting such revision.

## VI. STATUTORY AND OTHER APPROVALS REQUIRED FOR THE OFFER:

1) As of the date of this DPS, there are no Statutory Approvals required by the Acquirers to complete the underlying transaction and this Open Offer. In case, if any Statutory Approval(s) are required or become applicable at a later date before the closure of the Tendering Period, this Open Offer shall be subject to the receipt of such Statutory Approval(s). The Acquirers shall make the necessary applications for such Statutory Approvals.

2) In the event of non-receipt of any of such Statutory Approvals which may become applicable prior to completion of Open Offer, for reasons outside the reasonable control of the Acquirers, the Acquirers shall have the right to withdraw this Open Offer in accordance with the provisions of Regulation 23(1) of the SEBI (SAST) Regulations, 2011.

In the event of withdrawal of this Offer, the Acquirers (through Manager to the Open Offer) shall issue a Public Announcement within two (2) working days of such withdrawal stating the grounds for the withdrawal in accordance with Regulation 23(2) of the SEBI (SAST) Regulations, in the same newspapers in which this DPS has been published and copy of such Public Announcement will also be sent to SEBI, Stock Exchange(s) and to the Target Company at its Registered Office.

3) In case of delay in receipt of any Statutory Approval(s), pursuant to Regulations 18(11) of the Regulations, SEBI may, if satisfied, that delay in receipt of requisite Statutory Approval(s) was not attributable to any willful default, failure or neglect on the part of the Acquirers to diligently pursue such approvals, may grant an extension of time for the purpose of the completion of this Offer, subject to Acquirers agreeing to pay interest for the delayed period, provided where the Statutory Approval(s) extend to some but not all Equity Shareholders, the Acquirers has the option to make payment to such Shareholders in respect of whom no Statutory Approval(s) are required in order to complete this Open Offer. Further, in case the delay occurs on account of wilful default by the Acquirers in obtaining any Statutory Approval(s) in time, the amount lying in the Escrow Account will be liable to be forfeited and dealt with pursuant to Regulation 17(10)(e) of the Regulations.

4) If the holders of the Equity Shares who are not persons resident in India (including NRIs, OCBs and registered FPIs and FIIs require any approvals (including from Reserve Bank of India ("**RBI**"), the Foreign Investment Promotion Board or any other regulatory body) in respect of the Equity Shares held by them, they will be required to submit such previous approvals, that they would have obtained for holding the Equity Shares, to tender the Equity Shares held by them in this Open Offer, along with the other documents required to be tendered to accept this Open Offer. In the event such approvals are not submitted, the Acquirers reserve the right to reject such Equity Shares tendered in this Open Offer.

## VII. TENTATIVE SCHEDULE OF ACTIVITIES PERTAINING TO THE OFFER:

| Sr. No. | Nature of Activity | Day & Date[1] |
|---|---|---|
| 1) | Date of Public Announcement | Friday, January 03, 2025 |
| 2) | Date of publication of Detailed Public Statement | Friday, January 10, 2025 |
| 3) | Last date for filing of Draft Letter of Offer with SEBI | Friday, January 17, 2025 |



# పంజాబ్ రైతుల ఆందోళన ఉధృతం

## మోగాలో ఎస్కేఎం భారీ కిసాన్ మహా పంచాయత్

### మార్కెటింగ్ విధాన ముసాయిదాకు వ్యతిరేకంగా అసెంబ్లీల్లో తీర్మానం చేయాలని డిమాండ్




**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ముసాయిదాకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన ఆందోళన రోజు రోజుకు ఉధృత మవుతోంది. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పంజాబ్‌లోని మోగాలో భారీ కిసాన్ మహా పంచాయత్ నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతుల వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా కిసాన్ మహా పంచాయత్ పిలుపునిచ్చింది. అలాగే ఎస్కేఎంకు చెందిన ఆరుగురు సభ్యుల ప్రతినిధి బృందం నేడు (శుక్రవారం) శంభు, ఖన్నౌరి రైతుల ఆందోళన కేంద్రాలను సందర్శించాలని తీర్మానం చేసింది. శంభు, ఖన్నౌరి సరిహద్దుల్లో రైతుల ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న రైతు సంఘాల ప్రతినిధులను 15న పాటియాలాలో జరిగే సంయుక్త సమావేశానికి ఆహ్వానించనున్నారు. అయితే రైతు ఉద్యమాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కిసాన్ మహాపంచాయత్ ఈ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా కార్పొరేట్లను సంతృప్తి పరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ మార్కెటింగ్ విధానం ప్రతులను ఈనెల 13వ తేదీన పంజాబ్ వ్యాప్తంగా గ్రామాల్లో దహనం చేయనున్నారు. 26న ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించనున్నారు. రైతుల చారిత్రాత్మ పోరాటం తరువాత కేంద్ర ప్రభుత్వం ఉప సంహ రించుకున్న మూడు వ్యవసాయ చట్టాలను బ్యాక్ డోర్ ద్వారా అమలు చేయకుండా అడ్డుకునేందుకు పోరాటాలను ఉధృతం చేయాలని కిసాన్ మహాపంచాయత్ పిలుపు నిచ్చింది. రాజ్యాంగంలో సమాఖ్య స్వభావానికి వ్యతిరేకంగా ఈ విధానం ఉందని పేర్కొంది. నవంబర్ 26 నుంచి ఖన్నౌరిలో నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఉంటే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మహాపంచాయత్ ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మొండి వైఖరి కారణంగా దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించింది.

**రైతులపై మళ్లీ దాడులు : రైతుల నేతలు**

డబ్ల్యూటీవో, వారి కార్పొరేట్ స్నేహితుల విధానాలు దేశ రైతులపై మళ్లీ దాడులు ప్రారంభించాయని, మనం మౌనంగా ప్రేక్షకులుగా ఉండలేమని రైతు నేతలు స్పష్టం చేశారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమాఖ్య సూత్రాలను సమర్థించాలని, రాష్ట్ర అసెంబ్లీల్లో తీర్మానాలను ఆమోదించడంతో ఈ ముసాయిదాను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఇందులో ముందడుగు వేయాలని, ఈ విషయంలో పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటన ను మహాపంచాయత్ స్వాగతించింది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, దానిని తిరస్కరిస్తూ తీర్మానాన్ని ఆమోదించాలని కూడా డిమాండ్ చేసింది. దీనికోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన, ఐక్య ఉద్యమాన్ని నిర్మించడానికి సిద్ధంగా ఉండాలని నాయకులు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు చట్టపరమైన ఎంఎస్పీ, సేకరణకు హామీ ఇవ్వాలని, రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వేలాది మంది హాజరైన ఈ మహా పంచాయత్‌లో ఎస్కేఎం బల్బీర్ సింగ్ రాజేవాల్, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, రాకేష్ టికాయత్, పి. కృష్ణప్రసాద్, దర్శన్‌పాల్, హర్మీత్ సింగ్ తదితరులు మాట్లాడారు. ఎస్కేఎం తన భవిష్యత్తు కార్యాచరణను జనవరి 24, 25 తేదీల్లో ఢిల్లీలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించనుంది.

## శంభూ సరిహద్దులో మరో రైతు ఆత్మహత్య

### మూడు వారాల్లో రెండ ఘటన

**న్యూఢిల్లీ :** పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టబద్ధత కోరుతూ మరొక అన్నదాత అమరుడయ్యారు. శంభు సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న తర్న్ తరణ్ జిల్లాకు చెందిన 55 ఏండ్ల రైతు



గురువారం విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇక్కడ మూడు వారాల క్రితం కూడా ఒక రైతు ఆత్మహత్మకు పాల్పడ్డారు. గురువారం ఉదయం 9 గంటలకు అల్పాహారం సమయంలో రైతు ఆత్మాహత్యా యత్నం చేయగా, వెంటనే సమీపంలోని రాజ్‌పురా సివిల్ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ వైద్యులు బాధితున్ని పాటియాలోని ప్రభుత్వ రాజేంద్ర ఆస్పత్రికి తీసుకెళ్లమని సూచించారు. చివరికి అక్కడికి తీసుకుని వెళ్లాగా అప్పటికే మరణించినట్లు ఆ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సంఘటన గురించి రైతు నాయకులు మాట్లాడుతూ 'సుదీర్ఘం కాలం నుంచి ఆందోళనలు చేస్తున్నా రైతు సమస్యలపై కేంద్రం స్పందించకపోవడానికి వ్యతిరేకంగానే ఆత్మహత్య చేసుకున్నారు' అని తెలిపారు. పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో ఉన్న శంభు వద్ద, అలాగే ఖనౌరీ వద్ద గత ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసింది. శంభు వద్ద డిసెంబరు 18న లూథియానాకు చెందిన మరొక రైతు కూడా ఆత్మహత్య చేసుకున్నారు.



## కొచ్చి తరహాలో వరంగల్ విమానాశ్రయం

### భూసేకరణ పూర్తిచేయండి : సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ విమానాశ్రయాన్ని సర్వ హంగులతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వరంగల్ నగరం అభివృద్ధి చెందుతుందనీ, ఆ మేరకే ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. గురువారంనాడాయన వరంగల్ (మామూనూరు) విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కే జయవీర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద, వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దక్షిణ కొరియాతో పాటు పలు దేశాలు తమ పెట్టుబడులకు విమానాశ్రయాన్ని ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయని, ఆయా దేశాల పెట్టుబడులు ఆకర్షించేలా వరంగల్ విమానాశ్రయం ఉండాలని చెప్పారు. కోచ్చి విమానాశ్రయం అన్ని వసతులతో ఉంటుందనీ, దాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. వరంగల్ అవుటర్ రింగ్‌రోడ్డు, రేడియల్ రోడ్లు విమానాశ్రయానికి అనుసంధానంగా ఉండాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాల ప్రజలు భవిష్యత్‌లో వరంగల్ విమానాశ్రయం నుంచే రాకపోకలు సాగించేలా రహదారులు నిర్మించాలని చెప్పారు. టెక్స్‌టైల్స్‌తో పాటు ఐటీ, ఫార్మా ఇతర పరిశ్రమల అభివృద్ధితో హైదరాబాద్‌ను ప్రతిబింబించేలా వరంగల్ నగర ప్రణాళికలు ఉండాలన్నారు. వరంగల్ విమానాశ్రయం పూర్తయితే మేడారం జాతరతో పాటు లక్నవరం, రామప్ప ఇతర పర్యాటక ప్రదేశాలకు వచ్చే ప్రజలు సైతం దానినే వినియోగించుకుంటారని తెలిపారు.



## స్వలింగ వివాహాల తీర్పుపై పిటిషన్..

# కొట్టేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** స్వలింగ సంపర్కుల వివాహాలపై దాఖలైన పిటిషన్‌లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. 'ప్రత్యేక వివాహాల చట్టం' కింద వీటికి చట్టబద్ధత కల్పించడం కుదరదంటూ గతంలో అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులో ఎలాంటి తప్పులు లేవని స్పష్టం చేసింది. సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన తీర్పును పున్ససమీక్షించాల్సిందిగా కొందరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తాజాగా విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. ఆ తీర్పులో ఎలాంటి తప్పు కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్లను కొట్టివేసింది.

" గతంలో జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ నరసింహతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును క్షుణ్ణంగా పరిశీలించాం. అందులో చట్టవ్యతిరేకంగా ఎలాంటి తీర్పు ఇవ్వలేదు. ఈ తీర్పును పున్ససమీక్షించాల్సిన అవసరం లేదు" అని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ నరసింహతో కూడిన ధర్మాసనం తాజాగా స్పష్టం చేసింది. 'ప్రత్యేక వివాహాల చట్టం' కింద స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించడం కుదరదంటూ అక్టోబరు 2023లో సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అలాంటిది చేయాలంటే దానికి తగ్గట్టు చట్టాన్ని మార్చే పరిధి పార్లమెంటుకు మాత్రమే ఉందని స్పష్టం చేసింది. కోర్టులు చట్టాలను రూపొందించబోవని, వాటికి భాష్యం చెప్పి అమలయ్యేలా చేస్తాయని వివరించింది. స్వలింగ సంపర్కులు వివక్షకు గురికాకుండా వారి గురించి ప్రజల్లో అవగాహన కల్పించి, హక్కుల్ని కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. తమ వివాహానికి రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కు ఉన్నట్లు స్వలింగ సంపర్కులు చెప్పుకోజాలరని తేల్చిచెప్పింది. గతంలో తీర్పు రాసిన వారిలో ప్రస్తుతం జస్టిస్ నరసింహ మాత్రమే పదవిలో ఉన్నారు. అప్పటి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ హిమా కోహ్లీ పదవీ విరమణ చేశారు.

## ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులపై

# ఢిల్లీలో అక్రమ కేసు కొట్టివేత

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులపై ఢిల్లీలో అక్రమంగా నమోదు చేసిన కేసును న్యాయస్థానం కొట్టేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, కేరళ ఎంపీ వి శివదాసన్ సహా 10 మంది నిందితులను 11 సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత గురువారం ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. నిర్దోషులుగా విడుదలైన వారిలో కేరళ రాజ్యసభ సభ్యులు, అప్పటి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వి. శివదాసన్ సహా, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షుడు మూడ్ శోభన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నూర్ మహమ్మద్, పగడాల లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి మందుల ఉపేదర్, ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ, మాజీ నాయకులు శత్రుప్ ఘోష్, జెఎన్‌యూ మాజీ నాయకులు ఎన్. రాహుల్ ఉన్నారు. ఈ కేసులో ఆచూకీ తెలియని పద్నాలుగు మందిపై దర్యాప్తు చేయాలని రోజ్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. కేరళ హౌస్ హింస కేసులో పది మంది నిందితులను నిర్దోషులుగా ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు తీర్పుని చ్చింది. దీంతో వారు విడుదలయ్యారు. పది మంది నిందితులు నేరం చేశారని నిరూపించలేమని కోర్టు పేర్కొంది. నిర్దోషులుగా విడుదలైన వారిలో 10 మంది ఉన్నారు. 2013లో సోలార్ కుంభకోణం సందర్భంగా కేరళ హౌస్ వద్ద ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులపై ఈ కేసు నమోదైంది. అక్రమంగా 14 రోజులు తీహార్ జైల్లో ఉంచారు. కేరళ హౌస్ భవనంలోని కార్ పోర్చ్‌పై దిష్టిబొమ్మను తగలబెట్టి, దానికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించడం వంటి ఆరోపణలపై నిందితులు విచారణను ఎదుర్కొ న్నారు. రౌస్ అవెన్యూలోని స్పెషల్ కోర్ట్ ఆఫ్ రిప్రజెం టేటివ్స్‌లో 24 మంది నిందితుల్లో ఇప్పటివరకు 10 మందిపై మాత్రమే విచారణ జరిగింది. కేరళ హోం కార్యదర్శి బిశ్వనాథ్ సిన్హా సహా సాక్షులు కోర్టు ముందు హాజరయ్యారు. అయితే, నిందితులు చాలా సంవత్సరాల వయస్సు గలవారు కాబట్టి వారిని గుర్తించలేకపోయానని సిన్హా వాంగ్మూలం ఇచ్చారు. ఈ సంఘటన జరిగినప్పుడు బిశ్వనాథ్ సిన్హా కేరళ హౌస్ అదనపు రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్నారు. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాదులు సుభాష్ చంద్రన్ కెఆర్, కృష్ణ ఎల్ఆర్ వాదనలు వినిపించగా, ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిషేక్ వాదనలు వినిపించారు

# ఉద్యమాలను ఉధృతం చేయాలి

### ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల రాష్ట్రస్థాయి నాయకుల సమావేశం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ అధ్యక్షతన గురువారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. నీళ్లలో చేపలాగా నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను అధ్యయనం చేయాలని సూచించారు. సమస్యలపై ప్రజా పోరాటాలను నిర్మించాలని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటురంగాన్ని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. ప్రజలపై అనేక రకాల దోపిడీకి రాచబాట వేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతున్నదని చెప్పారు. రూపాయి విలువ పతనం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనీ, ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నదని వివరించారు. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతోందనీ,



అసమానతలు తీవ్రమవుతున్నాయని అన్నారు. విద్యావైద్యం సామాన్యులకు అందుబాటులో లేదన్నారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, మంద రవి, వి తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగాల రాగసుధ, మైదం శెట్టి రమేష్, కుసుంబ బాపురావు, అంగడి పుష్ప, కన్యం సంధ్య, తాండ్ర కళావతి, తుడుం అనిల్ కుమార్, గడ్డం నాగార్జున, కన్నం వెంకన్న, గాదె మల్లేష్, మాలోతు జబ్బార్ నాయక్, ఈ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌గఢ్ ప్లాంట్‌లో కుప్ప కూలిన సిలో

### నలుగురి మృతి..పలువురికి గాయాలు

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో గురువారం ఉక్కు కర్మాగారంలోని సిలో కుప్పకూలి పోవడంతో నలుగురు కార్మికులు మృతి చెందారు. శిథిలాల కింద మరో నలుగురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముంగేలిలోని సరాగావ్ ప్రాంతంలో ఉన్న కుసుమ్ స్టీల్ ప్లాంట్‌లో మధ్యాహ్నం 1:30 గంటలకు సమయంలో సిలో ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలను ప్రారంభించారు. గాయపడిన ఇద్దరు కార్మికులను రక్షించి ఫ్యాక్టరీకి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిలాస్‌పూర్‌లోని ఒకరిని ఆస్ప్ర కి తరలించారు. యాజమాన్యం వెల్లడించిన వివరాల ప్రకారం స్పాంజ్ ఐరన్‌ను ఉత్పత్తి చేసే ఈ ఫ్యాక్టరీలో సుమారు 350 మంది కార్మికులు వేరువేరు షిఫ్టుల్లో పని చేస్తున్నారు. అయితే ప్రమాదం మధ్యాహ్న సమయంలో జరగడంతో ఘటనస్థలంలో ఎక్కువ మంది కార్మికులు లేరని యాజమాన్యం తెలిపింది. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, సంఘటనా స్థలంలోనే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉన్నారని తెలిపారు.

## మూత్రపిండాల్లో రాళ్లు కరుగుతాయంటూ...

### తప్పుదోవ పట్టించే ప్రకటనలు నమ్మొద్దు : డీసీఏ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఆయుర్వేదిక్ మెడిసిన్ పత్రికేర్ సిరప్‌తో మూత్రపిండాల్లో రాళ్లు కరుగుతాయంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు అప్రమత్తం చేశారు. ఈ మేరకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుజరాత్‌కు చెందిన భవానీ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసి, అదే రాష్ట్రానికి చెందిన అల్లోయిస్ ఫార్మాస్యూటికల్స్ ప్రయివేట్ లిమిటెడ్ మార్కెటింగ్ చేస్తున్న ఈ సిరప్‌ను పెద్దపల్లిలో గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ అమ్మకాలు చేస్తే వారిపై డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్ మెంట్స్) యాక్ట్, 1954 కింద చర్యలు తప్పవని డీసీఏ హెచ్చరించింది.


| Sr. No. | Nature of Activity | Day & Date[1] |
|---|---|---|
| 4) | Last date for public announcement for competing offer(s) | Friday, January 31, 2025 |
| 5) | Last date for receipt of SEBI observations on the DLoF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager) | Friday, February 07, 2025 |
| 6) | Identified Date[2] | Tuesday, February 11, 2025 |
| 7) | Last date by which this LoF is to be dispatched to the Public Shareholders whose names appear on the register of members on the Identified Date | Tuesday, February 18, 2025 |
| 8) | Last date by which the committee of the independent directors of the Target Company is required to publish its recommendation to the Public Shareholders for this Open Offer | Friday, February 21, 2025 |
| 9) | Last date for upward revision of the Offer Price and/or Offer Size | Monday, February 24, 2025 |
| 10) | Date of Public Announcement for Opening the Offer | Tuesday, February 25, 2025 |
| 11) | Date of Commencement of the Tendering Period ("**Offer Opening Date**") | Thursday, February 27, 2025 |
| 12) | Date of Closing of the Tendering Period ("**Offer Closing Date**") | Wednesday, March 12, 2025 |
| 13) | Last date for communicating Rejection/acceptance and payment of consideration for accepted equity shares or equity share certificate/ return of unaccepted share certificates/credit of unaccepted shares to Demat Account | Wednesday, March 26, 2025 |

[1] *The above timelines are indicative (prepared on the basis of timelines provided under the SEBI (SAST) Regulations, 2011) and are subject to receipt of relevant approvals from various statutory/regulatory authorities and may have to be revised accordingly.*

[2] *Identified Date is only for the purpose of determining the names of the Eligible Equity Shareholders as on such date to whom the Letter of Offer will be sent. It is clarified that all the holders (registered or unregistered) of Equity Shares of the Target Company except the Acquirers, Promoter/Promoter Group Sellers of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

**VIII. PROCEDURE FOR TENDERING THE SHARES IN CASE OF NON-RECEIPT OF LETTER OF OFFER:**

1) Persons who have acquired Equity Shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified Date i.e., the date falling on the tenth (10th) Working Day prior to the commencement of Tendering Period, or unregistered owners or those who have acquired Equity Shares after the Identified Date, or those who have not received the Letter of Offer, may also participate in this Offer. An accidental omission to send the Letter of Offer to any person to whom the Offer is made or the non-receipt or delayed receipt of the Letter of Offer by any such person will not invalidate the Offer in any way.
2) The Public Shareholders may also download the Letter of Offer from the website of SEBI i.e., www.sebi.gov.in or obtain a copy of the same from the Registrar to the Offer on providing suitable documentary evidence of holding of the equity shares and their folio number, DP Identity, Client Identity, Current Address and Contact Details.
3) In the event that the number of Equity Shares validly tendered by the Public Shareholders under this Offer is more than the number of Equity Shares agreed to be acquired in this Offer, the Acquirers shall accept those Equity Shares validly tendered by such Public Shareholders on a proportionate basis in consultation with the Manager to the Offer.
4) The Open Offer will be implemented by the Acquirers subject to applicable laws, through the stock exchange mechanism made available by the stock exchanges in the form of a separate window ("**Acquisition Window**"), as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular bearing number CIR/CFD/POLICY/CELL/1/2015 dated April 13, 2015, as amended from time to time, read with the SEBI circular bearing number CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016, as amended from time to time ("**Acquisition Window Circulars**") and SEBI Circular bearing number SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021 issued by SEBI. As per SEBI Circular bearing number SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, a lien shall be marked against the shares of the shareholders participating in the tender offer. Upon finalisation of the entitlement, only the accepted quantity of shares shall be debited from the demat account of the shareholders. The lien marked against unaccepted shares shall be released. The detailed procedure for tendering and settlement of shares under the revised mechanism is specified in the Annexure to the said circular.
5) BSE Limited, Mumbai ("**BSE**") shall be the Stock Exchange for the purpose of tendering the equity shares in the Open Offer.
6) The Acquirers will appoint a registered broker as a Buying Broker for the purpose of this Open Offer through whom the purchases and settlements on account of the Offered Shares tendered during the tendering period under this Open Offer will be made.
7) All Public Shareholders who desire to tender their Equity Shares under the Offer would have to intimate their respective Stock Broker ("**Selling Broker**") within the normal trading hours of the secondary market, during the Tendering Period.
8) A separate Acquisition Window will be provided by BSE to facilitate the placing of orders. The Selling Broker would be required to place an order / bid on behalf of the Public Shareholders who wish to tender Equity Shares in the Open Offer using the Acquisition Window of the BSE. Before placing the order/bid, the Selling Broker will be required to mark lien on the tendered Equity Shares. Details of such Equity Shares marked as lien in the demat account of the Public Shareholders shall be provided by the depository to the Indian Clearing Corporation ("**Clearing Corporation**").
9) As per the provisions of Regulation 40(1) of the SEBI (LODR) Regulations, 2015, as amended and SEBI's press release dated December 03, 2018, bearing reference no. PR 49/2018, requests for transfer of securities shall not be processed unless the securities are held in dematerialised form with a depository with effect from April 01, 2019. However, in accordance with the circular issued by SEBI bearing reference number SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/144 dated July 31, 2020, shareholders holding securities in physical form are allowed to tender shares in an open offer. Such tendering shall be as per the provisions of the SEBI (SAST) Regulations, 2011. Accordingly, Public Shareholders holding Equity Shares in physical form as well are eligible to tender their Equity Shares in this Open Offer as per the provisions of the SEBI (SAST) Regulations, 2011.
10) **Equity Shares should not be submitted/tendered to the Manager to the Open Offer, the Acquirers or the Target Company.**
11) The detailed procedure for tendering Equity Shares in the Open Offer will be available in the Letter of Offer, which shall be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

**IX. THE DETAILED PROCEDURE FOR TENDERING THE SHARES IN THE OFFER WILL BE AVAILABLE IN THE LETTER OF OFFER.**

**X. OTHER INFORMATION:**

1) For the purpose of disclosures in this DPS relating to the Target Company, the Acquirers have relied on the publicly available information and information provided by the Target Company and have not independently verified the accuracy of details of the Target Company. Subject to the aforesaid, the Acquirers accept the responsibility for the information contained in the Detailed Public Statement and also for the obligations of the Acquirers as laid down in the SEBI (SAST) Regulations, 2011 and subsequent amendments made thereof.
2) Pursuant to Regulation 12 of SEBI (SAST) Regulations, 2011, the Acquirers have appointed Mark Corporate Advisors Private Limited as Manager to the Offer.
3) The Acquirers have appointed Bigshare Services Private Limited, as Registrar to the Offer having Registered Office at Office No. S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East), Mumbai-400093 , Tel. No.: +91 22 62638200, Email ID: investor@bigshareonline.com; Contact Person: Maruti Eale, SEBI Reg. No.: INR000001385.
4) In this DPS, any discrepancy in any table between the total and sums of the amount listed is due to rounding off and/or regrouping.
5) This DPS and the PA will also be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

**Issued by Manager to the Offer:**

MARK

**MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED**
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane),
Off Western Express Highway, Vile Parle (East),
Mumbai-400 057. Maharashtra, India.
**Contact Person:** Mr. Manish Gaur
**Telephone No.:** +91 22 2612 3207/08
**Email ID:** openoffer@markcorporateadvisors.com
**Investor Grievance Email ID:** investorgrievance@markcorporateadvisors.com
**SEBI Registration No.:** INM000012128

**For and on behalf of the Acquirers:**

Sd/-
**Sudhir Reddy Posireddy**
**("Acquirer 1")**

Sd/-
**Naraharisetty Mohan Krishna**
**("Acquirer 2")**

Sd/-
**Swathi Ramreddy**
**("Acquirer 3")**

For **Arka Defence Private Limited**
**("Acquirer 4")**
Sd/-
**Swathi Ramreddy**
**Authorised Director**

**Date :** January 10, 2025
**Place :** Hyderabad

## నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ..

• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజా సమస్యలను వెలికితీస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మైనంపల్లి తన నివాసంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై కథనాలను రాస్తూ, అధికారుల దృష్టికి తీసుకు వస్తూ, అధికారులకు, ప్రజలకు మధ్య వారిధిగా ఉంటున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, ఎం. ప్రసాద్ యాదవ్, కన్నా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే వంతెన నిర్మాణానికి అందరి సహకారం అవసరం

నవతెలంగాణ-ఘట్కేసర్



ఘట్కేసర్ కొండాపూర్ రైల్వే నిర్మాణ పనులకు అందరి సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్ కోరారు. గురువారం రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా స్లాప్ వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. 15ఏండ్లుగా ఉన్న సమస్యను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

• మేయర్ శాంతి, వజ్రేష్ యాదవ్ • భాను ట్రేడర్స్ హార్డ్‌వేర్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ - జవహర్‌నగర్

యువత స్వయం ఉపాధితో రాణించాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం అంబేద్కర్ నగర్, కేఎస్‌ఆర్ కాలనీలో కాంగ్రెస్ నాయకుడు కల్లేపల్లి సదానంద్ కుమారుడు భాను ట్రేడర్స్ పేరుతో ఏర్పాటు చేసిన నూతన హార్డ్ వేర్ షాపును జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకొని సొంత కాళ్లపై నిలబడి వ్యాపారంలో రంగంలో ఎదగాలని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు పెద్దపీట వేస్తుంద న్నారు. తద్వారా యువత సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ స్కీంలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, కార్పొరేటర్ కుతాడి సాయి కుమార్, నాయకులు బింగి సతీష్ గౌడ్, చింతల శ్రీనివాస్, గుండ్రాతి కృష్ణ గౌడ్, మారగోని వెంకటేష్ గౌడ్, కయితా రాజు యాదవ్, కనకయ్య, రాజు, డీఎస్ఎస్ వెంకటేశ్వర్లు, అరకల అనిల్, దయాకర్ చారి, భాస్కర్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

• మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దేశం సస్యశ్యామలంగా, సంస్కృతి సంప్రదాయాలలో పరఢవిల్లుతుందంటే వివేకానంద, ఎంతోమంది త్యాగాల ఫలితమే అన్నారు. యువత పట్టుదల, పోరాటతత్వం, వీరత్వాన్ని ఆయన నుంచి పునికిపుచ్చుకోవాలని సూచించారు. 12వ తారీఖున స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం నేరేడ్‌మెట్‌లోని గవర్నమెంట్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో వీర్ భారత సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఉడుత నవీన్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే సెలబ్రేషన్స్ 2025 స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్‌లు హాజరయ్యారు. అనంతరం ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఈటల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్, స్వర్ణలత, వికే మహేష్, ఆర్కే శ్రీనివాస్, భాను ప్రకాష్, రాజ, మహేష్, మధు, అభిలాష్, తరుణ్, వివేక్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బైబిల్ కళాశాలకు రూ.2.40 లక్షల జరిమానా

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలోని భారత్ బైబిల్ కళాశాలలో జరుగుతున్న వరుస ఘటనలతో వార్తల్లో ఎక్కుతున్న విషయం తెలిసిందే. కాగా ఈ కళాశాల చెందిన అనాథ యువతికి లైంగిక వేధింపుల విషయంలో జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించగా ఇటీవల విచారణ చేపట్టారు. మరోవైపు విద్యుత్ చోరీకి పాల్పడుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులకు తనిఖీలు చేపట్టారు. అగ్రికల్చర్ మీటర్‌తో అనుమతులు పొంది కమర్షియల్ అవసరాలకు వాడుతున్నారన్న ఆరోపణలు రావడంతో ఇటీవల విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు దాడి చేశారు. ఈ ఘటనలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి భారత్ బైబిల్ కళాశాలలో కరెంటు సరఫరాను నిలిపివేసి రూ. 2లక్షల 40 వేల జరిమానాను విధించారు.

## మల్కాజిగిరి సీఐ సత్యనారాయణకు శుభాకాంక్షల వెల్లువ..



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నూతన సంవత్సర పురస్కరించుకొని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో గురువారం సీఐ సత్యనారాయణను గ్యార ప్రవీణ్ కుమార్, ఈ. రాకేష్‌లు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

## చర్లపల్లి శాటిలైట్ రైల్వే టెర్మినల్ నిర్మాణంలో సతీష్ బాబు కృషి భేష్



నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి శాటిలైట్ రైల్వే టెర్మినల్లో వంతెనలు, ఫ్లాట్‌ఫాం నిర్మాణంలో కీలక భూమిక పోషించిన పారిశ్రామికవేత్త కన్నెగంటి సతీష్ బాబు కృషి చర్లపల్లి పారిశ్రామికవాడకు వన్నెను తెచ్చాయని చర్లపల్లి ఫేజ్-3 పారిశ్రామికవాడ అధ్యక్షులు మియాపురం రమేష్ , ఉపాధ్యక్షులు మండా సురేష్ కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం చర్లపల్లి ఫేజ్-3 పారిశ్రామివాడ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో సతీష్ ఇంజినీరింగ్ ఎంటర్ప్రైజెస్ అధినేత కన్నెగంటి సతీష్ బాబును పారిశ్రామికవేత్తలు ఘనంగా సన్మానించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్లో పాదచారుల వంతెనలు, ప్లాట్‌ఫాంలు, ఇంటర్ మీడియట్ ఓవర్ హాలింగ్‌లను నిర్మాణం చేసిన సతీష్ బాబు కృషిని వారు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టును చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు శేషారెడ్డి, బాబర్ అలీ, సునీల్ జింతుర్కర్, వెంకట్ రామిరెడ్డి, కిరణ్, శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



• ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి

నవతెలంగాణ-కీసర

జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు. కీసర మండల పరిధిలోని అహ్మద్ గూడలో ఉమ్మడి కీసర మండల మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ.. లక్ష డప్పులు..వెయ్యి గొంతులు కార్యక్రమం ప్రభుత్వానికి వ్యతిరేకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేస్తానంటే కూడా అమరావతిలో చేయాల్సిన ఉద్యమాన్ని హైదరాబాద్ చేయాలనుకోవడం చాలా బాధాకరం అన్నారు. వర్గీకరణ ఉద్యమం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటే ఉంటూ వర్గీకరణ సాధించుకుంటామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. మాదిగలంతా పెద్ద ఎత్తున్న పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీసాల మల్లేష్, బక్కని నర్సింగ్ రావు, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధానకార్యదర్శి తుడుం శ్రీనివాస్, సమ్మయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగి మల్లేష్, చినింగని నర్సింహ్మ ,బాలయ్య, లింగం, బందెలా స్వామి, బక్కని కుమార్, బొడ జంగయ్య, మంచాల రాజలింగం, గరుగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ -శామీర్‌పేట



తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2వ వార్షికోత్సవం వేడుకలు పాఠశాల హెచ్ఎం వసంత కుమారి అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



జరుపడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ బోల్లబోయిన రాజు యాదవ్, నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,గుంతల కృష్ణారెడ్డి ,గట్టు ప్రణయ్ ,వీరా బ్రహ్మ చారి ,ఉపాధ్యాయులు తిరుమలేష్, సత్తిరెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఘట్కేసర్



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన గురువారం ఘట్కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుషాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..అవుషాపూర్ బవార్చి హెూటల్ సమీపంలో ఉన్న బస్టాండ్‌లో గుర్తు తెలియని (55) ఏండ్ల వ్యక్తి మృతదేహం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు ఆరా తీశారు. మృతుడు కొంతకాలంగా చుట్టుపక్కన ఉన్న కాలనీలలో భిక్షాటన చేస్తూ బస్‌స్టాప్‌లో ఉంటున్నాడని స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈసీ నగర్ సమగ్ర అభివృద్ధికి కృషి

• అధ్యక్ష, కార్యదర్శులు బి. శ్రవణ్ కుమార్, ఎం. జగ్గరాజు



నవతెలంగాణ - చర్లపల్లి

అందరి సహకారంతో ఈసీ నగర్ సమగ్ర అభివృద్ధి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన ఈసీ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు బి శ్రవణ్ కుమార్ ఎం. జగ్గరాజులు అన్నారు. ఇటీవల ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కో- ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఈసీనగర్ సొసైటీ ఎన్నికలు డిప్యూటీ రిజిస్ట్రార్ పి.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డైరెక్టర్లుగా గెలుపొందిన వారిలో అధ్యక్షుడిగా బి. శ్రవణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షురాలుగా సిహెచ్ పద్మిని, కార్యదర్శిగా ఎం.జగరాజు, కోశాధికారిగా కె.ఇందిరాలను కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, ఏపీఎస్ వర్మ, బి.బాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా రోడ్డు భద్రతా ఉత్సవాలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కే. వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం 32ఏండ్లుగా ఎలాంటి ప్రమాదం లేకుండా బస్సులను నడిపిన డ్రైవర్లు జి.వెంకటేశ్వర్లు, యు.కృష్ణ, బి.మహేందర్‌లను శాలువా కప్పి సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ సీఐ వై.హనుమాన్ గౌడ్,డిపో మేనేజర్ ఎ.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, సూపరింటెండెంట్ మెకానికల్ లక్ష్మణ్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి



• కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలోని కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్వో ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ పథకం కింద నగదుతో పాటు, తులం బంగారం ఎప్పుడు అమలు చేస్తే, అప్పుడు మీకు ఇదే విధంగా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులున్నారు.

## ఎన్‌వీ భాస్కరరావు, ఫాతిమా షేక్‌ల జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు ఎన్ వీ. భాస్కరరావు, మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్‌ల జయంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా ఎన్‌వీ భాస్కరరావు చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఫాతిమాషేక్ చిత్రపటానికి ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు, స్ఫూర్తి గ్రూపు నాయకులు రహీం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. ఎన్‌వీ. భాస్కరరావు హైదరాబాద్ నగరంలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మించారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలలో నిజమైన పోరాట స్ఫూర్తిని కలిగించి అనేక ఉద్యమాలు విస్తృతం చేశారన్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవ ఎంతో స్లాఘనీయమైందన్నారు. ఆయన మరణించి 40 ఏండ్లు దాటిన ఇప్పటికీ ఆయన స్ఫూర్తిని కార్యకర్తలు కొనసాగిస్తున్నారన్నారు. ఈ మధ్యనే 40 మంది తమ అనుభవాలతో భాస్కర్‌రావుపై ఒక పుస్తకాన్ని రాశారని చెప్పారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. ఫాతిమాషేక్ జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలేలతో కలిసి స్వయంగా తను విద్యను అభ్యసించి తర్వాత కాలంలో టీచర్‌గా తర్ఫీదుపొంది అనేక స్కూళ్ల నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. దాదాపు 150 ఏండ్ల ముందు మహిళలు చదువుకోవద్దని సమాజం కట్టడి చేసినప్పటికీ ఫాతిమాషేక్ చదువుకొని అనేకమందికి విద్యను అందించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు చెప్పటం గొప్ప విషయం అని చెప్పారు. అనంతరం సభికులందరూ వారి చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో మేము సైతం.. వ్యాస సంకలనం ప్రచురించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, శారద, గౌస్య, శోభ, కృష్ణమాచారి, రుక్కయ్య, జయ ప్రకాష్, శివన్నారాయణ, వెంకటేశ్వరరావు, పిబీ చారి, రహీం, శివప్రసాద్, గోపి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలకంగా ఉండాలి

• ఎంవీఐ ఉమా, రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

రోడ్డు ప్రమాదాల నివారణలోయువత కీలక భూమిక పోషించాలని ఎంవీఐలు ఉమా, రవీందర్‌రెడ్డిలు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా గురువారం ఉప్పల్‌లోని యువతకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక భూమిక పోషించాలని, రోడ్డు ప్రమాదాలపై యువత ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని, అందుకే తప్పకుండా రోడ్డు నియమ నిబంధన పాటించి, ప్రమాదా ల నివారణ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ శ్రీనివాస్, ఆర్టీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్కు అభివృద్ధికి రూ. 10 వేలు అందజేత



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులో పార్కు అభివృద్ధికి బీజేపీ నాగారం మున్సిపల్ కార్యదర్శి జూపల్లి నరేష్ రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, బి. సురేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి నరేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పచ్చదనంగా ఉండాలంటే పార్కు అభివృద్ధి చెందాలన్నారు. పార్కును కాలనీ వాసులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ- మేడ్చల్



గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి అంటే పల్లె వాతావరణం, పాడి పంటలు, భోగి మంటలు, ముగ్గులు అని కళాశాల కార్యదర్శి జే. త్రిశూల్ రెడ్డి తెలిపారు. ఎగసిపడే భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, పచ్చని పొలాలు అన్నీ ఎంతో ఆహ్లాదకరంగా కనువిందుగా ఉంటాయని సంక్రాంతి విశిష్టతను వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం మాట్లాడుతూ పండుగ సమయంలో రైతులు పండించిన పంట చేతికి వచ్చి వారికి లాభం చేకూరుస్తుందని, అందుకని సంక్రాంతిని రైతుల పండుగ అంటారన్నారు. సంక్రాంతి సంబురాల సందర్భంగా కళాశాల ప్రాంగణం ముగ్గులు, గాలి పటాలు, భోగి మంటలతో కోలాహలంగా మారింది. డూడూ బసవన్న విన్యాసాలు



ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏస్ఏసీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి,కోశాధికారి త్రిలోక్ రెడ్డి,డైరెక్టర్ డా.ఎ మోహన్,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, కన్వీనర్ పురుషోత్తం, ప్రసాద్, విద్యార్థులు ఉన్నారు.

## నాగారంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ 17 వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. అనంతరం ఫస్ట్ బహుమతి రూ.2500, సెకండ్ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000 అందజేశారు. కార్యక్రమం లో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, రాజు శ్రీనివాస్, సెరినిటీ స్కూల్ మేడం నోముల వసంత, కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, పుండరీకం, గౌస్, రంగారెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు .

## డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గురువారం గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్ నగర్ కాలనీలో రూ. 22 లక్షలతో జరుగుతున్న ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, నాయకులు భైరు అనిల్ కుమార్, నర్సింగరావు, నగేష్‌గౌడ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర హాస్పిటల్‌లో సంతాన సాఫల్యత శిబిరం



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలోని వజ్ర హాస్పిటల్‌లో గురువారం ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని ఈవీఏ ఐవీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో సంతనం లేని 500 మంది దంపతులు హాజరయ్యారు. ఈ క్యాంప్‌లో ఉచిత రిజిస్ట్రేషన్, కన్సలేషన్, ఉచిత ఎనాలాసిస్, ఉచిత త్రీడీ స్కానింగ్, ఉచిత వెరల్ మార్క్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య చింత, డాక్టర్ అఖిల కుర్మిల, డాక్టర్ జి. ప్రకాష్, డాక్టర్ రఘురాం నాయక్, డాక్టర్ సుహా చంద్రమౌళి, ఎండీ ప్రశాంత్, అడ్మిన్ డాక్టర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
11
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్
నేడు కేవీర్ ఫీడర్,బౌరంపేట్ విలేజ్ ఫీడర్, మల్లంపేట ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ ఫీడర్‌ల నిర్వహణ పనుల కారణంగా ఉదయం 11:00 గం॥ ల నుంచి సా 5:00 గం ల వరకు కేవీర్ కాలనీ, స్ప్రింగ్ వుడ్, జేఎస్ ఎస్ విల్లాస్, స్టెల్లింగ్ హెూమ్స్, ప్రణీత్ నేచర్ బౌంటీ మొదలైనవి.ప్రాంతం లో అలాగే బౌరంపేట్ విలేజ్, ల్యాండ్మార్క్ 2, కీర్తి హెూమ్స్ , అక్షయ్ డెవలపర్స్ , బ్లోమ్స్ , ప్రణీత్ మీడోస్ ,లలో అలాగే మల్లంపేట్ గ్రామం, హై-రైజ్ విల్లాస్, ఏపి ఆర్ విల్లాస్, జిఎ సి విల్లాస్, డ్రీమ్ వ్యాలీ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, ఆకాష్ లేఅవుట్, మారుతీ నగర్ మొదలైన ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట విద్యుత్ శాఖ ఏ ఈ బి.సాయికిరణ్ తెలిపారు. నేడు ఆర్ జి కే 1 ఫీడర్‌లో టీజీ ఎయమ్స్ నిర్వహణ పనుల కారణం గా ఉదయం 10.00 గం॥ల నుంచి మధ్యాహ్నం 01.00 గం॥ వరకు 60 గజాలు, ఆర్ జి కే బ్లాక్స్ ప్రాంతాలలో మొదలైన ప్రాంతాలలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని,ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డిపి పల్లి విద్యుత్ శాఖ ఏఈ. సురేందర్ రెడ్డి తెలిపారు.

## ట్రస్మా ప్రమాణ స్వీకారంలో కొలన్..




నవతెలంగాణ-దుండిగల్
తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మానేజిమెంట్ అసోసియేషన్ వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకరణ మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రటరీ ఐ.వి రమణ రావు, ట్రస్మా స్టేట్ ట్రేసురర్ ఎస్. జయ సింహ గౌడ్‌ను శాల్వాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్కూల్ యజమాన్యం వారు తదితరులు పాల్గొన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్
- యూజీసీ మార్గదర్శకాల పత్రాల దగ్ధం
- యూజీసీ మార్గదర్శకాలు ఫెడరలిజానికి ముప్పు
- యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం




నవతెలంగాణ-దుండిగల్
యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రాథోడ్ అన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో ఉపాధ్యాయులు, అకడమిక్ సిబ్బంది నియామకం. ప్రమోషన్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సి టీ మొదటి గేటు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్నపలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బం దికరంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడర లిజాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.

అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటి సారిగా పరిశ్రమ నిపుణులు ప్రభుత్వ రంగ అనుభవ జ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని తెలిపారు. ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుంచి వైదొలిగినట్టు సూచి స్తుందని.. విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుంది. ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం.. రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100 శాతం వెయిటేజీని ఇస్తుంది. అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు, బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు. ఇది అత్యాధునిక పరిశోధన నుంచి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది. అసోసియేట్ ప్రొఫెసర్, వైస్ ఛాన్సలర్ నియా మకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేదన్నారు. ఈ విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యూజీసీ నిబంధనల ముసాయిదా ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్య మాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కమిటీ సభ్యురాలు పవిత్ర, తెలుగు యూని వర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు రాము,రఘు, శ్రీను, నవీన్, శ్రీలత, శ్రీకాంత్, జ్యోతి, కృష్ణ, రాఘవ, రాజు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-దుండిగల్
మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఉమాగ్ అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీలత మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని, సూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశించడానికి మకర సంక్రమణ అని ఈ సంక్రమణాన్ని సంక్రాంతి అని తెలిపారు. సంక్రాంతిని మూడు రోజులపాటు జరుపుకునే పండుగని, మొదటి రోజున భోగి అని భోగిమంటలతో జరుపుకుంటారని తెలిపారు. రెండవ రోజు మకర సంక్రాంతిని, మూడవరోజు కనుమ పండుగని రైతు పశువులను అందంగా అలంకరించుకొని పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రతిరోజు తమ ఇండ్ల ముంగిళ్లను రంగవల్లులు, గొబ్బెమ్మలతో అలంకరిస్తారని, హరిదాసు కీర్తనలతో ఇంటి ముంగిటకు వస్తారని పేర్కొన్నారు. ఈ మూడు రోజులు చాలా ఆనందదాయకంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ టి వి రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే రైతులు తమ పంట చేతికి వచ్చే సమయం అని అందువలన దీని రైతులు చాలా ఆనందదాయకంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. సంక్రాంతిని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారని రైతులు చెమటోడ్చి పండిన పంట చేతికి వచ్చే సమయంలో సంక్రాంతి పండుగ వస్తుంది కాబట్టి రైతుల పండుగ దీన్ని అభివర్ణిస్తారు. ప్రతి విద్యార్థి చాలా చూడముచ్చటగా సాంప్రదాయక దుస్తులలో ఉన్నారని నైనానందకరంగా ఉందని అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం భోగి మంటలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టివిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పిఆర్వో రవి సుధాకర్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్డు పరిశీలన



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని, గోవింద్ హెూటల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హెూటల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. నేటి నుంచి సీసీ రోడ్డును వినియోగంలోకి తీసుకువస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### సాయి బాబా ఆలయంలో అన్న సమారాధనలో..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. సూరారం, ఆనంద్ నగర్ కాలనీకి చెందిన జిల్లెల్ల రెడ్డి బాబు అతని భార్య చిత్రశ్రీ ఏ పండు, (20) డిసెం బర్ 20, 2024 మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళింది. తన భర్త చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఎక్కడ ఆమె ఆచూకీ లభించలేదు. దాంతో చిత్ర శ్రీ ఏ పండు, భర్త జిల్లెల్ల రెడ్డి బాబు సూరారం పోలీస్ స్టేషన్‌లో జనవరి 9, 2025 గురు వారం ఫిర్యాదు చేశారు. సూరారం పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

## నీటి డిమాండ్‌ను సమర్థంగా ఎదుర్కోవాలి

- జలమండలి అధికారులతో ఎండీ,ఈడీ సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో
వేసవిలో నీటి డిమాండ్‌ను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత వేసవిలో అధికంగా ట్యాంకర్లు బుక్ చేసుకున్న ప్రాంతాల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది ట్యాంకర్ బుకింగ్, నీటి సరఫరా, డెలివరీ తదితర వివరాలను పరిశీలించారు. ఈ సారి నీటి డిమాండ్‌ను మరింత సమర్థంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే ట్యాంకర్లు, ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లు, నీటి మోతాదు పెంచుతామని చెప్పారు. గతంలో అధికంగా ట్యాంకర్లు బుక్ చేసిన వినియోగదారులను సర్వే చేసి గుర్తించారు. వీరి ప్రాంగణాల్లో బోర్లు, భూగర్భ జలాలు ఎండిపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఇలాంటి వినియోగదారుల ఇళ్లల్లో సర్వే చేపట్టామని, ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వారు ట్యాంకర్ల యజమానులతో సమావేశమయ్యారు. వేసవిలో ట్యాంకర్ల పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా అల్వాల వనజ అశోక్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా )రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట డివిజన్,జగద్గిరి నగర్ లోని అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల చైర్మన్,కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు.ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో అల్వాల వనజ అశోక్ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో సంబంధిత రాష్ట్ర ప్రతినిధుల బృందం ప్రమాణ స్వీకారం చేయించారు.

**నిరంతరం సేవలందిస్తా:అల్వాల వనజ అశోక్..**

**కరస్పాండెంట్ స్థాయి నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు....**

జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుంచి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ (క్యూ.ఏం.ఆర్.ఎస్.సి.ఏ) ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షురాలుగా,ట్రస్మా మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా,జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలులుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వనజ అశోక్ మాట్లాడుతూ...గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణం చేసిన వనజకు పలువురు కరస్పాండెంట్లు పుష్పగుచ్చాలు అందజేస్తూ శాలువాతో సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.

## శ్రీవారి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ (దేవాదాయ ధర్మా దాయ శాఖ) నూతన కమిటీ ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమం గురువారం ఆలయ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాం గ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణమాచార్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్‌గా కానుగంటి నరేందర్ రెడ్డి ధర్మకర్తల మండలి డైరెక్టర్లుగా శ్రీనివాస్ చారీ రవీందర్, రాజు, వేణు గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈవో వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఫిబ్రవరి మూడున ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మెూత్సవాలను విజయవంతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు కంకణ బద్దులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వి.గణేష్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు టి.లక్ష్మ రెడ్డి, వి.క్రిష్ణ గౌడ్, రషీద్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-మేడ్చల్
గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ అనగానే మనకు గుర్తొచ్చేవి పల్లె వాతావరణం, పాడి పంటలు, భోగిమంటలు, ముగ్గులు కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి అన్నారు. ఈ పండుగకి ఎగసిపడే భోగి మంటలు రంగురంగుల ముగ్గులు పచ్చని పైరుగల పొలాలు అన్నీ ఎంతో అందంగా ఆహ్లాదకరంగా కనువిందుగా చేస్తాయని ఆయన తెలిపారు. తదనంతరం ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం మాట్లాడుతూ ఈ పండుగ సమయంలో రైతులు పండించిన పంట చేతికి వచ్చి వారికి లాభం చేకూరుస్తుంది. కాబట్టి దీనిని రైతుల పండుగ అని కూడా అంటారు. అందుకు తగట్టు మనం మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాల ప్రాంగణం అంతా ముగ్గులు, గాలి పటాలు, భోగి మంటలతో కోలాహలంగా మారింది. డూడూ బసవన్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎస్ఏసి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్ జె నర్సింహా రెడ్డి, కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి. కోశాధికారి త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా.ఎ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథంచ కన్వీనర్ కె.పురుషోత్తం ప్రసాద్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులున్నారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న ప్లాస్టిక్

- పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్‌ను నిషేధించాలని ప్రముఖ పర్యావరణ వేత్త, ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ పరిశ్రమలు, విక్రయదారులు, జీహెచ్ఎంసీ అధికారులు , నాణ్యతలేని కవర్లు తయారుచేసి మార్కెట్లో విడుదల చేస్తున్నరన్నారు. పరిశ్రమలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధకరం అన్నారు. మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్‌లు దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లతో హైదరాబాద్‌ను చూస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాలకు నాణ్యతలేని కవర్లు ఇవ్వడం భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వాళ్లమవుతామని విచారణ వ్యక్తం చేశారు. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్ దేవస్థానంలకు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ ఇస్తరాకులు ఇవ్వకుండా నోటీసులు ఇవ్వాలని కోరారు. త్వరలో జరగ బోయే జాతరలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం నీళ్ల, కరెంట్, వైద్యం, పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బందిని పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టిన సందర్భంగా.. దేవస్థాన కమిటీలకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నోటీసులు ఇచ్చి నిరోధించాలని కోలా రవీందర్ ముదిరాజ్ డిమాండ్ కోరారు.

## ఇరుముడి పూజలో ఎర్రబెల్లి సతీష్ రావు



నవతెలంగాణ-కూకట్ పల్లి
ఆల్విన్ కాలని డివిజన్, వాంబే కాలనీ బీఆర్ఎస్ నాయకుడు రాజు ఆహ్వానం మేరకు.. శబరిమల యాత్ర బయలు దేరుతున్న సందర్భంగా.. కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో, ఇరుముడి కార్యక్రమం జరుగుతుండడంతో, డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, వెంకటేష్ నాయుడు, అక్షయ్, ధన్వీర్, ప్రవీన్, నజీర్ త్రివేణి పాల్గొన్నారు.

## ఊరెళ్లేవారు జాగ్రత్తలు వహించాలి

- సీఐ ఎస్.భరత్ కుమార్



సంక్రాంతి పండగ జరుపుకోవడానికి సొంత ఊరుకు వెళ్లేవారు తమ ఇండ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూరారం సీఐ ఎస్. భరత్ కుమార్ అన్నారు. ఊరేళ్ళే వారు ఇంట్లో విలువైన వస్తువులను, నగదు ఉంచొద్దని, బ్యాంక్ లాకర్లలో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటి ముందు చెప్పులు ఉంచాలని, బయటగేటుకు లోపల నుంచి తాళం వేయాలన్నారు. ఇంటి ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. పేపర్, మిల్క్ బాయ్స్‌ను రావొద్దని చెప్పాలని, బీరువాల్లో బంగారు అభరణాలు, నగదును పెట్టొద్దని సూచించారు. ఇంటి ముందు ముగ్గులు వేసే టప్పుడు బంగారు అభరణాలు కనిపించకుండ చూసుకోవాలన్నారు. ఊరు వెళ్ళే ముందు స్థానికులకు, నమ్మకస్తులకు, పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. సంక్రాంతి పండుగ సమయంలో చాలా మంది తమ సొం త ఊళ్లకు వెళ్తుండడంతో దొంగతనాలు జరిగేందుకు వీలు లేకపోలేదన్నారు. దొంగతనాలు అరికట్టేందుకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామ న్నారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు బస్తీలలో, కాలనీ లలో గస్తీ విధిస్తారన్నారు. కాలనీలలో గుర్తు తెలి యని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని, లేదా 100కు సమాచారం ఇవ్వా లని సీఐ భరత్ కుమార్ సూచించారు

## కూకట్‌పల్లి డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లి ఈర్‌టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎడిషినల్ డీసీపీ వీరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా.. డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వారి అనుభవాలను కూలంకషంగా వివరించారు. డ్రైవింగ్ సమయంలో ఏకాగ్రతతో బస్సులను నడపాలని సూచించారు. సెల్ ఫోన్‌లు వాడొద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ ఆర్ఎం కవితా రూపాల, కూకట్‌పల్లి డిపో డి.ఎం.డి.హరి. సి.ఐ శ్రీలత, ఎం.ఫ్ రాజేశ్వరీ, డిపో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### సంక్రాంతికి పుష్పక్ బస్సులు..



సంక్రాంతి పండగ సందర్భంగా.. ప్రయాణి కుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని పుష్పక్ బస్సులను నడుపుతు నట్టుగా తెలియజేశారు. సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ప్రయాణికులు ఓపిగ్గా ఉండాలని కూకట్‌పల్లి డివిజన్ డీప్యూటీ ఆర్.ఎం.కవితా రూపాల తెలిపారు.
-కూకట్‌పల్లి డివిజన్ డీప్యూ టీ ఆర్.ఎం.కవితా రూపాల

## మహిళల ప్రతిభను వెలికి తీయాలి

- మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
మహిళలు,యువతులు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని మాజీ కౌన్సిలర్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ వరమ్మ అన్నారు. ఈ మేరకు గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని.. ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు."మహిళా సమైక్య" మహిళల ఆధ్వర్యంలో.. 12 న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి,రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి కార్మిక నాయకులు చింతల నాగరాజు, జాతీయ కార్యదర్శి బుధాల అమర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు ఎం.జనార్ధన్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు వి.గణేష్ లు పాల్గొంటారని మహిళలు తొమ్మిది గంటలకు పేరు నమోదు చేసుకోవాలని ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్టు నిర్వాహకులు జె.మంగ, తిరుపతమ్మ, సులోచన, సత్యలక్ష్మి, తెలిపారు.

## నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేటీసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, ఐటీ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రజాసమస్యలను వెలికితీ సి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినం దనీయమని, ప్రజల మన్ననలు పొందుతూ.. మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## మురుగు కాలువలు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ మురుగునీటి సమస్య పరిష్కరించేందుకు రోడ్ల పరిస్థితిని గమనించేందుకు గురువారం డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆర్ఆర్‌నగర్ రోడ్ నెంబర్ 6లో రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీ ప్రతినిధులు శ్రీనివాసరావు, కరుణాకర్ రెడ్డి, చలపతి, చక్రధర్, మురళీధర్ గౌడ్, రఘునాథ్, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## డాక్టర్ ముజీబ్‌కు సన్మానం




నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని లలితకళాతోరణంలో 2025 నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనికి(ముజీబ్).. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, ఎం.భాస్కర్, ఈసీ మెంబర్లు ముజాహిద్, ప్రియాదేవ్ ఠాకూర్, వారి కార్యవర్గంతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఖాలీద్ అహ్మద్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ మెంబర్లు ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్, ఎక్సైజ్ యూనిట్ సభ్యులు కుత్బుద్దీన్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, మిత్రులు బ్రిజ్ మోహన్, డీఈవో కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఆయనకు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాజ్యాధికారమే బీసీల లక్ష్యం



- బీసీ సంఘాల నాయకులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో, శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్‌లు అమలు చేయాలంటే బీసీలు తమ ఓటు బీసీ నాయకులకే వెయ్యాలనీ, రాజ్యాధికారంలోకి వచ్చి నూతన చట్టాలు రూపొందిస్తేనే బీసీల జీవితాలు పురోగతిని సాధిస్తాయని, లేదంటే ఓటు వేసే బానిసలుగా, హక్కుల కోసం బిక్షగాళ్లుగా, జీవించాల్సి వస్తుందని బీసీ కుల సంఘాల నాయకులు అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నవ సంఘర్షణ సమితి, బీఎల్ఎఫ్, బీసీఎఫ్, బీసీ ఫెడరేషన్ నాయకులు నాగముని, చిన్నరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జై హింద్ గౌడ్, శ్రీశైలం ముదిరాజులు, పలువురు బీసీ కుల సంఘాల నాయకులు పలు తీర్మానాలు చేస్తూ మాట్లాడారు. రాష్ట్రం వస్తే జీవితాలు మారతాయని బీసీలు ప్రాణత్యాగాలు పోరాటాలు చేసినా చివరికి నిరాశే మిగిలిందనీ అగ్రకుల పాలకులు బడ్జెట్‌ను అభివృద్ధి పేరిట దొడ్డిదారిన దాచుకొని స్వంత ఖాతాల్లోకి దాచుకున్నారని విమర్శించారు. బీసీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కార్పోరేషన్లకు నిధులు కేటాయించకుండా కాలం గడిపి ఎన్నికలప్పుడు మాత్రం దోచుకున్న డబ్బును వెదజల్లుతూ మళ్ళీ, మళ్ళీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తూ ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఇకనైనా బీసీలు రాజ్యాధికారం సాధిస్తేనే వారి జీవితాలు బాగుపడతాయని తెలుసుకొని పోరాటం చెయ్యాలన్నారు. రాజ్యాధికార సాధనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని బీసీలకు పిలుపునిచ్చారు. ఈ చర్చావేదికలో బోయపల్లి లింగస్వామి, పంజాల శ్రవణ్ కుమార్, బత్తుల సిద్దేశ్వర్, మహేష్ గౌడ్, కాటం యాదయ్య, వెంకటేశ్ గౌడ్, పిట్లంపల్లి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ వీసీతో పార్ట్ టైమ్ టీచర్స్ భేటీ



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్ట్ టైం అధ్యాపకులు గురువారం ఆర్ట్స్ కళాశాల నుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లోని సెనేట్ హాల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ వీసీ ప్రొ. కుమార్‌తో వారు చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి మాట్లాడుతూ.. పార్ట్ టైం టీచర్లు కేవలం 6000 జీతాలు మాత్రమే తీసుకుంటూ 12 నెలలు పని చేస్తూ దినదిన గండం నూరేండ్ల ఆయుషులాగా జీవితాలను వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉండి కూడా చాలా దయనీయమైనటువంటి పరిస్థితిలో విశ్వవిద్యాలయాల్లో పని చేసే పార్ట్ టైం అధ్యాపకులు ఉండడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్ట్ టైం అనేటటువంటి పేరు ఉండడంవల్ల సర్వీస్ కౌంట్ కావట్లేదు అనేటటువంటి విషయాన్ని వీసీకి దృష్టి కి తీసుకు వెళ్లారు. యూనివర్సిటీ అధికారులు పార్ట్ టైం అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్‌గా అప్డేట్ చేయాలని, తద్వారా విశ్వవిద్యాలయాల్లో విద్యా వ్యవస్థ యొక్క క్వాలిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన ఓయూ వీసీ ప్రభుత్వంతో చర్చించి ఈ సమస్యను అతి తొందరలో పరిష్కరిస్తానన్నారు. సానుకూలంగా స్పందించారని పార్ట్ టైమ్ టీచర్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ.జితేందర్ నాయక్. ఓయూ, వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో గ్లోరియస్ మిస్, మిసెస్, రాయల్ మిస్టర్ ఇండియా పోటీలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ వేదికగా గ్లోరియస్ మిస్, మిసెస్, రాయల్ మిస్టర్ ఇండియా పోటీలు ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్నట్టు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ మాజీ జాతీయ అధ్యక్షుడు అజయ్ కుమార్ అగర్వాల్ ప్రకటించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీఐ, షిమెరింగ్ స్టార్ లైట్ క్రియేషన్స్ ప్రతినిధులు స్నేహల్, క్రాంతి కుమార్ పాల్వాయి, సబీనా, నిరూప పటేల్‌లతో కలిసి పోటీలకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ.. జేసీఐ, షిమెరింగ్ స్టార్ లైట్ క్రియేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో ఈ పోటీలు ప్రతిష్టాత్మకంగా పార్క్ హోటల్‌లో నిర్వహిస్తున్నట్టు, ఇప్పటికే ఈ పోటీలకు సంబందించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, ఈ పోటీల ద్వారా సమీకరించే నిధులను సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోస్తున్నట్టు ఆయన తెలిపారు.

# కావేరి వసతిగృహ విద్యార్థుల రాస్తారోకో..

- క్వాలిటీ లేని మెస్.. బిల్స్ మాత్రం అధికం
- ఔటర్స్ వచ్చి గర్ల్స్‌ను ఇబ్బంది పెడుతున్నారు
- బస్తీ వాసులు రోడ్డుకు పక్కనే చెత్త వేస్తున్నారు
- కుక్కల సంచారం పెరిగి దుర్వాసన
- వాటర్ ప్యూరి ఫైడ్ కావడం లేదు
- కావేరి వసతి గృహ విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

మెస్ క్వాలిటీ లేదు కానీ, మెస్ బిల్స్ మాత్రం అధికంగా వస్తుందంటూ.. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల, కావేరి వసతిగృహ విద్యార్థులు గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. మెస్‌లో అపరిశుభ్రంగాగా ఉంటుందని, వాటర్ ప్యూరి ఫైడ్ కావడం లేదని, మెస్ హాల్లో ఉద్యోగులు సరిపడ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వసతిగృహం వెళ్లే దారిలో విధి దీపాలు వెలిగడం లేదని, ఔటర్స్ వచ్చి ఓయూ గర్ల్స్‌ను ఇబ్బంది పడుతున్నారని, ఇదే దారి వెంట పలువురు డ్రైవింగ్ నేర్చుకుంటున్నట్టు, స్థానిక బస్తీ వాసులు రోడ్డుకు ప్రక్కనే చెత్త వేస్తుండంతో కుక్కల సంచారం పెరిగి, దుర్వాసన సమస్యతో బాధపడుతున్నాట్టు చెప్పారు.

**పరిష్కరనికి కృషి..**

రాస్తారోకో వద్దకు చేరుకున్న ప్రిన్సిపాల్ ప్రొ.గుండా ప్రభాకర్, చీఫ్ వార్డెన్ డా.శ్రీనివాస్ మెస్‌లో క్వాలిటీ అందజేస్తామని మెస్ బిల్స్ సమీక్ష చేస్తామని హామీ ఇచ్చారు. వారు వసతిగృహంకు వెళ్లి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అనంతరం ప్రతి విద్యార్థిని అడిగి సమస్యలు పరిష్కరించడానికి నోట్ చేసుకున్నారు. త్వరలోనే ఓయూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

- పెప్సీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం



నవతెలంగాణ-ఓయూ

సంఘటితంగా ఉండటం ద్వారా కుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాల ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. ఓయూ గెస్ట్‌హౌస్‌లో గురువారం పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పెప్సీ) క్యాలెండర్‌ను కోదండరాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన ద్వారా అన్ని వర్గాల నిష్పత్తి స్పష్టతకు వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు. పెరిక కులస్తుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కులగణన ద్వారా అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన వ్యవహారం ఆషామాషీ కాదని పెప్సీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకు పూనుకున్నారని అన్నారు. మేమెంత ఉన్నామన్నది మాకు ఇప్పటికీ తెలువక, తమకు దామాషా ప్రకారం రావాల్సిన పదవులు, హక్కులు ఇప్పటికీ లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల వసతి గృహం వ్యవస్థపాక సభ్యులు, ఏడ్మా నర్సింగ రావు, పెప్సీ నాయకులు గుమ్మళ్ళ మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అకా రాధాకృష్ణ, బేడుద వెంకటయ్య, శ్రీరామ్ వీరయ్య, మేడిశెట్టి శ్రీనివాస్ రావు, పెప్సీ, పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మురుగు నీటి శుద్ధి ఘన విజయం





నవతెలంగాణ-బంజారాహిల్స్

బల్కాపూర్ నాల ద్వారా రోజూ హుసేన్ సాగర్‌లోకి వెళ్లే 100 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుభ్రపరచేందుకు ఖైరతాబాద్ వాటర్ బోర్డ్ ప్రధాన కార్యలయంలో అధికారుల ఆధ్వర్యంలో నూతన సాంకేతికతను ఓయూ ప్రొఫెసర్ వెంకటేశ్వర్, మాజీ మైనారిటీ చైర్మెన్ ఎం. సోల్మన్ రాజు, జి.అరవింద్ కుమార్ ప్రయోగించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధకుల నేతృత్వంలో అభివృద్ధి చేసిన సి.వి.ఆర్ టెక్నాలజీ ద్వారా ఈ పని విజయవంతంగా పూర్తయిందనీ ఓయూ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పద్ధతిలో అల్యూమినియం సల్ఫేట్, ఐరన్ సల్ఫేట్ వంటి రసాయనాలను వినియోగించి 99% శుభ్రత సాధించారు. శుభ్రపరచిన నీరు పంటల సాగు, చేపల పెంపకం వంటి అవసరాలకు ఉపయోగపడుతోందని, ప్రస్తుత నది కాలుష్య సమస్యలకు దీని ద్వారా పరిష్కారం చూపవచ్చన్నారు. సి.వి.ఆర్ టెక్నాలజీ పర్యావరణ హితం, ఆర్థిక లాభాలు, నీటి నాణ్యత పెంపుతో నది పునరుజ్జీవనానికి కీలక సాధనంగా నిలుస్తుందని నిపుణుల అభిప్రాయాన్ని వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

- ఓయూలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమ
- రౌండ్ టేబుల్ సమావేశంలో మందకృష్ణ మాదిగ




నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న, హైదరాబాద్‌లో నిర్వహించనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై గురువారం ఓయూ దూరవిద్య కేంద్రంలో కాన్ఫిరెన్స్ హాల్‌లో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా" దరువు ఎల్లన్న, డా" నలిగంటి శరత్ చామర్ సమన్వయం చేసి సభ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ హాజరైయ్యారు. మంద కృష్ణ మాట్లాడుతూ..గౌరవ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు సాధిస్తే వర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణను మూడుసార్లు సాధించామని అయిన ఇప్పటికీ స్వార్థపర కొంతమంది మాలలు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణకు అడ్డుపడుతూ కొంతమంది చర్యల వల్ల సమాజంలో మాలలు చీదరించబడుతున్నారని, వర్గీకరణ ఉద్యమానికి సమాజంలోని అన్ని వర్గాల మద్దతు ఉంటే వర్గీకరణ వ్యతిరేకులు మాత్రం ఒంటరి వాళ్ళు అని అన్నారు. అంతిమ పోరాటంగా ఒక సాంస్కృతిక ఉద్యమాన్ని ముందు పెట్టి మాదిగల అస్తిత్వమైన డప్పుతోనే యుద్ధం చేయబోతున్నామని ఫిబ్రవరి 7న నింగి నేల దద్దరిలేలా మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించే విద్యార్థి సంఘాల నాయకులు న్యాయబద్ధమైన వర్గీకరణ పోరాటంలో మొదటి నుండి అండగా ఉన్నారు. ఈ అంతిమ పోరాటంలో కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమ నేత డా.పృథ్వీరాజ్ యాదవ్, ఇస్మాయిల్, డా.దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్, డా.పుల్లారావు యాదవ్, అంతడుపుల నాగరాజు, గుడిపల్లి రవి, మాట్ల తిరుపతి, సోమారపు మురళీకృష్ణ, డా.బండారి వీరబాబు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, డీబీఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, ఎబిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గ్యార నరేష్, ఉదయ్ కుమార్, పీడీఎస్‌యూ హైదరాబాద్ సెక్రెటరీ శ్రీను, పీడీఎస్‌యూ నాయకులు శ్యామ్, బీసీ పరిరక్షణ సమితి వడ్డేపల్లి రాకేష్, దళిత, బహుజన, వామపక్ష ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భూ కుంభకోణంపై ప్రభుత్వం స్పందించాలి

- వెలిమెల గ్రామస్తులు




నవతెలంగాణ-బంజారాహిల్స్

తమ గ్రామంలో జరుగుతున్న వేల కోట్ల భూ కుంభకోణంపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేయాలని వెలిమెల గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు మహిపాల్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, విశ్వేష్ గౌడ్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ అన్నారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న రామచంద్రాపూర్ మండలంలోని వెలిమెల గ్రామంలో అరవై ఎకరాలు, ఆ పక్కన కొండకల్ గ్రామంలో యాభై ఎకరాల బిల్లా దాఖల భూముల్లో గిరిజనులు గత అరవై ఏండ్ల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. మూడేండ్ల క్రితం రెండు ప్రయివేట్ కంపెనీలకు చెందిన వ్యక్తులు ఈ భూమి తమకు కేటాయించబడిందని గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిపై హక్కుల కోసం 1994 లోనే గిరిజనులు కోర్టును ఆశ్రయించారని, కోర్టు గిరిజనుల దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించినా అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ప్రభుత్వం గిరిజనులకు న్యాయం చేసి వారికే కేటాయించాలని వారు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటన విచారకరం

- టీటీడీ భద్రత విషయంలో విఫలమైంది
- కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని, తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనంకోసం టోకెన్లు జారీచేసే కేంద్రాల వద్ద తొక్కిసలాట ఒక పెనువిషాదం, అత్యంత విచారకరమని కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతిలో ఇటువంటి విషాద ఘటన నిజంగా శోచనీయమన్నారు. ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పవిత్రతకు ప్రతీకగా భావించే తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇటువంటి ఘోరఘటన నిరంతం వచ్చే లక్షలాది భక్తులు తమ రక్షణ విషయమై భయభ్రాంతులౌతున్నారనీ, ఎంతో పకడ్బందీగా, సజావుగా దర్శనం కల్పించే టీటీడీ భక్తుల భద్రత విషయంలో ఎలా విఫలమైయ్యిందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అమె ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యత వహించవలసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని, భక్తుల భద్రతను కాపాడే చర్యలను తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి పోలీసులు ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో సీఐ నాగరాజు గురువారం తిరుమలగిరి చౌరస్తాలో రాత్రి స్థానికులకు సైబర్ నేరాలు, మహిళా రక్షణ మాదక ద్రవ్యాలు అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## శబరిమలైకి బయలుదేరిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం శబరికి బయలుదేరారు. అంతకుముందు బొల్లారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ఇరుముడిని తలపై పెట్టుకుని అనుచరులతో కలిసి వెళ్లారు. సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి ఆలయానికి వచ్చారు.

## వైకుంఠ ఏకాదశికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-బేగంపేట్

వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకొని సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసామని ఆలయమంతా విద్యుత్ దీప కాంతులతో విరాజల్లుతుందని ఆలయ ఈవో జి. సత్యన్నారాయణ తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్పల్లిలోని తన కార్యాలయంలో అర్చకులు కలిసి శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆహ్వాన పత్రికను ఇచ్చారు. వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి తప్పకుండా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, ముఖ్య అర్చకులు పరశు రాం రవీంద్ర చార్యులు, రిపుంజై శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఓయూలో కొనసాగుతున్న హిందీ సెమినార్



నవతెలంగాణ-ఓయూ

హిందీ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతాఫల్‌మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర హిందీ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో 'అనువాదం-మారుతున్న దృక్పథాలు అభివృద్ధి చెందుతున్న అవకాశాలు' అనే అంశంపై ఓయూలో మొదలైన సెమినార్ గురువారం రెండవ రోజుకు చేరుకుంది. రెండవ రోజు సెమినార్‌లో అనువాదం గురించిన పలు అంశాలపై వక్తలు చర్చించారు. చర్చా స్వాగత ప్రసంగంలో డా.సి.కామేశ్వరి సెషన్ యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని హైలైట్ చేస్తూ.. అనువాదం యొక్క ప్రస్తుత దృక్పదాన్ని వివరించారు. ఈ సభకు అధ్యక్షత ప్రొ. నానా సాహెబ్ గోరె వహించారు. చర్చ ప్రారంభంలో బి.డి.ఎల్ ఉపాధ్యక్షులు హోమనిధి శర్మ సాంకేతిక రంగాలలో అనువాదంతో సహా భాష యొక్క వివిధ అనువర్తిత కోణాలపై ప్రసంగిస్తూ.. సాంకేతిక పద్ధతి సాహిత్యం యొక్క అనువాదంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి విశ్లేషణ చేసారు. ఇదే సెషన్‌లో డైలీ హిందీ మిలాప్ పత్రిక ముఖ్య ప్రతినిధి ఎఫ్ఎం సలీం ప్రసంగిస్తూ.. మీడియా యొక్క భాషా నిర్మాణాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలోని మూడో సెషన్లో ప్రొఫెసర్ మహమ్మద్ రషీద్ ఇస్తాంబుల్ విశ్వవిద్యాలయం టర్కీ నుంచి వర్చువల్‌గా సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. భారతీయ అనువాద సాహిత్య సంపత్తిని కొనియాడారు. బేజింగ్ ఫారిన్ స్టడీస్ విశ్వవిద్యాలయం చైనా నుండి సదస్సులో వర్చువల్ గా పాల్గొన్న డా. వికాస్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. భారతీయ భాషల నుంచి చైనాకు పలు గ్రంథాలు అనువాదం అయ్యాయని తెలిపారు. ఇటువంటి సదస్సుల వలన మరిన్ని అనువాదాలు భవిష్యత్తులో జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ నాలుగో సెషన్‌లో రాజభాష విభాగం భారత ప్రభుత్వంకి చెందిన శ్రీ రాజేంద్రప్రసాద్ వర్మ కంప్యూటర్ సాంకేతికత గురించిన వర్క్ షాప్‌ను ప్రదర్శించారు. ఆద్యంతం ఆసక్తిగా జరిగిన ఈ సాహిత్య కార్యక్రమంలో సీతాఫల్ మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.రామచంద్రం, డా.ప్రభు, డా. అనుపమ, ప్రొ.మాయాదేవి, డా.సంగీతావ్యాస్, డా. పంకజ్ మెహతా, డా. సుధా, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సాహిత్య అభిమానులు, కవులు, రచయితలు సెమినార్‌లో పాల్గొన్నారు.

# నవతెలంగాణ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఖాలీద్ అహ్మద్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ మెంబర్లు ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్, ఎక్సైజ్ యూనిట్ సభ్యులు ఖుదుబుద్దీన్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, మిత్రులు బ్రిజ్ మోహన్, డీఈవో కార్యాలయ ఉద్యోగులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# నవతెలంగాణ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన జేటీసీ రమేష్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ప్రజాసమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, ఏవో హనుమంతేశ్వర్ రావు పాల్గొన్నారు.



సైదాబాద్ మండల డిప్యూటీ ఈవో రాధాకృష్ణ, డిప్యూటీ ఐవోఎస్ వరప్రసాద్ రెడ్డి గురువారం పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందడి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు అంజనేశ్వరరావు, కార్యదర్శి కె.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

## త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నామని మాజీఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి గ్రామానికి చెందిన వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కే ఎల్ ఆర్ ను కలిసి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుబంధు, పెన్షన్లు ఇస్తామన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్స్, అన్ని బకాయిల చెల్లింపులు చేసేలా ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

## PUBLIC NOTICE

The general public is hereby informed that my client, Sri. SamaThirupathi Reddy, S/o Sama Chandra Reddy, aged about 56 yrs, occupation: Bussiness, residing at H.No:16-11-726/A ,Gaddiannaram, Opposite. Pranathi Apartments, P&T Colony, Dilshuknagar, Saroorr nagar Mandal, Hyderabad, Ranga Reddy district.500070, has lost the original sale deed document, vide No: 3668/1992. This document pertains to the sale deed linked to his property, which consists of all that piece and parcel of land bearing Plot No: 11, measuring an area of 212 square yards (equivalent to 177.25square meters), in Survey No:78/అ, 78/ఆ situated at Munaganoor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, 501505. The document was lost while my client was travelling from his house to theXerox shop at Konark Theatre, Dilshuknagar, Hyderabad, on 8th January 2025 at 10 A.M. If anyone finds this document, please return it to my client, Sri. SamaThirupathi Reddy, at the address above. My client will give a suitable reward.

I further caution that no one should deal with the above-mentioned property based on the lost sale deed. Any such dealings will be considered null and void.

Yours faithfully
Sd. ( K.Sri Rama Murthy)
Advocate.
Plot No.963, BesidesHayathnagar Court, Raghavendra Colony Phase-II, Hayathnagar, Hyderabad. 501 505.
Mob.9440929958

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR**
**I.A.No. OF 2024 IN CMA.SR.No.7840 OF 2024**

Between:
D.R.B.R.Agro Pvt.Ltd & Another A.Anitha & Others ...Petitioners/Appellant
AND
To,Gyaneshwar S/o.Gopal, Aged: 41 Years, Occ:Business, R/o.6-1-883, Khairtabad, Hyderabad. ...Respondent No. 3

Whereas, the above-named petitioners/petitioners herein filed an I.ANo./2024 in CMA Sr.No.7840/2024 to condone the delay of [13] days for filling above CMA which is filed against the order dated 02-04-2024 in I.A.No.311/2018 in I.A.No.359/2014 in O.S.No. 48/2004 passed by the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District, At:Chevella. You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 21 st day of January 2025 at 10.30 o' clock in the forenoon to show cause of against the applications failing which, the said applications will be heard and determined ex-parte. Given under the hand and seal of this court this 31 st day of December 2024.

**//By order of the Court//**
**(VIVEK JAIN)**
**Advocate**
Office At:#3-6-305/8, Avanthinagar Colony Basheerbagh, Hyderabad-500029

**BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION - III AT: HYDERABAD**
**C.C. No. 412 OF 2024**

BETWEEN
Mr.Dudyala Rajendra Prasad ....Complainant
And
M/s.Bhuvanteza InfraProjects Private Limited & 3 Other ...Opposite Parties

**SUMMONS**

To,
(1)M/s.Bhuvanteza Infra Projects Pvt. Ltd., Registered under The Companies Act, 1956, Rep. by its Managing Director, Mr. Chekka Venkata Subrahmanyam, Corporate Office at H. No.: 8-2-248/B, Flat No.: 201, 2 nd Floor, Lumbini Amrutha chambers, Road No. 3, Banjara Hills, Hyderabad, Telangana –500 082.
(2)Mr.Chekka Venkata Subrahmanyam, S/o.Sri Raja Chetty, Aged about 44 years, H. No.: 15-31-RTP-1, Flat No. 406, 24 th Block, Rain Tree Park Malaysian Township, Kukatpally, Hyderabad – 500 072.
(3)Smt.Chekka Bhagya Lakshmi, W/o. Mr.Chekka Venkata Subrahmanyam,Aged about 40 years, Occ.:Authorised Signatory of M/s. Bhuvanteza Infra Projects Pvt. Ltd., H.No.:15-31-RTP-1, Flat No. 406, 24 th Block, Rain Tree Park Malaysian Township, Kukatpally, Hyderabad – 500 072.
(4)Sri Jangala Pramod Krishna S/o.Dharmaiah, Aged about 70 years, Occ.:Business, H.No.: 3-3-549, Rangrez Bazar, Secundera bad, Hyderabad, Telangana.

Take Notice that the above C.C. is filed by Complainant for Refund of Sale Consideration along with Compensation and Damages against the above Opposite Parties No.1 to 4. The case is posted to 07.02.2025 at 10.30 a.m., for all the above four Appearance, before Hon'ble District Consumer Disputes Redressal Commission-III, at Hyderabad,either in person or through a Counsel, if you fail to attend before the above Hon'ble Commission-III on the said day, the matter will be heard and decided in your absence as per Law.

**(BY ORDER OF THE HON'BLE COMMISSION-III)**
**Dr. B. MANOJ KUMAR**
O/o. TheLawMan™
Advocates & Arbitrators,
H. No.: 8-3-36, M.C. No.: 1000, Second Bazar, Secunderabad.
tlmindia@gmail.com,
880 1681 999.

**IN THE COURT OF THE II ADDL DISTRICT JUDGE RANGA REDOY DISTRICT, AT: L.B.NAGAR**
**EP.No:2353 of 2021 IN O.S.No.654 of 2008**

BETWEEN:
Akber Shareef and Another ...D.Hr
AND
Malan Bee and Others ...J.Dra

**NOTICE**

To
1)Malan Bee W/o Miohd Aljaz Ahmed, Occ: Household
2)Mumtaz Begum W/o Mond Raheem, Occ Household
3)Sabera Begum @Choti Bee W/o Syed Burhan,Occ:Household
4)Tahera Begum W/o Syed Iqbal, Occ: Household.
5)Munni Begum W/o Khader Shareef, Occ: Household. All are R/o H.No.19-4-274/10/3, Tadbun, Kalapathar, Hyderabad.
6)Mohd Moinuddin Qaiser S/o Late Mond Ghaisuddin Yousuf Shareef, aged 60 years, Occ: Business, R/o are R/o H.No 19-4-274/10/3, Tadbun, Kalapathar, Hyderabad.

Please take notice that the D.Hr have filed the E.P.No.2353 of 2021 on the file of II Additional District Judge, Rangareddy Court, L.B. Nagar. The Hon'ble Court was pleased to order Notice to 2.Drs/Respondents, but you failed to receive the same. Therefore, the Hon'ble Court was pleased to order substitute service of Notice by this publication. Therefore, take Notice that the E.P. No. 2353 of 2021 on the file of I Additional District Judge, Rangareddy Court, L.B. Nagar, stands posted on 31-01- 2025 at 10.30 A.M. before the aforesaid Court for your appearance. If you fall to appear on the date and time mentioned above either in person or through an advocate, the matter will be decided in your absence according to Law.

**(BY ORDER OF THE COURT)**
**M/S MUSTAFA BASITH AKSHAY KUMAR PANDAY MOHD HUSSAIN SHAIK ADVOCATES**
Off: #23-1-954/6, Sana Towers Moghalpura, Hyderabad.
Mob: 9885449061

**BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION - III AT: HYDERABAD**
**C.C.No. 412 OF 2024**

BETWEEN
Mr.Dudyala Rajendra Prasad ....Complainant
And
M/s. Bhuvanteza InfraProjects Private Limited &3 Other ... Opposite Parties

**SUMMONS**

To,
(1) M/s. Bhuvanteza Infra Projects Pvt. Ltd., Registered under The Companies Act, 1956, Rep. by its Managing Director, Mr. Chekka Venkata Subrahmanyam, Corporate Office at H.No.:8-2-248/B, Flat No.: 201, 2 nd Floor, Lumbini Amrutha chambers, Road No. 3, Banjara Hills, Hyderabad, Telangana –500 082.
(2) Mr. Chekka Venkata Subrahmanyam, S/o. Sri Raja Chetty, Aged about 44 years, H. No.: 15-31-RTP-1, Flat No. 406, 24 th Block, Rain Tree Park Malaysian Township, Kukatpally, Hyderabad – 500 072.
హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం (హెచ్‌సీఎఫ్), హైదరాబాద్ జిందాబాద్ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్, ఎంజీఎఫ్ సిల్వర్ డోనర్ కే.లింగ ప్రకాష్ సుందరయ్య పార్కులో ఆవిష్కరించారు. అనంతరం లింగ ప్రకాష్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధి, అనేక వైభవాలతో కూడిన చిత్రాలతో క్యాలెండర్‌ను పర్యావరణం, పబ్లిక్ హెల్త్, ప్రజా రవాణా సమస్యలపై హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం చేస్తున్న కృషిని అభినందించారు. వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వి.నాగభూషణం మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నుండి హైదరాబాద్ జిందాబాద్ చేస్తున్న ఉచిత మట్టి గణేష్‌ల పంపి ణీ, ఉచిత మెడికల్ క్యాంపులను అభినందిస్తూ ఈ సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్ర మంలో రీజనల్ కౌన్సిలర్ మురళీ కృష్ణ, వాకర్స్ క్లబ్ సుందరయ్య పార్క్ అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, కోశాధికారి దశరథ్, సుందరయ్య పార్క్ మాజీ అధ్యక్షులు కందూరి కృష్ణ, శంకర్రావు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి, వివేక వెంకటస్వామి గౌడ్, రాజశేఖర్, రఘురామారెడ్డి, రత్నాకర్, పద్మ, స్త్రైలాబ్, రమేష్, రామచంద్ర రెడ్డి, రఫిక్, రవి, చందు, శ్రీనివాస్, మాణిక్ రావు, సత్యనారాయణ, కిషన్, విబి రెడ్డి, మురళీకృష్ణ, కృష్ణ హెచ్‌సీఎఫ్ ప్రధాన కార్యదర్శి వీరయ్య నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మోహన్ నాయుడు, సంగీత, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ బి.సుధాకర్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అగ్నిమాపక శాఖ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ బి.సుధాకర్ అన్నారు. గురువారం గౌలిగూడలోని అగ్నిమాపక కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే తాను బాధ్యతలు చేపట్టి నట్లు తెలిపారు. ప్రజలు వారి వ్యాపార సముదాయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉంచుకోవాలని సూచించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)లో రెండు ఫైర్ ఇంజన్ల వాహనాలు, రెండు ఫైర్ ఇంజన్ల బుల్లెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 16 మంది అగ్నిమాపక సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉన్నారని చెప్పారు. ప్రజలకు, వ్యాపారులకు, వివిధ ఆస్పత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తమ అగ్నిమాపక కేంద్రం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ నిబంధనలు పాటిస్తున్నారా, లేదా అనేదానిపై తనిఖీలు కూడా చేస్తామ న్నారు. అత్యవసర సమయంలో అగ్నిమాపక కేంద్రం నెంబర్ 101కు కాల్ చేయాలని కోరారు.

## 'బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలి'

రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి అధ్యక్షతన 20 కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెట్టి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారని, వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న 11 ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లను 50 శాతంకు పెంచి, ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నందగోపాల్, పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్, మల్లేష్, రమేష్, వీరన్న, రఘుపతి, పలు బీసీ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## 'హామీలను నిలదీసినందుకు కేటీఆర్‌పై కేసులు'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని గోషామాల్ నియోజకవర్గం బీసీ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శేఖర్ చారి అన్నారు. గురువారం అబిడ్స్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌పై కుట్ర పూరితంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేసులతో భయ పెట్టాలని చూస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని కేటీఆర్ వెల్లడిం చారని తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలుసార్లు చెప్పారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

## 'వివేకానందనగర్ బస్తీవాసులకు ఇండ్లను కేటాయించండి'



- ఆర్డీఓ, ఎంఆర్ఓతో సమీక్షించిన గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రీ స్వామి వివేకానందనగర్ బస్తీవాసులకు ఇండ్లను కేటాయించాలని ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో సికింద్రాబాద్ ఆర్డీఓ పి.సాయిరామ్, ముషీరాబాద్ ఎంఆర్ఓ టి.రాణా ప్రతాప్ సింగ్‌తో వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇండ్ల సమస్యపై కార్పొరేటర్ పావని సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ.. గాంధీనగర్ డివిజన్ లో 2024 జనవరి 29న శ్రీ స్వామి వివేకానందనగర్ బస్తీలోని 19 దళిత కుటుంబాల ఇండ్లను కూల్చి సంవత్సరం కావొస్తున్న ఇంతవరకు ఇండ్ల కేటాయింపు జరగలేదని ఆర్డీవోకు, ఎమ్మార్వోకు తెలియజేశారు. వివేకానందనగర్ బస్తీ వాసులకు ఇండ్ల కేటాయింపు విషయంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కూడా ఈ విషయం పై సానుకూలంగా ఉన్నారని, తమ వద్ద నుండి అలైట్మెంట్ వివరాలు పంపిన వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆర్డీఓ, ఎంఆర్ఓలకు కార్పొరేటర్ పావని వివరించారు. వివరాలను పరిశీలించిన అధికారులు వెంటనే కలెక్టర్‌కు సంబంధిత వివరాలతో కూడిన నివేదికను పంపిస్తున్నామని, అతి త్వరలో పేదలకు ఇండ్లు కేటాయించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పావని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బస్తీవాసులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు పాల్గొన్నారు.

## ముంబై రైలును భువనగిరి, ఆలేరు, జనగామ స్టేషన్లలో నిలిపేలా ప్రయత్నిస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




నవతెలంగాణ-హిమాయత్ నగర్

ముంబైకి వెళ్లే రైలును భువనగిరి, ఆలేరు, జనగామ రైల్వే స్టేషన్లలో నిలిపే విధంగా అధికారులతో మాట్లాడుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ముంబైలోని బాంద్రాలో కురుమ సంఘం ముంబై 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇక్కడ నివాసం ఉంటున్న వారంతా ఆలేరు, జనగామ పరిసర ప్రాంతాల వారని వారికి ముంబైకి వచ్చి పోయేందుకుగాను రైలును భువనగిరి, ఆలేరు, జనగామ రైల్వే స్టేషన్లలో ఆగేలా రైల్వే మంత్రితో మాట్లాడి ఆయా రైల్వే స్టేషన్లలో ముంబై రైలు నిలిచేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఇక్కడ నివాసం ఉంటున్న వారి సమస్యలను బాంద్రా స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వంతో మాట్లాడి అవస రమైన అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రధానంగా ముంబై నగరంలో కురుమ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని, ఆయా కుల ధృవీకరణ పత్రాలు మంజూరయ్యేలా చర్చిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనిల్, నల్గొండ జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం ఉపాధ్యక్షులు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జహంగీర్, కురుమ సంఘం ముంబై గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య, జట్ట కృష్ణ, కుండే చంద్రయ్య, జూకంటి రామ్ చందర్, అధ్యక్షుడు గవ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కెమిడి అనిల్, ఉపాధ్యక్షుడు ఐల చంద్ర మౌళి, సంయుక్త కార్యదర్శి మోటెసిద్దులు, కోశాధికారి కంచర్ల గణేష్, సలహాదారులు మల గ వెంకటేష్, గాదరి మల్లేష్, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులున్నారు.

## ముగిసిన ఏఎన్ఎం శిక్షణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళా గర్భం దాల్చిన నాటి నుండి గర్భవతి ఆరోగ్యంతో పాటు సుఖ ప్రసవం అయ్యేవరకు పలు జాగ్రత్తలు పాటించేలా నిర్వహించిన సదస్సు కింగ్ కోఠిలోని ఆస్పత్రిలోని హాల్‌లో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ ఐహెచ్ఆర్‌పీటీఎం ప్రోగ్రామ్ సహకారంతో మాతా శిశు సంరక్షణను ఏఎన్ఎంలకు శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ శిక్షణలో మాతా శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించడం లాంటి శిక్షణ ఇచ్చారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత, రక్తపోటు, గుండె అనారోగ్య సమస్యలు, శ్వాస సంబంధిత సమస్యలు, తదితర అనారోగ్య సమస్యలు ఉంటే ఆ గర్భిణీ స్త్రీని ప్రమాద (హైరిస్క్) గర్భిణీ స్త్రీగా పరిగణించాలని సూచించారు. మొత్తం ఐదు రోజుల పాటు 371 మంది ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ చేతన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ అఖిల, హైదరా బాద్ జిల్లా డీఎంహెచ్ ఓ ఆఫీస్ డిఓ కీర్తి, సిస్టర్ శశికళ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

- డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నాయకులు
- వికలాంగుల చలో ఢిల్లీ ధర్నా



నవతెలంగాణ-ముషీరాబాద్

చట్టసభల్లో గ్రామ వార్డు స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్, ఉపాధ్యక్షులు భారతి, కార్యదర్శి కాటమోని వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని శాఖలలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల 41 డిమాండ్లతో ఫిబ్రవరి 24న తెలంగాణ రాష్ట్రం నుంచి వికలాంగులు బధిరులు చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని 2వేల మందితో తరలిరావాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.

# నవచిత్రం

## 'డాకు మహారాజ్' అద్భుతంగా ఉంటుంది



ప్రగ్యా జైస్వాల్

బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 12న రిలీజ్ కానుంది. బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. సినిమా విడుదల సందర్భంగా కథానాయిక ప్రగ్యా జైస్వాల్ మీడియాతో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు.

● ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారం ఉన్న మంచి పాత్ర ఇది. డీ గ్లామరస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. ఈ పాత్రను దర్శకుడు బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నటిగా నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

● పుట్టినరోజు ప్రతి ఏడాది వస్తుంది. కానీ బాలకృష్ణ సినిమా అనేది ఒక సెలబ్రేషన్ లాంటిది. ఆయనతో కలిసి నేను నటించిన సినిమా నా బర్త్ డేకి విడుదల కావడం అదృష్టం. ఇది నా పుట్టినరోజుకి ఒక పెద్ద బహుమతిగా భావిస్తున్నాను. అలాగే నేను నటించిన సినిమా సంక్రాంతిలాంటి పెద్ద పండక్కి రావడం కూడా ఎంతో సంతోషంగా ఉంది.

● బాలకృష్ణతో 'అఖండ, డాకు మహారాజ్, అఖండ-2' ఇలా వరుస సినిమాలు చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమాలు చేయ లేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను 'అఖండ' కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్‌ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఇది కూడా ఘన విజయం సాధిస్తుంది.

● బాబీ అద్భుతమైన దర్శకుడు. ఆయన ఈ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి. మన సినీ పరిశ్రమలో ఉన్న గొప్ప సంగీత దర్శకులలో తమన్ ఒకరు. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో ఆయన సంగీతం మరింత గొప్పగా ఉంటుంది. ఈ చిత్రానికి పాటలతో పాటు నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా ఇచ్చారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. నాగవంశీ గొప్ప నిర్మాత. అందరిని స్వేచ్ఛగా పని చేసుకోనిస్తారు.



## 'నిన్ను.. నన్ను కన్న ఆడదిరా'..

ఆడవారి విలువను, గొప్పతనాన్ని తెలియజేసేలా, అలాగే వారిపై జరుగుతున్న లైంగిక దాడులు వంటి అంశాలతో దర్శకుడు రమణారెడ్డి 'నిన్ను..నన్ను కన్న ఆడదిరా..' అనే పాటను రూపొందించారు.
మహిళలందరికీ మంచి జరగాలనే మంచి లక్ష్యంతో ఈ పాటలో సర్వమతాల వారికి ప్రాధాన్యత ఇస్తూ తెరకెక్కించారు. ఈ పాట లాంచ్ సందర్భంగా నటుడు అలీ మాట్లాడుతూ,'ఈ పాట చేయడానికి ముఖ్య కారణం మనం ప్రస్తుతం బయట చూస్తున్న పరిస్థితులు. క్యాన్సర్ కంటే దారుణంగా ఈ రేప్ అనే వ్యాధి వ్యాపిస్తోంది. నాకు ఈ పాట వినగానే 'యమలీల' సినిమాలో పాట గుర్తొచ్చింది. దర్శకుడు రమణా రెడ్డి ఇక్కడ నుండి అమెరికా వెళ్లి, మన దేశానికి ఏమైనా చేయాలనుకుని తిరిగి వచ్చి, ముందుగా ఈ పాటతో మొదలు పెట్టాడు. పాట విన్న వెంటనే నేను ఈ పాటని మన రాష్ట్రానికి, ఆడవారికి డెడికేట్ చేయాలి అనుకున్నాం. అందుకే ఈ పాట పూర్తిగా అన్ని ఛానెల్స్, ఆడియో కంపెనీలకు ఉచితం. ఈ పాటలో అన్ని మతాల వారు ఒక మెసేజ్‌తో ఇస్తే ఇంకా బాగా వెళ్తుంది. అందుకే ఈ విధంగా చిత్రీకరణ చేశారు. అలాగే ఈ పాటలో నటించేందుకు ముంబై నుండి వచ్చినందుకు హీరోయిన్ కామ్నా గారికి థ్యాంక్స్' అని చెప్పారు.
'కామంతో కళ్ళు మూసుకునిపోయి మృగంలా ప్రవర్తించే వారిలో మార్పు రావాలి. కులం, మతం, వృత్తితో సంబంధం లేకుండా అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇప్పటికే దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం తరపున ప్రయత్నం చేస్తున్న సమయంలో ఈ పాట ఒక మంచి తొలి అడుగులా కనిపిస్తుంది. ఇలాంటి పాట చేసిన దర్శకుడు రమణారెడ్డిని అభినందిస్తున్నాను. ఈ పాట వల్ల సమాజంలో మార్పుని ఆశిస్తున్నాను' అని మంత్రి సీతక్క అన్నారు.




## ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే 'హత్య'

'మధ' వంటి సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన దర్శకురాలు శ్రీ విద్య బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.
ఈ చిత్రం ఈనెల 24న రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాను మహాకాళ్ పిక్చర్స్ పతాకంపై ఎస్. ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీ టీజర్ లాంచ్ వేడుక గురువారం జరిగింది. నటుడు రవివర్మ చేతుల మీదుగా టీజర్ విడుదలైంది.
ఈ సందర్భంగా దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ, "మధ' తరువాత థ్రిల్లర్ జోనర్‌లోనే రెండో సినిమా కూడా చేస్తున్నాను. ఇది అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ గ్రిప్పింగ్‌గా, సీట్ ఎడ్జ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీగా అలరించేలా తెరకెక్కించాను. చాలా హార్డ్ వర్క్, ఎఫర్ట్స్ పెట్టి స్క్రీన్ ప్లే రాసుకుని చేసిన సినిమా ఇది. ఈ ప్రయాణంలో నాకెంతో సపోర్ట్ చేసిన నటీనటులు ధన్య బాలకృష్ణ, రవివర్మ, పూజా రామచంద్రన్ సహా అందరికీ థ్యాంక్స్. నరేష్ అద్భుతమైన బీజీఎంను అందించాడు. అభిరాజ్ విజువల్స్ చక్కగా కుదిరాయి. అనిల్ ఎడిటింగ్ సినిమాను మరింత క్యూరియస్‌గా మార్చింది. మా నిర్మాత ప్రశాంత్‌కి థ్యాంక్స్. ప్రేక్షకులు సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



రవివర్మ, శ్రీ విద్య బసవ, పూజా రామచంద్రన్

"మధ' సినిమా టీజర్ చూడగానే నేను శ్రీవిద్యకు కాల్ చేశాను. నేను కూడా సినిమాలో భాగం అవుతానని అన్నాను. చాలా చిన్న పాత్ర ఉందని చెప్పింది. నాకు నేనుగా వెళ్లి ఆ సినిమాలో యాక్ట్ చేశాను. అప్పుడు ఆమెతో ప్రారంభమైన ఆ జర్నీ ఇప్పుడు ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించేలా చేసింది. రొటీన్‌కు భిన్నమైన రోల్‌ను శ్రీవిద్య నన్ను లుక్ టెస్ట్ చేసి ఎంపిక చేసింది. ఇది నాకొక ఛాలెంజింగ్ రోల్. శ్రీవిద్య కొత్త టైప్ ఆఫ్ మేకింగ్‌కి తెర తీసింది. సినిమా అందరినీ ఎంగేజ్ చేసే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుంది' అని నటుడు రవివర్మ చెప్పారు.
నటి పూజా రామచంద్రన్ మాట్లాడుతూ, 'ఇందులో నాది కీ రోల్. సినిమానంత మార్చేసే చాలా ముఖ్యమైన పాత్రలో నటించాను. చాలా కాలం తర్వాత ఇటువంటి డిఫరెంట్ మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీవిద్యకి థ్యాంక్స్. రవివర్మ అద్భుతమైన నటుడు. శ్రీవిద్య ఎక్సలెంట్ డైరెక్టర్. తను ఇండస్ట్రీలో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నాను. అందరి దగ్గరి నుంచి బెస్ట్ ఔట్‌పుట్‌ను రాబట్టుకుంది. అభిరాజ్ ప్రతీ ఫ్రేమ్‌ను బ్యూటీఫుల్‌గా క్యాప్చర్ చేశారు. నరేష్ తన మ్యూజిక్‌తో సినిమాను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు' అని తెలిపారు.

# ఇంతింతై వటుడింతై...

## దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతలు

### జాతీయాదాయంపై సంపన్నుల పెత్తనం
### పేదల దరి చేరని అత్యవసర సేవలు



న్యూఢిల్లీ : దేశంలో ఆదాయ అసమానతలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని ఓ కార్యాచరణ పత్రం తెలిపింది. పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) అనే సంస్థ రూపొందించిన ఈ పత్రాన్ని ఇటీవలే విడుదల చేశారు. సమ్మిళిత వృద్ధి, సామాజిక-ఆర్థిక సమానత్వం కోసం సమర్థవంతమైన విధానాలను రూపొందించడానికి ఆదాయ పంపిణీని కచ్చితత్వంతో లెక్కించాల్సిన అవసరాన్ని ఈ పత్రం గుర్తు చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ వంటి సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. వ్యక్తులు, కుటుంబాల మధ్య ఆదాయ అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోఎఫీషియంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది.

సమాజంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. 2015-16, 2020-21 మధ్యకాలంలో దేశంలో ఆదాయ అసమానతలకు సంబంధించిన గినీ సూచిక 0.395 నుండి 0.528కి పెరిగిందని ప్రైస్ సంస్థ సీఈఓ, కార్యాచరణ పత్రం రూపకర్త రాజేష్ శుక్లా తెలిపారు. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారు. కానీ భారతీయ కుటుంబ సర్వేలు మాత్రం సంపన్నుల వాటా జాతీయాదాయంలో 7.3 శాతమేనని చెబుతున్నాయి.

దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అంటే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉన్నదని అవి చెబుతున్నాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 15.8 (2020-21) నుండి 25.5 (1961-65) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కోవిడ్ సమయంలో ఈ సూచీ 22.8 శాతం మధ్య కొనసాగి మెరుగుదల కనబరచింది.

భారతీయ కుటుంబ సర్వేలు, వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ డాటాబేస్ అంచనాలను పరిశీలిస్తే దేశీయ, అంతర్జాతీయ సర్వేల మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ రెండు సర్వేలు ఇచ్చిన ముగింపు మాత్రం ఒకేలా ఉంది. దేశంలో అత్యధిక ఆదాయం పొందుతున్న వారి చేతిలోనే సంపద పోగుపడుతోంది. జనాభాలో అట్టడుగున ఉన్న 10 శాతం ప్రజలు మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఆదాయ అసమానతలు అధికంగా ఉన్న దృష్ట్యా స్థిరమైన, సమ్మిళిత ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని కార్యాచరణ పత్రం సూచించింది.

# ఐక్య ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం

### 19న సీఐటీయూ, వ్యకాస,రైతు సంఘాల ఆధ్వర్యంలో సదస్సులు : జి.నాగయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య చెప్పారు. సీఐటీయూ, వ్యకాస, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాల్లో 19న జరిగే సదస్సులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో సీఐటీయూ, వ్యకాస, రైతు సంఘం సంయుక్త సమావేశం నిర్వహించారు. అందులో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ..1982 తమిళనాడులో రైతాంగం హక్కుల కోసం జరిగిన కార్మిక, కర్షక, రైతాంగ ప్రదర్శనపైన ఆనాటి ప్రభుత్వం విచక్షణారహితంగా జరిపిన కాల్పులలో పదిమంది నాయకులు అక్కడికక్కడే చనిపోయారనీ, వారిలో నలుగురు వ్యవసాయ కార్మికులు, ముగ్గురు రైతులు, ముగ్గురు కార్మికులు ఉన్నారని వివరించారు. ఉత్తరప్రదేశ్‌లో బెనారస్‌లో కార్మిక వర్గం ప్రదర్శనపైన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 19న కాల్పులు జరిపించి నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలని చూసిందని చెప్పారు.



నేడు అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్‌ల పేరుతో 44 కార్మిక చట్టాలను మూడు కోడ్‌లుగా మార్చి నిర్బంధ శ్రమ దోపిడీకి పూనుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని చూస్తున్న తీరును ఎండగట్టారు. వ్యవసాయ మార్కెట్లను, విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరించే దిశగా మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భంగా రైతులకు గిట్టుబాటు ధర చెల్లిస్తామనే హామీని మోడీ సర్కారు బుట్టదాఖలు చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఆన్‌లైన్ పేమెంట్ మాస్టరు ఆధార్ కార్డు అనుసంధానం పేరుతో కూలీల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బడ్జెట్‌లో నిధులను పూర్తిగా తగ్గించిందని దీనివల్ల పెద్ద ఎత్తున పని దినాలు పడిపోయాయన్నారు.

# ఆటలు




## కమిన్స్‌కు గాయం?

### చాంపియన్స్ ట్రోఫీకి దూరం

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. శ్రీలంకతో రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌కు పాట్ కమిన్స్ అందుబాటులో లేడు. పితృత్వ సెలవు కోసం గతంలోనే క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నుంచి అనుమతి తీసుకున్నాడు. కానీ భారత్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పాట్ కమిన్స్ చీలమండ గాయం బారిన పడినట్టు సమాచారం. చీలమండ గాయం నుంచి కోలుకునేందుకు సమయం పడుతుంది. దీంతో ఫిబ్రవరిలో ఆరంభం కానున్న చాంపియన్స్ ట్రోఫీలో కమిన్స్ ఆడే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు ఆసీస్‌కు సారథ్యం వహించి టైటిల్ అందించిన కమిన్స్.. ఆ తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్‌లో పెద్దగా ఆడలేదు. పని ఒత్తిడితో వన్డే ఫార్మాట్‌లో కనిపించలేదు. ఈ సమయంలో స్మిత్, మార్ష్, ఇంగ్లీశ్‌లు కెప్టెన్సీ వహించారు. చాంపియన్స్ ట్రోఫీలో ఫిబ్రవరి 22న ఇంగ్లాండ్‌తో ఆసీస్ తొలి మ్యాచ్ ఆడనుంది. చాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేసేందుకు జనవరి 12న గడువు ముగియనుంది. దీంతో పాట్ కమిన్స్ లేకుండా ఆసీస్ జట్టును ఎంపిక చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో కమిన్స్ 167 ఓవర్లు బౌలింగ్ చేశాడు.

## జకోవిచ్‌కు కఠిన డ్రా!

### క్వార్టర్స్‌లోనే అల్కరాజ్‌తో ఢీ



మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పది సార్లు చాంపియన్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా)కు కఠిన డ్రా ఎదురైంది. మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోనే మూడో సీడ్ కార్లోస్ అల్కరాజ్‌తో తలపడే అవకాశం ఉంది. డిఫెండింగ్ చాంపియన్ జానిక్ సినర్ క్వార్టర్స్‌లో డీ మినార్‌ను ఎదుర్కొనే వీలుంది. మహిళల సింగిల్స్‌లో వరల్డ్ నం.1 సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో హ్యాట్రిక్‌పై కన్నేసి బరిలోకి దిగుతోంది. మార్టినా హింగిస్ తర్వాత వరుసగా మూడు సార్లు గ్రాండ్‌స్లామ్స్ సాధించిన రికార్డు సాధించేందుకు సబలెంక ఎదురుచూస్తోంది. కొకొ గాఫ్, నవోమి ఒసాక, ఇగా స్వైటెక్, ఎమ్మా రాడుకానులు మహిళల సింగిల్స్ టైటిల్ రేసులో నిలిచారు.

## క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ


- ప్రణయ్, గాయత్రి జోడీ పరాజయం
- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్



కౌలాలంపూర్ (మలేషియా) : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కొత్త ఏడాదిలో సరికొత్త జోష్ చూపిస్తున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్, చిరాగ్‌లు క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో మలేషియా జోడీ నూర్ మహ్మద్, టాన్ వీలపై వరుస గేముల్లో గెలుపొందారు. 43 నిమిషాల్లోనే ముగిసిన పోరులో సాత్విక్, చిరాగ్‌లు 21-15, 21-15తో చెలరేగారు. నేడు సెమీఫైనల్లో బెర్త్ కోసం మలేషియా జోడీతేనే తలపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసింది. లక్ష్యసేన్ ఇదివరకే నిరాశపరచగా.. హెచ్.ఎస్ ప్రణయ్ ప్రీ క్వార్టర్స్‌లో తేలిపోయాడు. చైనా షట్లర్ షి ఫెంగ్ (7) చేతిలో మూడు గేముల్లో పోరాడి ఓడాడు. 8-21, 21-15, 21-23తో ప్రణయ్ ఆఖరు వరకు గట్టి పోటీ ఇచ్చాడు. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రిలు 21-15, 8-21, 19-21తో మూడు గేముల మ్యాచ్‌లో పరాజయం పాలయ్యారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో కపిల ధ్రువ్, తనీశ క్రాస్టో జంట 13-21, 20-21తో తేలిపోగా.. సతీశ్ కుమార్, ఆద్య జంట సైతం 10-21, 17-21తో నిరాశపరిచింది. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ 18-21, 1-21తో మూడో సీడ్ చైనా షట్లర్ చేతిలో ఓటమి చెందింది. దీంతో మెన్స్ డబుల్స్ మినహా అన్ని విభాగాల్లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది.

## హర్యానా, రాజస్థాన్ ముందంజ

### తమిళనాడు, బెంగాల్ ఇంటిబాట



వడోదర (గుజరాత్) : విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా, రాజస్థాన్‌లు ముందంజ వేసి క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాయి. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచుల్లో ఓడిన తమిళనాడు, బెంగాల్ జట్లు ఇంటిముఖ పట్టాయి. హర్యానాతో మ్యాచ్‌లో బెంగాల్ 72 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. తొలుత హర్యానా 50 ఓవర్లలో 9 వికెట్లకు 298 పరుగులు చేసింది. పార్థ్ వాట్స్ (62), నిశాంత్ సింధు (64) సహా సుమిత్ కుమార్ (41 నాటౌట్) రాణించారు. బెంగాల్ పేసర్ మహ్మద్ షమి (3/61) మూడు వికెట్లతో రాణించాడు. ఛేదనలో బెంగాల్ చతకిలి పడింది. 43.1 ఓవర్లలో 226 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ (57) అర్ధ సెంచరీ సాధించినా.. ఇతర బ్యాటర్లు నిరాశపరిచారు. మరో మ్యాచ్‌లో తమిళనాడుపై రాజస్థాన్ 19 పరుగుల తేడాతో గెలుపొందింది. అభిజీత్ తోమర్ (111), మహిపాల్ (60) మెరుపులతో తొలుత రాజస్థాన్ 47.3 ఓవర్లలో 267/10 పరుగులు చేసింది. ఛేదనలో తమిళనాడు 47.1 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ జగదీశన్ (65), విజయ్ శంకర్ (49) రాణించినా తమిళనాడు విజయానికి చేరువ కాలేదు. శనివారం, ఆదివారం క్వార్టర్‌ఫైనల్ మ్యాచులు జరుగుతాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

## టీసీఎస్‌లో ఐదువేల ఉద్యోగుల తగ్గుదల

- క్యూ3లో రూ.12,380 కోట్ల లాభాలు




**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో భారీగా ఉద్యోగులు తగ్గారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 5,000 మంది ఉద్యోగులు తగ్గారు. ఇదే విషయాన్ని ఆ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. దీంతో డిసెంబర్ ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,07,354గా నమోదయ్యింది. క్రితం క్యూ3లో కంపెనీ నికర లాభాలు 12 శాతం పెరిగి రూ.12,380 కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.11.058 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ3లో కంపెనీ మొత్తం ఆదాయం 5.6 శాతం పెరిగి రూ.63,973 కోట్లకు చేరింది. డిసెంబర్ త్రైమాసికం ఫలితాల సందర్భంగా ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌తో పాటు, రూ.66 చొప్పున స్పెషల్ డివిడెండ్ చెల్లించనున్నట్టు టీసీఎస్ తెలిపింది. దీనికి జనవరి 17న రికార్డు తేదీగా తీసుకోనున్నట్టు పేర్కొంది. ఫిబ్రవరి 3న చెల్లింపులు జరుగుతాయని పేర్కొంది.

## ఎల్ఐసీ బీమా సఖిలో 50వేల మంది నమోదు

**న్యూఢిల్లీ :** జీవిత బీమా సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ దిగ్గజ సంస్థ ఎల్ఐసీ ఇటీవల మహిళలకు ఏజెంట్లుగా అవకాశం కల్పించడానికి ప్రారంభించిన బీమా సఖికి విశేష స్పందన లభిస్తోంది. నెల రోజుల్లోనే ఇందులో 50,000 పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని ఆ సంస్థ వెల్లడించింది. ఈ పథకంలో రిజిస్టర్ అయినటువంటి 52,511 మందిలో 27,695 మంది బీమా సఖిలకు పాలసీలను విక్రయించేందుకు నియామక పత్రాలు అందించినట్లు వెల్లడించింది. ఇప్పటికే 14,583 మంది పాలసీలను విక్రయించడం మొదలు పెట్టారని తెలిపింది. మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడం, స్థిరమైన ఆదాయ ప్రోత్సాహకాలు అందించడం, ఆర్థిక అక్షరాస్యత పెంపొందించి, బీమాపై అవగాహనను కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపింది.

## టాటా మోటార్స్ గ్లోబల్ అమ్మకాల్లో పెరుగుదల

**న్యూఢిల్లీ :** దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ అమ్మకాల్లో స్వల్ప వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో అంతర్జాతీయంగా ఒక్క శాతం పెరుగుదలతో 3,41,791 యూనిట్ల టోకు విక్రయాలు చేసినట్లు గురువారం వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 1,39,829 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన క్యూ3లో జాగ్వర్ లాండ్ రోహర్ గ్లోబల్ విక్రయాలు 3 శాతం పెరిగి 1,04,427 యూనిట్లుగా చోటు చేసుకున్నాయని పేర్కొంది. వాణిజ్య వాహన అమ్మకాలు మాత్రం ఒక్క శాతం తగ్గి 97,535 యూనిట్లుగా నమోదయ్యాయి.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో ప్రత్యక్ష పన్ను చెల్లింపులు

**ముంబయి :** తమ బ్యాంక్ ద్వారా ఇకపై ప్రత్యక్ష పన్ను చెల్లింపులు చేయవచ్చని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. భారత ప్రభుత్వం తరపున ప్రత్యక్ష పన్ను వసూలు చేయడానికి తమకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) ఆదాయపు పన్ను పోర్టల్‌తో తమ ఏకీకరణ పూర్తయినట్టు తెలిపింది. డౌన్‌లోడ్ చేయగల చలాన్‌లు, సులభమైన చెల్లింపులు, తక్షణ చెల్లింపు నిర్ధారణలకు సులభంగా పొందటంతో పాటుగా బ్యాంక్ కస్టమర్‌లు ఇప్పుడు వారి ప్రత్యక్ష పన్నులను చెల్లించడం కోసం స్పష్టమైన, సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవం నుంచి ప్రయోజనం పొందవచ్చని పేర్కొంది. పూర్తి సమాచారం కోసం తమ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొంది.

## ఇమామి ప్రచారకర్తగా కార్తీక్ ఆర్యన్

**కోల్‌కత్తా :** ప్రముఖ ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల కంపెనీ ఇమామీ తన ఫెయిర్ అండ్ హ్యాండ్ సమ్‌కు బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ స్టార్ ట్రోబ్ కార్తిక్ ఆర్యన్‌ను నియమించుకున్నట్టు వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న పురుష సౌందర్య ఉత్పత్తుల మార్కెట్‌లో తాము మరింత పటిష్టం కోసం సిద్దంగా ఉన్నామని ఇమామీ లిమిటెడ్ వైస్ చైర్మెన్ మోహన్ గోయెంకా తెలిపారు. 2005లో ప్రారంభించిన ఈ బ్రాండ్‌ను పునర్ నామకరణం చేసినట్టు వెల్లడించారు. భారత్‌లో ఈ మార్కెట్ రూ.18,000 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

## 22న తదుపరి ఏఐతో కొత్త ఫోన్లు : సామ్‌సంగ్

**న్యూఢిల్లీ :** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ సామ్‌సంగ్ తదుపరి ఏఐ ఆవిష్కరణలతో కొత్త ఉత్పత్తులను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. జనవరి 22న సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో గెలాక్సీ ఏఐ తదుపరి స్మార్ట్‌ఫోన్ల ఆవిష్కరణ ఉంటుందని పేర్కొంది. ఇవి ప్రతిరోజూ ప్రపంచంతో సంభాషించే విధానాన్ని మార్చనున్నాయని పేర్కొంది.

## టాటా ప్లే కొత్త ప్యాక్‌ల క్యాంపెయిన్

**న్యూఢిల్లీ :** డైరెక్ట్ టు హోమ్ (డీటీహెచ్) సేవల సంస్థ టాటా ప్లే తాజాగా కొత్త ఏడాది, పంటల, పండగల సీజన్‌ను పురస్కరించుకుని 'సిర్ఫ్ లగే మెహెంగా' సరికొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్టు తెలిపింది. కుటుంబంలోని ప్రతి సభ్యుని ఎంపికలకు అనుగుణంగా అన్ని విభాగాల్లో బడ్జెట్ ఫ్రెండ్లీతో అధిక నాణ్యతతో కూడిన వినోద అనుభవాన్ని తెలుగు సూపర్ వాల్యూ ప్యాక్‌తో అందిస్తున్నట్టు పేర్కొంది. ఈ ప్యాక్‌లో రూ.255 నుంచి ప్యాకేజీలు ప్రారంభమవుతాయని తెలిపింది.

## పీఎల్ఐ సబ్సిడీలను విడుదల చేయాలి

- కేంద్రానికి పలు కంపెనీల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడానికి పలు తయారీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ప్రకటించిన మోడీ సర్కార్.. హామీలకు తగినట్లుగా చెల్లింపులు చేయడంలో విఫలం అవుతోంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కింద తమకు రావాల్సిన, పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయాలని ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్ ప్రభుత్వాన్ని కోరిన వాటిలో ఉన్నాయి. ఈ రెండు కంపెనీలు మొత్తం రూ.700 కోట్ల సబ్సిడీలను చెల్లించాల్సి ఉంది. ఫాక్స్‌కాన్‌కు రూ.600 కోట్లు, డిక్సన్‌కు రూ.100 కోట్లు రావాల్సి ఉంది. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరినప్పటికీ.. ప్రోత్సహకాలు చెల్లించడం లేదని తెలుస్తోంది.

## అధికారికంగా సూదిని జైపాల్‌రెడ్డి జయంతి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈనెల 16న ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నెక్లెస్‌రోడ్‌లో జైపాల్‌రెడ్డి మెమోరియల్ స్ఫూర్తిస్థల్‌లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ కమీషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు.

# 'పరీక్షా పే చర్చ'కు రూ.62 కోట్లు

మూడేండ్లలో మోడీ సర్కారు చేసిన ఖర్చు

- మరోవైపు విద్యార్థుల స్కాలర్‌షిప్ పరీక్ష నిలుపుదల
- విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రుల అసంతృప్తి



**న్యూఢిల్లీ :** పాఠశాల విద్యార్థులతో ప్రధాని మోడీ నిర్వహించే పరీక్షా పే చర్చ(పీపీసీ) నిర్వహణకు కేంద్రం భారీగా ఖర్చు చేస్తున్నది. ఈ కార్యక్రమం పేరుతో గత మూడేండ్లలో ప్రభుత్వం రూ.62 కోట్లు ఖర్చు చేసింది. పరీక్షల సన్నద్ధత గురించి స్కూల్ చిన్నారులకు ప్రధాని మోడీ మార్గనిర్దేశం చేసే వార్షిక కార్యక్రమమే ఈ పరీక్షా పే చర్చ. మరోపక్క, నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ద్వారా స్కూల్ చిన్నారులకు ఇచ్చే స్కాలర్‌షిప్ ఈ మూడేండ్లలో సస్పెన్షన్‌ను ఎదుర్కొన్నది. ఒకపక్క, పరీక్షా పే చర్చ పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించి, విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందించే స్కాలర్‌షిప్ పరీక్షను నిలుపుదల చేయటం ఎంతవరకు సమంజసమని విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### స్కాలర్‌షిప్‌నకు అయ్యే ఖర్చు రూ.40 కోట్ల కంటే తక్కువే

ఈ టాలెంట్ పరీక్షను నిలుపుదల చేయాలని విద్యా మంత్రిత్వ శాఖ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ)కు తెలిపింది. దీంతో మూడేండ్లుగా పరీక్ష నిర్వహణ జరగటం లేదు. గత గణాంకాలను బట్టి చూస్తే ఈ స్కాలర్‌షిప్ ప్రక్రియ కొనసాగి ఉంటే, మూడేండ్లలో దీనికయ్యే ఖర్చు(విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో అందే మొత్తం) రూ.40 కోట్ల కంటే తక్కువే ఉండేదని తెలుస్తున్నది. స్కాలర్‌షిప్‌లపై తన ఖర్చులను తగ్గించుకునే ఒక ప్రణాళికలో భాగంగా టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌ను కేంద్రం సస్పెండ్ చేసిందని కొందరు ప్రభుత్వ అధికారులు చెప్తున్నారు.

### 'ప్రచార కార్యక్రమంలా పరీక్షా పే చర్చ'

కేంద్రం తీరుపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. మూడేండ్లలో స్కూల్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు అయ్యే మొత్తం కంటే ఎక్కువగా ఖర్చు చేసి మరీ పరీక్షా పే చర్చను మోడీ సర్కారు నిర్వహించిందని కొందరు విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఆర్థిక సహాయాన్ని అందించే స్కాలర్‌షిప్‌లు అనేవి వాస్తవంగా విద్యార్థులకు ఉపయోగపడేవనీ, పరీక్షా పే చర్చ పేరుతో మోడీ నిర్వహించే కార్యక్రమం ఒక పీఆర్ స్టంట్‌లా, ప్రచారం కార్యక్రమంలా కనిపిస్తున్నదని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

### ఖర్చులను భరించేది విద్యా మంత్రిత్వ శాఖ

మోడీ నిర్వహించే ఈ పరీక్షా పే చర్చ ఖర్చులను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ భరిస్తుంది. 2018లో ప్రధాని మోడీ తొలిసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, దానికైన ఖర్చు అందుబాటులో లేదు. ఆ తర్వాత జరిగిన ఆరు కార్యక్రమాలకు అయిన ఖర్చు అక్షరాల రూ.78.83 కోట్లు. గత మూడేండ్లలో జరిగిన పరీక్షా పే చర్చకే రూ.62.20 కోట్లు ఖర్చు కావటం గమనార్హం.

### ప్రశంసా పత్రాలకే రూ.28 కోట్లు

పీపీసీ పోర్టల్‌లో రిజిస్టరై, ఆన్‌లైన్‌లో కార్యక్రమాన్ని వీక్షించిన దాదాపు 38 లక్షల మందికి 2022-23లో ప్రధాని లెటర్‌హెడ్‌పై ప్రశంసా లేఖల ముద్రించి, పంపబడ్డాయి. ఈ పని నేషనల్ బుక్ ట్రస్ట్‌కు అప్పగించారు. ఇందుకు ఇది రూ.28 కోట్లుగా అంచనా వేసినట్టు ఆర్టీఐ సమాచారం వెల్లడిస్తున్నది. కార్యక్రమ నిర్వహణకు అయిన రూ.10 కోట్ల ఖర్చుకు ఇది అదనం కావటం గమనార్హం. ఖర్చుల తగ్గింపులో భాగంగా 2023-24లో ప్రభుత్వం ప్రశంసా పత్రాలను ఆన్‌లైన్ ద్వారా పంపింది. అయినప్పటికీ, ఆ సమయంలో దానికైన ఖర్చు రూ.16 కోట్లుగా ఉండటం గమనార్హం.

### 'టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌తో విద్యార్థులకు చాలా ఉపయోగం'

నేషనల్ టాలెంట్ సెర్చ్ అనేది పాఠశాల విద్యార్థులకు చాలా ఉపయోగమైనదనీ, ఇది ఉన్నత విద్యకు ఎన్‌రోల్ కావటం కోసం వారికి దోహదం చేస్తుందని ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ రాజధాని కాలేజీకి చెందిన ఫ్యాకల్టీ సభ్యులు, ఒక పాఠశాల విద్యార్థిని తండ్రి అయిన రాజేశ్ ఝా అన్నారు. స్కాలర్‌షిప్ ద్వారా అందే నగదు సహాయమే కాకుండా ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. పీపీసీకి ఖర్చులు పెరగటం, టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిలుపుదలను కొనసాగించటం వెనక గల కారణాలపై ఎడ్యుకేషనల్ సెక్రెటరీ సంజయ్ కుమార్‌ను ఈనెల 3న ఈమెయిల్ ద్వారా సంప్రదించినప్పటికీ ఆయన నుంచి ఇంకా ఎలాంటి స్పందనా రాలేదు.

## యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. గురువారం హైదరాబాద్‌లో నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశ్రీ సీఈవో శివ శంకర్ లోతేటి చర్చలు జరిపారు. పేషెంట్లకు ఇబ్బంది కలిగించకుండా వైద్య సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేటి నుంచి యథావిధిగా సర్వీసులు కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సంవత్సర కాలంలో ఆరోగ్యశ్రీ కోసం హాస్పిటళ్లకు రూ.1,130 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని సీఈవో గుర్తుచేశారు. గత సర్కార్ దాదాపు రూ.730 కోట్లు బకాయి పెట్టిందని తెలిపారు. వాటన్నింటిని ప్రస్తుత ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీల రేట్లను రివైజ్ చేసిన విషయాన్ని శివ శంకర్ లోతేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆ ప్యాకేజీల ధరలను సగటున 22 శాతం పెంచినట్టు తెలిపారు.నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగుతాయని ఆ ఆస్పత్రి గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. సేవలు నిలిపివేస్తున్నట్టు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నమ్మొద్దని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప కోరారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సేవలందిస్తున్నట్టు చెప్పారు.

## ఉద్యోగ పదవి విరమణ వయస్సు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

- నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఆ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కోట రమేష్,ఆనగంటి వెంకటేష్ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదన వల్ల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. గతంలో 58 సంవత్సరాలుగా ఉన్న రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచారని పేర్కొన్నారు. ఉద్యోగుల పదవి విరమణ వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ వయస్సు పెంచాలని ప్రతిపాదించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన ధ్యేయమని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, మరో వైపు నిరుద్యోగులను మోసం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అయిన ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు వేసి రిక్రూట్మెంట్ చేపట్టాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సీఎస్‌కు వినతి పత్రం అందించిన వారిలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హష్మీబాబు, జావేద్ ఉన్నారు.


## ఇంద్రజిత్ తల్వార్ మృతికి హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంద్రజిత్ తల్వార్(90) మృతికి ఆ సొసైటీ కార్యనిర్వాహక వర్గం సంతాపం ప్రకటించింది. తల్వార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. గురువారం ఈ మేరకు హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్(వాసు), అధ్యక్షులు కవి యాకూబ్, ఉపాధ్యక్షులు మలుపు బాల్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధాప్య సమస్యలతో ఇంద్రజిత్ తల్వార్ బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని తన స్వగృహంలో చనిపోయారనీ, బన్సీలాల్ పేట్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు గురువారం జరిగాయని తెలిపారు. ప్రముఖ ప్రచురణ, పంపిణీ సంస్థ అయిన ఎస్.చాంద్ అండ్ కో కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పనిచేశారని గుర్తుచేశారు. గోపాలరావు, రాజేశ్వరరావు వంటి పుస్తక రంగ ప్రముఖులతో కలిసి హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీని స్థాపించడంలో తల్వార్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఎదుగుదలలో ఆయన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీ కార్యనిర్వాహక వర్గంలో లేనప్పటికీ హితోభిలాషిగా ఎన్నోవిధాలుగా సొసైటీకి సహకరించారనీ, బుక్‌ఫెయిర్ సొసైటీ ఎన్నికలకు ప్రధాన అధికారిగా వ్యవహరించారని తెలిపారు. బుక్‌ఫెయిర్ ఈ స్థాయికి ఎదగడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన మరణం తీరని లోటు అని తెలిపారు. వేరే ప్రకటన ద్వారా సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, పూర్వ కార్యదర్శి కోయ చంద్రమోహన్, గోపాలరావు, పి.రాజేశ్వరరావు, శృతికాంత్ భారతి ఉన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన దీర్ఘకాలం పాటు పుస్తకానికి, పుస్తక ప్రదర్శనలకు సేవలందించారని కొనియాడారు.

## ఆశారాంతో ప్రాణహాని

- నా కుటుంబ భద్రత పైనే తీవ్ర ఆందోళన
- బెయిల్ మంజూరుపై బాధితురాలి తండ్రి ఆవేదన




**లక్నో :** బాలికపై లైంగికదాడి కేసులో వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు ఆశారాంకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆశారాం విడుదలపై షాక్‌కు గురైనట్టు చెప్పింది. తన కుటుంబం భద్రత గురించే తీవ్ర ఆందోళన ఉన్నదనీ, దీంతో తనకు నిద్ర పట్టటం లేదని బాధితురాలి తండ్రి తెలిపాడు. ఆశారాం జైలులో ఉన్న సమయంలోనే ఈ కేసుకు సంబంధించిన నలుగురు సాక్షులు హత్యకు గురయ్యారు. మరో ఇద్దరు సాక్షులు కనిపించకుండా పోయారు. అలాగే ఆశారాం జైల్లో ఉన్నప్పుడే జమ్ము జోధ్‌పూర్, ఢిల్లీ, సురసాగర్‌ల్లో తనపై తప్పుడు కేసులు బనాయించినట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇప్పుడు ఆయన బయటకు వస్తే తమ కుటుంబం బతికిబట్టకట్టే అవకాశం ఉంటుందా? అని ఆయన ప్రశ్నించారు. మైనర్లపై నేరాలకు సంబంధించిన కేసుల్లో దోషులకు ఉరిశిక్ష విధించేవిధంగా చట్టాలు ఉన్నాయని చెబుతున్నా. ఆ చట్టాలన్నీ ఆశారాం విషయంలో ఎందుకు అమలు కావటం లేదో అర్థం కావటం లేదన్నారు. న్యాయస్థానాలు ఆశారాం పట్ల మెతక వైఖరిని కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత బాధిత బాలిక కుటుంబానికి భద్రత పెంచినట్టు యూపీ పోలీసులు వెల్లడించారు. తీర్పు అనంతరం తానే స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి, వారి కుటుంబాన్ని కలిశానని పోలీసు అధికారి సంజయ్ కుమార్ సాగర్ తెలిపారు. ఇది హైప్రొఫైల్ కేసు అయినందును బాధిత కుటుంబ భద్రతను తరచూ పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆశారాంకు న్యాయస్థానం కొన్ని ఆంక్షలతో కూడిన మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసిన విషయం విదితమే. ఈ ఏడాది మార్చి 31 వరకు ఆయన బెయిల్‌పై బయటే ఉండనున్నారు. జోధ్‌పూర్‌లోని తన ఆశ్రమంలో బాధిత బాలికపై 2013లో లైంగికదాడికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. బాధిత బాలిక తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు కాగా.. న్యాయస్థానం ఆశారాంకు జీవిత ఖైదు విధించింది.

## కనుచూపు మేరలో కానని పరిష్కారం

- గాజాలో 15మాసాల దాడుల్లో 46వేలమంది పాలస్తీనియన్లు మృతి
- లక్ష దాటిన క్షతగాత్రులు



**గాజా :** గాజాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూ ఇప్పటికి 15 మాసాలు ముగిసింది. 16వ నెల్లోకి అడుగు పెట్టినా ఇంకా ఎక్కడా ఈ దాడులకు ముగింపు అనేది కనిపించడం లేదు. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46,006 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గాయపడిన వారి సంఖ్య 1,09,378కి చేరింది. మృతి చెందిన వారిలో సగానికి పైగా మహిళలు, పిల్లలే వున్నారు. కాగా హమాస్ వద్ద ఇంకా వంద మంది వరకు బందీలు వున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా విచక్షణారహితంగా కొనసాగుతున్న దాడుల్లో గాజాలో మెజారిటీ ప్రాంతాలు భూస్థాపితమయ్యాయి. 23లక్షల మంది ప్రజల్లో దాదాపు 90శాతం మంది నిర్వాసితులయ్యారు. వీరిలో చాలామంది పదే పదే దాడులకు గురవుతూ పలు ప్రాంతాలకు వలసలు వెళ్ళాల్సి వస్తోంది. వందలు వేల సంఖ్యలో ప్రజలు తాత్కాలిక శిబిరాల్లో తల దాచుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పైగా ఆహారం, ఇతర నిత్యావసరాలు కూడా వారికి సరిగా అందని పరిస్థితి నెలకొంది. ఇదిలావుండగా కాల్పుల విరమణకు, బందీల విడుదలకు జరుగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రానున్నట్లు కనిపిస్తోంది. అమెరికా, కతార్, ఈజిప్ట్‌ల మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చలు గత ఏడాది కాలంలో అనేక కారణాలతో పదే పదే స్తంభిస్తూ వచ్చాయి.

గత 24గంటల్లో గాజాలో 70మంది పాలస్తీనియన్లు మరణించగా, 104మంది గాయపడ్డారు. ఈ యుద్ధాన్ని ఇక ముగించాలంటూ 800మందికి పైగా ఇజ్రాయిలీ సైనికుల తల్లిదండ్రులు ప్రధాని నెతన్యాహును డిమాండ్ చేశారు. గాజా తమ పిల్లల సమాధిగా మారకూడదని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. కాగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కాల్పుల విరమణ, బందీల విడుదల పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ చెరలో వున్న బందీ యూసుఫ్ జియాద్నె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ మిలటరీ తెలిపింది. 15మాసాలుగా కొనసాగుతున్న దాడుల తర్వాత పరిస్థితులు అత్యంత భయంకరంగా వున్నాయని గాజా డాక్టర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి చికిత్సనందించడం దుర్లభమవుతోందని అన్నారు.

## మహిళా ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు

- సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా మహిళా ఏఐఎస్ అధికారులు స్వయంగా తనిఖీ చేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయనీ, వీటిలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఐఏఎస్ మహిళా అధికారుల తనిఖీలపై గురువారం సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 540 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయనీ, వీటిలో తొలిదశలో 29 మంది అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తారని తెలిపారు. హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు,వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు ప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీల గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ తదితర అంశాలపై అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25 లోపు తొలిదశ తనిఖీలు పూర్తవుతున్నాయని తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై సవివరమైన సమీక్ష చేపడతామని చెప్పారు. తదుపరి అన్ని స్థాయిల ఐఏఎస్ అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## నేడు రాజస్థాన్‌కు మంత్రి సీతక్క

- చింతన్ శివీర్‌లో శనివారం ప్రసంగం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు వెళ్లనున్నారు. అక్కడ శనివారం జరిగే చింతన్ శివీర్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, అంగన్వాడీ పోషన్ 2.0పై అందులో చర్చ జరుగనున్నది. తెలంగాణలో మహిళా, శిశు సంక్షేమం కోసం ప్రత్యేకంగా అమలవుతున్న పథకాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న సహకారం, తదితర అంశాలపై సీతక్క ప్రసంగించనున్నారు.

## చెంచా మాటలొద్దు

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి చెంచా మాటలు మాట్లాడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడ్డారనీ, అందుకే దర్యాప్తు సంస్థలను విచారణ చేపట్టాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల కోసం ఆయన పోరాటం చేయలేదనీ, అక్రమాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. ఆయనకు కాంగ్రెస్ అన్యాయం చేసినట్టు రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. కేటీఆర్ సైనికుడు కాదనీ, ఆయన యువరాజు అని ఎద్దేవా చేశారు.

## గతేడాది రోడ్డు ప్రమాదాల్లో 1,80,000 మంది మృతి



**న్యూఢిల్లీ :** గతేడాది 2024 దేశంలో రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 1,80,000 మంది మరణించారు. వీరిలో 30 వేల మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ హెల్మెట్ ధరించని కారణంగా మృతి చెందారు. ఈ వివరాలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ వెల్లడించారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో 66 శాతం మంది 18 నుంచి 34 ఏళ్ల వయస్సువారేనని మంత్రి తెలిపారు. అలాగే మృతుల్లో దాదాపు 10 వేల మంది పాఠశాల విద్యార్థులేనని, విద్యా సంస్థల ముందు సరైన ట్రాఫిక్ ఏర్పాట్లు లేకపోవడం వలనే ఇలాంటి మరణాలు సంభవించాయని మంత్రి తెలిపారు.

## ప్రితీష్ నంది కన్నుమూత



**న్యూఢిల్లీ :** ప్రముఖ కవి, జర్నలిస్టు, చిత్రకారుడు, సినీ నిర్మాత, మాజీ పార్లమెంటేరియన్ ప్రితీష్ నంది బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 73 ఏళ్లు. ప్రితీష్ నందికి భార్య రీనా, పిల్లలు కుషన్, ఇషిత, రంగిత ఉన్నారు. 1951లో బీహార్‌లోని భగల్‌పూర్‌లో ప్రితీష్ నంది జన్మించారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచుకున్న ప్రితీష్ నంది 1993లో 'ప్రితీష్ నంది కమ్యూనికేషన్స్' అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దూరదర్శన్‌లో 'ది ప్రితీష్ నంది షో' అనే కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించారు. అలాగే ఆయన నిర్మించిన ది మెలోడీ ఆఫ్ లైఫ్ (2002), కాంటే (2002), జంకార్ బీట్స్ (2003), చమేలి (2004), శబ్ద్(2005) వంటి చిత్రాలు ప్రజాదరణ పొందాయి. 1998లో శివసేన పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. సాహిత్యంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1977లో పద్మశ్రీ అందుకున్నారు. 2008లో కరంవీర్ అవార్డు లభించింది.